ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH

LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**శుక్రవారం, ఫిబ్రవరి 22, 2008**

**నాలుగవ సమావేశము, సంపుటము 2 నంబరు 4**

**సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. 12.**

**FRIDAY, THE 22nd FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 2, NO.4**

**29 MAGH, 1929 SE**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**

**PUBLIC GARDENS,**

**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక

### శుక్రవారం, ఫిబ్రవరి 22, 2008

### విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

2. సభా కార్యక్రమము ః
   టి.ఆర్. ఎస్. నాయకులు శ్రీ కె. చంద్రశేఖరరా చేసిన వ్యాఖ్యల గురించి

3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు ః

4. గవర్నరు ప్రసంగంపై చర్చ ః
   ముఖ్యమంత్రి సమాదానం (కొనసాగింపు).

5. గవర్నరు ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సవరణలు ః

6. అనుబంధము.

* * * *

ఉ. 10.00

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## శుక్రవారం, తేది 22 ఫిబ్రవరి, 2008

.......

**( సభ ఉదయం 10 గంటలకు సమావేశమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

### నక్షత్ర గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

### ఎం.పి.టి.సి.ల డిమాండ్లు

ప్రశ్న నెం. 91 (1055)

సర్వశ్రీ వై.విబాబు రాజేంద్రప్రసాద్, అనుముల రేవంత్ రెడ్డి, చెన్నాడి సుధాకరరావు, నిమ్మకాయల చినరాజప్ప, బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, పల్లె రఘునాథరెడ్డి

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు ద యచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఎం.పి.టి.సిలు తమ ఆందోళన సమయంలో ప్రభుత్వానికి సమర్పించిన డిమాండ్ల సంఖ్య ఎంత; పరిష్కరించడానికి అంగీకరించిన డిమాండ్ల సంఖ్య ఎంత;

ఆ) వాస్తవంగా పరిష్కరించిన డిమాండ్ల సంఖ్య ఎంత; అంగీకరించని డిమాండ్ల సంఖ్య ఎంత;

ఇ ) అంగీకరించిన డిమాండ్లను ఎప్పటిలోగా నెరవేర్చడం జరుగుతుంది?

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు (జె.సి.దివాకర్ రెడ్డి)

అ) 39 డిమాండ్లను సమర్పించడం జరిగింది. వాటిలో 15 డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించింది.

ఆ) 12 డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించడమయింది. మిగిలిన మూడు డిమాండ్లను పరిశీలించడమవుతున్నది.

ఇ ) మిగిలిన మూడు డిమాండ్లపై తగిన సమయంలో సముచిత ఉత్తరువులను జారీ చేయడమవుతుంది.

శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రశాద్ః అధ్యక్షా, మంత్రిగారు 12 డిమాండ్లు పరిష్కరించామని అన్నారండి.మాకు తెలిసినంతవరకు 6 డిమాండ్లే పరిష్కరం అయ్యాయండి. మిగతావి తెలియచేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులకు కావాలంటే పూర్తిగా జి.వోలతోబాటు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. నంబర్–1, వాళ్లు 73 Constitutional Amendment which speaks about devolution of powers to the Local Bodies. కావాలన్నారు. మేము ఇప్పటికే

9 జి.వోలు జారీచేశాం, ఇంక్కొకటి చేయాల్సి వుంది. దాని విషయంలో ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంది. అతి త్వరలోనే, బడ్జెట్ విషయంలో కొద్దిగా మా డిపార్టుమెంట్‌కు వేరే డిపార్ట్‌మెంట్‌కు కొంత సంప్రదింపులు జరుగుతున్న దాని ఫలితంగా, కొద్దిగా ఆలస్యం అయ్యింది. స్త్రీ సంక్షేమ శాఖకు సంబందించి ఇవ్వాలి, అది కూడా అతి త్వరలోనే ఇవ్వడం జరుగుతుంది.

Maintenance of revenue records at village level ఇది జి.వో జారీ చేశాం, జి.వో.నెం.1950, రెవెన్యూ డిపార్టుమెంట్ తేది.30.12.06 for appropriation of revenue records అధ్యక్షా, దీనిలో సిస్టంలో కానివ్వండి, జిల్లా పరిషత్తుకు, మండల పరిషత్తుకు, గ్రామ పంచాయతీలకు గతములో ఏరకంగా అయతే మేము ఫండ్స్ ఇచ్చేవాళ్లమే, ఇప్పుడు కూడా అదేపద్దతిలో జరుగుతావుంది. గతములో జెడ్.పికి 25 శాతం, మండలానికి 50 శాతం, గ్రామ పంచాయితీకి 25 శాతం ఇచ్చేవాళ్లము. ఈ రోజు కూడా అదేవిధంగా జరుగుతుంది. దాంట్లో ఏవిధమైన మార్పు లేదు.

కాని ఒకే ఒక్క మార్పు వుంది. గతములో జిల్లాపరిషత్తు ఛైర్మన్, ఆ శాండ్ యాక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా వుండేవాడు. అయితే, ఇవ్వాళ, జాయింట్ కలెక్టర్‌ను మేము ఛైర్మన్‌గా పెట్టడం జరిగింది. ఇది కూడా ఎందుకు జరిగిందంటే, కొన్ని రిపోర్ట్స్ వచ్చాయి మాపైన. కొన్ని జిల్లాలలో, జిల్లా పరిషత్తు ఛైర్మన్‌లు, ఆ శాండ్ కాంట్రక్టర్స్ చేరికై ప్రభుత్వానికి సరీగారావలసిన డబ్బు రాకుండా పోతుందన్న ఉద్దేశంతో, మేము కలెక్టర్‌ని పెట్టాం తప్ప. పవర్స్ అన్నటువంటివి ఎక్కడ కూడా తీసివేయలేదనే మాట తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

నాలుగవది, ఇది ఒక్కటి ఇవ్వలేకపోయాం. Regarding constitution of three Standing Committees. వాళ్లు ఆ మూడు స్టాండింగ్ కమిటీస్ కావాలని అడిగారు. అది ఇవ్వడానికి నేను ఒప్పుకున్నాను, కొంత జాప్యం జరిగింది. ఇది అతి త్వరలోనే ఒకటిన్నర నెలలలోపు, కొంత ప్రొసీజరల్ ల్యాప్సెస్ ఉన్నాయి కాబట్టి, చేయలేక పోయాం. వెంటనే ఇది చేయడం జరుగుతుంది, ఇవ్వడం జరుగుతుందని. దీని వల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందిలేదు కాబట్టి, ఇవ్వడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అయిదవది, గౌరవ వేతనం పెంచాలని గౌరవ సభ్యులు అడిగారు. దాని విషయంలో కూడా ఫుల్‌ఫిల్ చేశామనే మాట తమద్వారా మనవిచేస్తున్నాను. అలాగే, ప్రొటోకాల్ సిస్టమ్ గురించి, ప్రొటోకాల్ సిస్టమ్‌లో వారికి ప్రాధాన్యత కావాలన్నారు. మేము ఇప్పటికే మా సి.ఇ.వోలకు అందరికీ ఖచ్చితంగా ప్రొటోకాల్ పాటించాలని, అందరికీ కమ్యూనికేట్ చేయండని ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. ఒకవేళ, ఎక్కడైనా లాప్సెస్ వుంటే, పలాన సందర్భంగా ప్రొటోకాల్ పాటించలేదనే విషయం మా దృష్టికి వస్తే, ప్రభుత్వం తప్పకుండా ఆ అధికారుల పైన అవసరమైన చర్యలు తీసుకోవడానికి, మరోమారు హితవు చేయడానికో ప్రభుత్వం సిద్దంగా వుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మూడవదిగా గౌరవసభ్యులు అడిగేది ఏమిటంటే, పెన్షన్స్, ఓల్డేజ్ పెన్షన్స్ గురించి, ఇవన్నీ కూడా గ్రామసభ ద్వారానే జరుగుతున్నాయి. కాబట్టి, అదికూడా ఫుల్ఫిల్ చేయడమైనది. ఇందిరమ్మ విలేజస్‌లో యం.పి.టి.సిలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నది, గౌరవ సభ్యులు అడిగారు. దానికి కూడా ప్రభుత్వం ఒప్పుకుంది, దానికి కావలసిన జి.వో కూడా జారీచేయడం జరిగింది.

అగ్రికల్చర్ కమిటీస్‌లో, మార్కెట్ యార్డ్స్‌లో మమ్ములను మెంబర్లగా చేయండని, గౌరవసభ్యులు అడిగారు. ఆ రోజు నేను మాట్లాడినప్పుడు, నేను తప్పకుండా ఆలోచన చేసి, పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ వరకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. దీని విషయం కూడా పరిశీలన చేసి, వీలున్నంతవరకు చేస్తామన్న మాట నేను చెప్పిన మాట వాస్తవం. అయితే, మార్కెట్ యార్డ్స్‌కి ఉన్న రూల్స్ ఇవి పర్మిట్ చేయడం లేదు. అందువల్ల అక్కడ మాత్రం నేను నిస్సాహాయుడనైనానని తమరిద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

It has been agreed to request the Government of India for allocation of funds. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఇప్పటికే వ్రాయడం జరిగింది. ఇది నాచేతిలో ఉన్నటువంటిది కాదు, భారత ప్రభుత్వ చేయవలసిన కార్యక్రమం. It has been agreed to issue the Identity Cards to all the MPTCs. అధ్యక్షా, దీని విషయం సి.ఇ.వోలకు అందరికీ కూడా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఒకవేళ ఏ సి.ఇ.వో అయినా ఆ కార్యక్రమం చేయకపోతే దయచేసి చెప్పండి. మరో మారు వారిని పిలిచి అది ఇప్పించేటట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగారు, యం.పి.టి.సిలకు ఎ.పి.పి.ఎల్‌లో ట్రైనింగ్ కావాలన్నారు. ఈ ట్రైనింగ్ విషయంలో ఇప్పటికే ఇచ్చాము. ఈ ట్రైనింగ్ పీరియాడ్‌కల్‌గా మళ్లీ, మళ్లీ కూడా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

గౌరవసభ్యులు అడిగారు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కేవలం 13 జిల్లాలలో మాత్రమే అమలుచేస్తున్నారని, మిగతా జిల్లాలలో కూడా అమలుచేయాలని అడిగారు. ఈ 13ను ఇప్పుడు 19 చేయడం జరిగింది. ఇంకా 5 జిల్లాలు ఉంటాయి. అవికూడా ఈ సంవత్సరం ఆఖరిలోపు ఆ జిల్లాలను కూడా ఇంక్లూడ్ చేయలని భారత ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. ఆ విషయంలో ముఖ్యమంత్రిగారు చాలా తీవ్రమైన కృషిచేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న అన్నీ జిల్లాలలో కూడా ఈ కార్యక్రమం మొదలవుతుందనే అభిప్రాయంతో మేము ఉన్నామనే విషయం మనవిచేస్తున్నాను. మాకైతే ఈ విషయంలో ఎలాంటీ అభ్యంతరం లేదనే మాటను మనవిచేస్తున్నాను.

వైస్-ప్రెసిడెంట్ గారికి పబ్లిక్ మీటింగ్స్‌లో తగు గౌరవం కావాలనే మాట మాట్లాడారు. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మేము ఇప్పటికే మా ఆఫీసర్స్‌కి ఆదేశాలు జారీ చేస్తూ, జి.వో విడుదల చేయడం జరిగింది. అదికూడా అంగీకరించడం జరిగింది. Regarding participation of the elected public representatives, necessary instructions have been issued to the

officials concerned to observe the protocol norms. ఈ విషయంలో కొద్దిగా సబ్-కమిటీ వేయడం జరిగింది. ఈ సబ్-కమిటీ పూర్వాపరాలు చూసి, దీని విషయంలో కూడా వారు అడిగేదాంట్లో కొంత న్యాయం ఉంది. ఇది కూడా చేయడం జరుగుతుందని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయిస్తూన్నారు, చాలా మంచి విషయం. కాని, చాలా మంది రిజర్వేషన్ కోటాలో ఉన్నవాళ్లు, చదువురాని నిరక్షరాస్యులు కూడా కొంతమంది వున్నారు. చదువు వచ్చిన వాళ్లకు కూడా చట్టాం మీద అవగాహన తక్కువగా వుంది. ఇది ఎప్పుడో సంవత్సరానికో రెండు సంవత్సరాలకో కాకుండా, ఫ్రీక్వెంట్‌గా వారికి చట్టాల మీద అవగాహన, నిరక్షరాస్యులైన వారికి కనీసమైన చదువు చెప్పించే ప్రయత్నం ఏమైనా చేస్తారా.

శ్రీ వై.వి.బాబు రాజేంద్రప్రసాద్ః అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు చెప్పిన విధంగా. అందులో ముఖ్యమైన నాలుగు అంశాలకే జి.వోలు వచ్చినాయి. అవికాకుండా, మంత్రిగారు చెపుతూ, ఇసుక వేలం పాటలలో గ్రామపంచాయితీలకు, మండల పరిషత్తులకి ఇస్తున్నామని చెప్పారు. కాని, నేను స్పెసిఫిక్‌గా చెపుతున్నాను, వెస్ట్‌గోదావరి జిల్లాలో, ఈస్ట్ గోదావరి జిల్లాలో ఆరకంగా మండల పరిషత్తులకు ఇవ్వడం లేదు. మొత్తం జిల్లా పరిషత్తు ఆధీనంలోనే ఉంచివేసుకోవడం జరుగుతుంది, అది అమలు కావడం లేదు.

అదేవిధంగా, ప్రొటోకాల్ పైన కూడా జి.వో ఇచ్చామన్నారు. ఆ జి.వో గ్రౌండ్ లెవెల్ వరకు రాలేదు. అసలు యం.పి.టి.సిలకు అమలు కాకపోగా, యం.పి.పిలకు కూడా ఆ జి.వో అమలు కావడం లేదు, ఆ జి.వోనే కాదు, ఎక్కడ కూడా గౌరవం ఇచ్చి, వారికి ఆ హోదాకు తగిన విధంగా ప్రొటోకాల్ అమలు పరచడం లేదు.

ఉ.10.10

అలాగే వృద్ధాప్యం, వితంతు పెన్షన్ ఒకటీ సక్రమంగా లేదు . అదే రకంగా ఈ యొక్క స్కూళ్లలో విద్యార్థులను చెక్ చేయడానికి వాటిల్లో మిగతా సభ్యులతో పాటు గ్రామంలో ఉండే MPTCలను కూడా సభ్యులుగా నియమించమని అడుగుతున్నాం అధ్యక్షా . కానీ అది కూడా ఇంత వరకు గౌరవనీయులైన మంత్రిగారు ఆ రోజున ఆమోదించారు, ఆమోదించిన 15 డిమాండ్లలో ఇది కూడా ఉంది . అది ఇంతవరకు అమలు పరచలేదు అధ్యక్షా . అదే విధంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుల్ని ఎక్కడ కూడా జి.ఓ గ్రౌండ్ లెవల్‌కి రాలేదు అధ్యక్షా . అది కూడా అమలు జరగడం లేదు . పంచాయతీరాజ్ చాంబర్‌లో చెప్పారు అధ్యక్షా, అది కూడా వెంటనే చేస్తే సంతోషిస్తాం అధ్యక్షా . అదే విధంగా మైనారిటీ సభ్యులు అంటారు అధ్యక్షా. అదే విధంగా MPTCల్లో ముస్లింలు, కో-ఆప్షన్ మెంబర్లు ఉంటారు . వాళ్లకు కూడా ఎక్కడా ప్రోటోకాల్ అమలు కావడం లేదు. వాళ్లకు ప్రోటోకాల్ అమలు చేస్తామని ఆ రోజున మంత్రిగారు హామీ ఇచ్చారు . కానీ అది ఇంత వరకు అమలు జరుగ లేదు, జి.ఓను ఇవ్వలేదు .అలాగే మండల పరిషత్ కార్యాలయాల్లో MPTC లకు waiting room ఒకటి ఇస్తామని హామీ ఇచ్చారు . మీరు హమీ ఇచ్చిన విషయం పత్రికా ప్రకటన కూడ ఉంది .

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి:-సార్, పత్రికలే మీరు ప్రధానంగా తీసుకుంటే మాకేం అభ్యంతరం లేదు కానీ ఒకసారి మీరు ఆలోచించండి పత్రికలలో వచ్చేవన్ని వాస్తవాలేనా? అది ఏమైనా Constitution of India నా అండీ . అదేమైనా భారతమా, భాగవతమా లేకపోతే బైబిలా? పేపర్లలో వాళ్లకు ఇష్టం వచ్చినట్లు రాస్తారు . నేను ఒక్కటే చెబుతున్నాను . నేను మైనారిటీస్ అనే మాట చెప్పలేదు కానీ, నామినేషన్ మీద వచ్చిన వాళ్లు కూడా MPP లు అవుతారు . వాళ్లు ఏ కులస్థుడు కానీ, ఏ మతస్థుడు కానీ MPP లకు గౌరవం ఇవ్వాలన్న దాంట్లో I am the first peron మేము ఇప్పటికే ఇచ్చాము, నేను మళ్లీ specific గా చెబుతున్నాను. ఇది ప్రభుత్వానికి ఏ రకంగా కూడా అభ్యంతరకరమైనది కాదు . మాకు ఒక్క పైసా ఖర్చు పెట్టేనటువంటిది కాదు . కానీ సంఘంలో మీకు గౌరవం వస్తున్నప్పుడు నేను అంగీకరిస్తేనే ఇప్పడికి ఇవ్వడం జరిగింది . ఎక్కడైనా అమలు పరచకపోతే దయచేసి చెప్పండి . నేను అన్నిచోట్లా అమలు పరిచారు అని చెప్పడం లేదు . ఇది exact గా చెప్పాలంటే మనకు ఆ ఆఫీసుకు ఉండే స్నేహ సంబంధాల గురించి కూడా కొద్దిగా ఉంటుంది . రాజేంద్రబాబుగారు అంటే నాకు అబిమానం ఉంది కాబట్టి నిన్న మా ఆఫీసుకు వస్తే కూడా కూర్చోమన్నాను . మా ఆఫీసర్లతో discuss చేస్తుంటే కూడా మీరు మొదట కూర్చోండి అన్నాను . అదే కనుక నాకు అభిమానం లేకపోతే మా ఆఫీసర్లు వెళ్లిన తర్వాత పలకరించేవాన్ని . మనము rsport develop చేసుకునే దాంట్లో కూడా ఉంది. అదే విధంగా హామీల గురించి ఉత్తర్వులు మేము ఇచ్చాము. దాని అమలు ఏ రకంగా పంచుకోవాలో మీకు అక్కడ ఉన్నటువంటి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడితో ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలను బట్టి ఉంటుంది . తర్వాత మీరు మాకు ఒక సెపరేట్ రూము కావాలన్నారు . మీరు అడిగిన మాట వాస్తవమే . నేను ఒప్పుకోలేదు. నేను ఏం చెప్పానంటే మీ మండలాఫీసరు గారితో మాట్లాడి వారికీ మీకు ఉన్న సత్ సంబంధాన్ని బట్టి మీరు ఒక రూము ఏర్పాటు చేసుకోవచ్చు కానీ మేం ఇక్కడి నుంచి ఆర్డర్సు ఇవ్వడానికి నాకు వీలు కాదు అనే మాట చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది .

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్:- అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు గాందీ భవన్‌లో స్పష్టంగా కాంగ్రెస్ ప్రసిడెంటు, మంత్రిగారు, తులసి రెడ్డి గారు ఆమోదించారు . ఆ తర్వాత ఇక్కడ అసెంబ్లీలో కూడా ప్రకటించారు . ఆమోదించినవి కూడా ప్రకటించలేదు అంటే ఎట్లా అధ్యక్షా? అదే విధంగా ముఖ్యమైన అంశం ఒకటి ఉంది అధ్యక్షా . SGRY అనేది గ్రామంలో సర్పంచులకు గానీ, MPTCలకు గానీ పని చేయడానికి చాలా ముఖ్యమైనది . SGRY ని కూడా నిలిపి వేయడం జరిగింది . అది స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు మా పంచాయతీల మీద ప్రేమతో ప్రవేశ పెట్టారు అధ్యక్షా . దాన్ని ఎవ్వరూ ప్రతిపక్ష ప్రధాన మంత్రులు వచ్చినా , ప్రతిపక్ష పార్టీలు వచ్చినా తీయలేదు కానీ మన కాంగ్రెస్ వాళ్లే తీసేశారు . ఆ SGRY మీద కూడా వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు కానీ ఇంత వరకు లేదు అధ్యక్షా . మొత్తం ఆరు డిమాండ్లు చేశారు . ఇంకా 33 డిమాండ్లు అలా పెండింగులో ఉన్నాయి . అదేమంటే ఆప్యాయంగా పిలిచి కూర్చోబెట్టామంటున్నారు . నన్ను మంత్రిగారు కూర్చోబెట్టి గంటసేపు తిట్టారు అధ్యక్షా . ప్రోటోకాల్ ప్రకారం కూర్చోబెట్టి ప్రేమగా తిట్టారు అధ్యక్షా . MPTCలు ప్రస్తుతం ఆందోళన చేస్తున్నారు అధ్యక్షా, మంత్రిగారు నన్ను తిడితే తిట్టారు కాస్త వాళ్ల పని చేయమని చెప్పండి అధ్యక్షా .

శ్రీ దాడి వీరభద్రరావు :-సార్, ఇప్పుడు 39 డిమాండ్లను సమర్థించడం జరిగింది . 15 డిమాండ్లను అంగీకరించామన్నారు . మిగిలినటువంటి డిమాండ్లు పరిశీలనలో ఉన్నాయా లేదా రిజెక్టు చేశారా అన్నది స్పష్టంగా చెబితే అక్కడితో క్లోజ్ అవుతుంది. తర్వాత మిగిలినటువంటి మూడు అంగీకరించినటువంటి డిమాండ్లకు సంబంధించి ఎప్పుడు ఉత్తర్వులు జారీ చేస్తారు.

తర్వాత మండలాలలో మండల పరిషత్‌ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి నేరుగా మీరు గ్రాంట్లు ఇచ్చే అవకాశం ఏదైనా ఉందా? లేకపోతే ఇప్పుడే మీరు చెప్పారు నామినేటెడ్ MPTCను కూడా MPPగా పోటీ చేయొచ్చు అన్నారు.

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి:- వాళ్లు కూడా like any other member మండల MPTC, మిగతా MPTC లాగా ఎలక్టు అయినటువంటి MPTC కి ఏ రకమైనటువంటి గౌరవ మర్యాదలు దొరుకుతాయో వారికి కూడా అదే విధంగా దొరుకుతుంది. దీంట్లో minorities, Ocs, BCs అనే మాట లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు :-MPTC లకు కూడా గవర్నమెంటు ఇచ్చినటువంటి ప్రోటోకాల్‌లో రూల్సు ప్రకారంగా ఏదైనా MLA కానీ అధికారపూరకమైన కార్యక్రమాలలో participate చేస్తే concerned మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆ సభకు అధ్యక్షత వహించాలనేటటువంటిది ప్రభుత్వం నిబంధనలో రూలు ఉంది . ఆ రూల్సును చాలా చోట్ల అమలు జరుపడం లేదు . ప్రోటోకాల్ ప్రకారంగా వాళ్లను ఆహ్వానించడం లేదు, వాళ్ల పేర్లను కూడా వేయడం లేదు, MPP, ZPTCలకు కూడా. కాబట్టి వీటన్నింటినీ అమలు జరుపడానికి తగినటువంటి చర్యలు తీసుకుంటారా? వాటి మీద ఫిర్యాదులు చాలా ఉన్నాయి. ఆ ఫిర్యాదులన్నింటి మీద చర్యలు తీసుకుంటారా?

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, మొన్న MLCs ఎలక్షన్సులో చూసి ఉంటారు అధ్యక్షా . లోకల్ బాడీస్ నుంచి పోటీ చేసిన వాళ్లకు MPTCలకు literate, illeterate అని ఒక categoricalగా డివైడ్ చేసి illeterates కు companion తీసుకుని ఓటు వేసుకునే దానికి ఎలక్షన్ కమీషన్ వారు పర్మీషన్ ఇచ్చారు . అంటే ఇప్పుడు పంచాయతీ రాజ్ CEO దగ్గర కానీ ఇక్కడ కానీ literates ఎంత మంది ఉన్నారు illeterates ఎంత మంది ఉన్నారు అనేది cstegoricalగా డివైడ్ చేసిన లిస్టు ఏమైనా ఉన్నదా? లేదంటే అక్కడ ఉండే ఎలక్షన్ ప్రిసైడింగు ఆఫీసరు ఎవరు literate, ఎవరు illeterate అని చెప్పి literates ను కూడా illeterates గా companion ఇచ్చి వాళ్ల ఓటును ఓవర్ రైడ్ చేసే అవకాశం ఉంది . దాని మీద ప్రభుత్వం స్పష్టంగా అసలు చదువుకున్న వాళ్లు ఎంత మంది, చదువుకోని వాళ్లు ఎంతమంది అని ఒక లిస్టు తెప్పించి భవిష్యత్తు ఎన్నికలలో ఎప్పుడైనా ఆ లిస్టును అక్కడి MPTCల దగ్గర ఉంచేదానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి:-అధ్యక్షా, ఇంత మంది అడిగిన క్వశ్చన్సు కంటే చాలా చక్కటి క్వశ్చను రేవంత్‌రెడ్డి గారు అడిగారు అధ్యక్షా, చదువుకున్న వారు, చదువుకోని వా రిగురించి మాట్లాడారు.ఈ

ఎలక్షన్సుకు ముందే నేను ఒక ప్రయత్నం చేశాను అధ్యక్షా, అందరు ప్రతిపక్ష నాయకులతో మాట్లాడాను . నా అనుభవం నాకు గత నాలుగు సంవత్సరాలుగా పంచాయతీరాజ్ మంత్రిగా నాకు క్వాజీ జ్యుడీషియరీ పవర్సు ఉన్నాయి . ఈ క్వాజీ జ్యుడీషియరీ పవర్సు క్రింద ఎవరైనా mis-appropriation చేసినటువంటి సర్పంచులు కానీయండి మిగతా మా పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో ఉన్నటువంటి వారిపైన విచారణ ఉన్నట్లుగా నాదగ్గర దొరికాయి . నేను నోటీసు చేసినంత వరకు 99.9% చదువు రాని వాళ్ల దగ్గరే ఎక్కువ mis-appropriation జరుగుతుంది . అధ్యక్షా, రిజర్వేషన్ సిస్టం క్రింద చదువు రాని వారు కూడా వస్తారు .

శ్రీ చేరుపల్లి సీతారాములు:- శక్తి లేని వారు దొరుకుతున్నారు, అమాయకులు దొరుకుతున్నారు . పేద వాళ్ల మీద కేసులు పెడుతున్నారు .

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి:- నేను నా దగ్గరకు వచ్చిన కేసుల మాట చెబుతున్నాను . నా దగ్గరకు వచ్చిన కేసులలో ఇలాంటివన్నీ కూడా ఎక్కువ చదువు రాని వాళ్ల దగ్గరే వస్తున్నాయి . ఎందుకొస్తున్నాయంటే I will tell you . ఇక్కడ మీరు నా భావాన్ని అర్థం చేసుకోవడం లేదు . నా దగ్గరకు వచ్చినటువంటి ఎక్కువ కేసులలో చదువు రాని వాళ్ల కేసులే ఎక్కువ ఉన్నాయి . వాళ్లు అమాయకులు కాబట్టి వాళ్ల వెనుక ఉన్న నాలాంటి వారో మీ లాంటి వారో లేకపోతే మరొక్క ఆఫీసరో దుర్వినియోగ పరచి వీళ్ల నెత్తిమీద వేస్తున్నారు .

మ.10.20

వీళ్ల నెత్తిమీద వేస్తున్నారు. నేను అడిగా. ఏమిటమ్మ, ఏమిటయ్య ఇది అంటే, నాకేమి తెలుసుదొర, మా దొర చెప్పిండు. మా దొర కందెన పట్టించుండు, నేను బ్రొటనవేలు ముద్ర పెశా దొర, నాకు తెలియదు దొర . నేను వాళ్లు చెసారని అనడం లేదు. You have not understand my point. చదువురాని దాని ఫలితంగా దానిని ఆసరగా తీసుకుని ఇతరులు వారిని మోసగిస్తున్నారు. అది నా పాయింట్. అందుకోసమే last time, నేను తెలుగు దేశం వారితోనూ మాట్లాడా, సిపిఐ వారితో మాట్లాడా, సిపియం వారితో మాడ్లాడా, బిసి కులాల వారితో మాట్లాడా. Minimum Educational Qualifications వుండాల్సిన అవసరం వుంది. నలభై ఏడేవ స్వాతంత్ర్యము వచ్చిన ఈనాటికి కూడా (నలభై ఏడవ సంవత్సరం అన్నాను) , ఇంకా బ్రొటనవేలు గుర్తు పెడితే ఎట్లా. కొన్ని చోట్ల, యస్.టి.లు వున్న చోట ఎట్లా అంటే అడవుల్లో, గుట్టల్లో వున్నటువంటివాళ్లలో కొంతమంది చదువుకోలేదు అంటే we can understand. అక్కడ క్యాండెట్లు దొరకరని తెలుసు. ఇపుడు నేను ఎవరినో criticize చేయాలని కాదు. ఇప్పటికైనా మీ అందరి సహకారాన్ని నేను అర్థిస్తున్నాను. నేను ఎవరినో criticize చేయడానికి మాట్లాడడం లేదు. ఈ పద్ధతి, వ్యవస్థ బాగు పడాలంటే కనీసం కొద్దిగానైనా చదువు అవసరమనేదే నా బావన. ఇవాళ యస్.సి.లో కూడా మినిమమ్ చదువుకున్నటువంటి వారు వున్నారు. నేను ఐదవ తరగతి అంటారా, పదవ తరగతి అంటారా, I have no objection, కాని Qualification వుండాలి అని నేను ప్రయత్నం చేస్తే, తొమ్మిది సంవత్సరములు పరిపాలన సాగించినటువంటి తెలుగు దేశం ప్రభుత్వం మొట్ట మొదటగా వారే చదువు అవసరం లేదని వ్యతిరేకించారు పంచాయితీ ఎన్నికలలో పోటీ చేయడానికని. చెయకూడదని కాదు. ఏమి లేదు ఈ misappropriation కేసులలో వారే ఎక్కువ వారి దగ్గర నుండే వస్తున్నాయి. వారే ఎక్కువగా మొసగించబడుతున్నారు. ఆ

మోసగించబడకూడదనే ఆవేధనతో నేను ప్రయత్నం చేసాను. ఇప్పటికైనా మీరు ముందుకు రండి, అమెండు చేయడానికి సిద్దంగా వున్నాము, రెండు చేతులెత్తి నమస్కారం చేస్తున్నా. మేము ఒప్పుకున్నాము.

(అంతరాయం )

శ్రీ రామిరెడ్డి : వారికి చదువు నేర్పడానికి మీ గవర్నమెంటు ఏమైనా చర్యలు తీసుకున్నారా ? లేకపోతే మేము స్వచ్ఛందంగా సహాయం చేస్తాం, వారందరికి ట్రైనింగ్ క్లాసులు ఏర్పాటు చేయండి, మేము బాధ్యత తీసుకుంటాం .

మిస్టర్ ఛైర్మన్ : రామిరెడ్డిగారు, క్వశ్చన్ ఏమిటి, డిస్కషన్ ఏమిటి, It is going on discussion.

శ్రీ ఎ. రేవంత్ రె డ్డి : అధ్యక్షా, మంత్రి గారు వివరంగా explain చేశాడు గాని, ఇప్పుడు వున్న వాళ్లల్లో చదువుకున్న వాళ్లు ఎంత మంది, చదువు కోని వారు ఎంత మంది, ప్రభుత్వం ఏమన్న సర్వే చే యించిందా, ఆ లిస్టు ఏమన్నా మంత్రి గారి వద్ద వుందా అడుగుతున్నాను. మంత్రి గారిని ఆ విషయం అడుగుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి : ఆ అంకెలు నా దగ్గర లేవు కాని అవి తయారు చేయించమంటే చేయిస్తాం . అది ఏమంతా పెద్ద సమస్య కాదు. అట్లాగే చదువు వచ్చిన వారికి, చదువు రాని వారికి కూడా అవగాహన కలుగాలనే ఇప్పటికే మేము ట్రైనింగ్ ఇస్తున్నాం . మరల అవసరమైతే ప్రతి సంవత్సరం ట్రైనింగ్ ఇచ్చేటటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రారావు: సార్ ఒక చిన్న ప్రొటస్టు చేస్తున్నాను. సార్, ఆర్థికంగా మండలాలను బలోపేతం చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటారు, దానికి సమాధానం చెప్పలేదు. అలాగనే SERY నిధులను అన్నిటిని గూడా నిలుపుదల చేశారు. అలాగే మైన్స్ కు సంబంధించి కూడా నిధులు మండలాలకు రావల్సినవాటిని గూడా నిలుపుదల చేయడం జరిగింది. అంతేకాకుండా ఈ ప్రోటోకాల్ విషయమలో కూడా సరైనటువంటి న్యాయం ఈ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు జరగడం లేదు కాబట్టి, వీటి అన్నిటిలోనూ కూడా తగిన చర్యలు తీసుకుంటామనిప్రభుత్వం తగిన హామీ ఇవ్వలేదు కాబట్టి, దానికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి : ఎందుకు మేము చేయకపోతే మీరు నిరసన చెప్పండి. SERY బదులు MREGB పెట్టాము. మేము ఇసుక విషయములో గత ప్రభుత్వము ఏ రకంగా అయితే 25%, 15%, 20% నిధులు ఇచ్చిందో అదే విధంగా ఇవాళ కూడా చేస్తున్నాం . అంటే మీరు చేసినపుడు మీ ప్రభుత్వములో ఆ పద్దతి వుంటే మాత్రం తప్పించుకుంటారు. ఇప్పుడు అదే పద్దతిని కొనసాగిస్తే మేము, మీరు నిరసన తెలియజేస్తారా. నిరసన తెలియజెప్పడానికి కూడా సకారణం అయి వుండాలండి.

శ్రీ దాడి వీరభద్రారావు: ఏది ఏమైనా కూడా సరైన సమాధానం రాలేదు కాబట్టి మేము నిరసన తెలియజేస్తూ, వాకౌట్ చెస్తున్నాము.

**మోటారు వాహనాలకు వేగ నియంత్రణ పరికరాలను అమర్చుట**

ప్రశ్న నెంబరు: 92 (925)
శ్రీ గిడుగు రుద్రరాజు

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ)మోటారు వాహనాలకు స్పీడు గవర్నర్లను తప్పని సరి చేస్తూ ఉత్తరువులు జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ)రోడ్డు భద్రత కోసం స్పీడు గవర్నర్లను ఉద్దేంచిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ)అయితే, ఆ వివరాలేమిటి?

రవాణా శాఖా మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ) :

(అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) 1. త్రీ వీలర్సు మినహా పర్మిట్లు వర్తించే కొన్ని కేటగిరీల రవాణా వాహనాలకు స్పీడు గవర్నర్లను అమర్చాలని ఆదేశిస్తూ 28.12.2007 తేది గల రవాణా, రోడ్లు, భవనాలు (రవాణా. 1) శాఖ జి.ఓ.ఎం .ఎస్.నెం . 362లో ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

2. పర్మిటును జారీ చేసేటపుడు లేదా నవీకరించేటపుడు స్పీడు గవర్నర్లను అమర్చాల్సి వుంటుంది. సంబంధిత మోటారు వాహనాల ఇన్‌స్పెక్టరు సమక్షంలో వాటికి సీలు వేయాలి.

3. హెవీ గూడ్స్ వెహికల్స్, హెవీ ప్యాసింజరు వెహికల్స్, మీడియం గూడ్స్ వెహికల్స్, మీడియం ప్యాసింజరు వెహికల్స్‌కు గంటకు 65 కిలోమీటర్ల వేగం పరిమితితో స్పీడ్ గవర్నర్లు ఉండాలి.

4. హెవీ గూడ్స్ వెహికల్స్ లేదా హెవీ ప్యాసింజరు వెహికల్స్ అయినప్పటికి ఆర్టికులేటెడ్ వెహికల్స్‌కు గంటకు 50 కిలోమీటర్ల వేగం పరిమితితో స్పీడ్ గవర్నర్లు ఉండాలి.

5. రవాణా వాహనానికి ఒక ట్రయిలరు ఉన్నట్లయితే దిగువ సూచించిన విధంగా స్పీడ్ గవర్నర్లు వేగాన్ని పరిమితం చేస్తాయి.

(అ) వాహనం 800 కిలోలలోపు స్థూల బరువు వున్న ఒక LMV అయినట్లయితే – గంటకు 60 కిలో మీటర్లు;

(ఆ) వాహనం 800 కిలోల కంటే ఎక్కువ బరువు వున్న ఒక LMV అయినట్లయితే – గంటకు 50 కిలోమీటర్లు;

(ఇ) వాహనం MGV లేదా MPV అయినట్లయితే - గంటకు 40 కిలోమీటర్లు;

(ఈ) వాహనం HGV లేదా HVP అయినట్లయితే - గంటకు 40 కిలో మీటర్లు;

6. 1.03.2008 తేదీని పై జి.ఓ. అమలు తేదీగా రవాణా కమీషనరు ప్రకటించారు.

శ్రీ గిడుగు రుద్రరాజు: అధ్యక్షా, గత కొన్ని సంవత్సరాలుగా ఈ రాష్ట్రములో రోడ్లు మరి చాలా బాగా వేయుడం మూలనైతేనేమి, ప్రత్యేకంగా High Speed vehicles 4 wheelers రావడం మూలానైతేనేమి, ఈ రాష్ట్రములో జరిగినటువంటి యాక్సిడెంట్స్ సంఖ్య ఎంత, చనిపోయిన, మరణాల సంఖ్య ఎంత, ముఖ్యంగా స్కూలు బస్సులకు సంబంధించికాని, ఈ మ్యాక్సి క్యాబ్స్‌కు సంబందించికాని, ఎందుకంటే చాలా కార్పొరేట్ సెక్టారులో హైదరాబాదు, సికింద్రాబాద్, హైటెక్ సిటి ప్రాంతములో ఈ క్యాబ్స్ రావడం, వాళ్లు చాలా వేగాన్ని నిరోదించకుండా పాస్టుగా వెళ్లడం ములాంగా, చాలా యాక్సిడంట్స్ జరగుతున్నాయి. దాన్ని కంట్రోలు చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తు, రాష్ట్ర ప్రభుత్వము గతములో సఫర్ అనేటటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఆ సఫర్ అనేటటువంటి కార్యాక్రమాన్ని, వాటి ఫలితాలను, గౌరవ మంత్రిగారు ఒకసారి చెప్ప వలసిందిగా ఈ రాష్ట్రములో ఎన్ని ఎవేర్‌నేస్ క్యాంపైన్స్ ప్లాన్ చేశారు. దాంట్లో అది ఏ విధంగా మనకు ఫలితాలిచ్చింది అనేటటువంటి విషయాన్ని చెప్పవలసిందిగా, అదే విధంగా రోడ్సు డివైడర్సును ఈ యొక్క వాహనాల యాక్సిడెంట్స్‌ని కంట్రోల్ చేయడానికోసం రోడ్సు డివైడర్సును ఏమన్నా జాతీయ రహదారులపై గాని, రాష్ట్ర రహదారులపై గాని మధ్యలో రోడు డివైడర్సుని ఏర్పాటు చేసేటటువంటి అవకాశం వుందా, అదే విధంగా ప్రతి 50 కిలో మిటర్లకు గాని, 100 కిలో మిటర్లకు గాను యాక్సిడెంట్ జరిగినచోట ట్రామా కేర్ సెంటర్సును ఏర్పాటు చేసే అవకాశం ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో వుందా అని చెప్పి మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా ఈ డ్రైవర్సుకు లైసెన్సింగ్ జారీ చేసేటప్పుడు వారికి ఏదైనా ఓరియంటేషన్ క్యాంపెన్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందా, లేకపోతే రెన్యూవల్ చేసేటప్పుడు ఏమన్న RTA అధికారులు నిబంధనలను కంట్రోలు చేసి వాళ్లకు తిరిగి రీ ఓరియంటేషన్ క్లాసెస్ లాంటిది, పెరుగుతున్న రోడ్లు, పెరుగుతున్నటువంటి జనాభా ను దృష్టిలో పెట్టుకుని పరిశీలన చేస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ పి. సుబ్బారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మొన్న ఒక ప్రశ్న వేయడం జరిగింది. ఆ ప్రశ్నకు సంబంధించి నేను సభలో లేకపోవడం జరిగింది. సార్ ఈ తిరుణాల సందర్భముగా, జాతరలు, బ్రహోత్సవాల సందర్భముగా సామాన్య జనం వెళ్లెటటువంటి బస్సుల్లో ఈ చార్జీలు పెంచేటటువంటి ఒక కార్యక్రమాన్ని తీసుకున్నారు. ఇది ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తుందని నా అభిప్రాయం . వీలైతే తీసివేయించే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వున్నదా? మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ. 10.30

తిరునాళ్లు, బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాన్యులు వెళ్లే బస్సుల్లో ఛార్జీలు పెంచే నిర్ణయం తీసుకున్నారు. అది ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తుంది. దానిని తీసివేసే చర్యలు ఏమైనా తీసు కుంటారా?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, మిత్రులు రుద్రరాజు గారు యాక్సిడెంట్స్ వివరాలు అడి గేరు. 2006వ సంవత్సరానికి 42,885 యాక్సిడెంట్సు రాష్ట్రంలో జరిగాయి. జరిగితే 12,397 మంది చనిపోవడం జరిగింది. 60,068 మంది గాయపడ్డారు. 2007లో 43,912 యాక్సిడెంట్సు జరిగితే 13,548 మంది చనిపోవడం జరిగింది. 61,108 మంది గాయపడటం జరిగింది. 2005లో ముఖ్య మంత్రి గారు భారతదేశంలో జరుగుతున్న ప్రమాదాలు, వాటిలో చనిపోతున్న వారి రేట్లు ఎక్కువగా ఉండటాన్ని గుర్తించి, 2005 అక్టోబరు న ఈ రాష్ట్రంలో ' సఫర్ ' అనే ప్రోగ్రామును ప్రారంభించడం జరిగింది. దీనిలో దగ్గర దగ్గర డ్రైవర్సు అందరికీ ఎవేర్‌నెస్ ట్రైనింగ్ ఇవ్వాలని, స్కూలు పిల్లలకు రోడ్డు సేఫ్టీ అవేర్‌నెస్ కలగజేయాలని ప్రతి నెలలో ఒక వారం రోజులు ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు రోడ్ సేఫ్టీ గురించి డ్రైవర్సుకి ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమం తీసుకుంటూ అక్టోబరు 05 నాటికి దగ్గర దగ్గర 4 లక్షల మంది డ్రైవర్సుకి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇది నిరంతరం జరిగే కార్యక్రమం. దీని వల్ల యాక్సి డెంట్ రేట్ ఒకసారి తీసుకుంటే 2005లో ప్రతి వెయ్యి మందికి 6.6 జరిగితే ఈ రోజు 2007కి వచ్చే సరికి అది 5.9 అయింది. చనిపోయిన వారి సంఖ్య 2005కి ప్రతి వెయ్యికి 1.9 ఉంటే 2007కి 1.8కి తగ్గడం జరిగింది. గాయపడిన వారి సంఖ్య ప్రతి వెయ్యికి 2005కి 9.32 ఉంటే 2007కి 8.32 అయింది.

ట్రోమా సర్వీసు సెంటర్సు కేంద్ర ప్రభుత్వ సాయంతో తీసుకోవడం జరుగుతోంది. ఇప్పటికే చాలా ట్రోమా సెంటర్సును నెలకొల్పడం జరిగింది. కొత్తవాటిని కేంద్ర ప్రభుత్వ సాయంతో రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటున్నారు. అలాగే రోశయ్య గారు చెప్పారు, 108 గాని, ఇతర ఫెసిలిటీస్ ఇవ్వడం గురించి. డ్రైవింగ్ లైసెన్సు ఇచ్చేటప్పుడు సైంటిఫిక్ పద్ధతులు ఉపయోగించా లని, కంప్యూటరైజేషన్ విధానం రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతోంది.

సుబ్బారెడ్డి గారు అడిగిన ప్రశ్న ఆర్‌టిసికి సంబంధించింది. దానికీ దీనికీ సంబంధం లేదు. వారు వేసిన ప్రశ్న పోస్టుపోన్ చేశారు. మళ్లీ వచ్చినపుడు తప్పకుండా సమాధానం చెబుతాను.

Q. No. 94 (1091)

MR.CHAIRMAN: Question Nos. 94 is postponed at the request of the Members.

**APPOINTMENT OF SPECIAL PUBLIC PROSECUTORS**

Q.No. 96 (1255)
Sri Venkat Rama Reddy Reddygari and Sri Rudra Raju Padma Raju

Will the Minister for Law & Courts, Technical Education & Industrial Training Institutes be pleased to state:

a) The procedure followed for the appointment of Special Public Prosecutors to conduct prosecution in Court and SC, ST, Prevention of Atrocities Act.
b) Whether there is any bar to appoint a Senior Advocate recommended by the concerned District Judge for conducting the cases under the said Act?

MINISTER FOR LAW & COURTS (SRI R. CHENGA REDDY)

a) The procedure followed for the appointment of Special Public Prosecutor to conduct prosecution in Courts under the SC & ST (POC) Act is that as per Section 15 of the Act for every Special Court, the State Government shall by notification in the official Gazette, specify a Public Prosecutor or appoint an advocate who has been in practice as an advocate for not less than seven years, as a Special Public Prosecutor for the purpose of conducting the cases in that court.

b) No, Sir.

SRI R. VENKATA RAMA REDDY: The Sessions Judge in consultation with the District Judge should forward along with the panel particulars as per the rules framed by the State Government to the Government of India. మంత్రి గారు చెప్పినపుడు సెషన్ జడ్జి ప్రకారం చేయాలని ఉంది. ఇట్లాంటపుడు వాళ్లిచ్చిన రికమెండేషన్ను ఎందుకు చేయడం లేదు? జిల్లాలో ఎక్కడైనా ఆగేయా?

శ్రీ రుద్రరాజు పద్మరాజు : రెస్పెక్టెడ్ ఛైర్మన్. ఎస్సి, ఎస్టి యాక్టు సెక్షన్ 15 ప్రకారం జిల్లా జడ్జి రికమెండ్ చేసిన కేసులో వాళ్లు చేసిన తర్వాత, గవర్నమెంటుకి పంపించేక గౌరవ లా మినిస్టరు గారు, ముఖ్యమంత్రి గారు యాక్సెప్ట్ చేశాక ప్రాసిక్యూషన్ వారు డీవియేట్ చేసి, మరల వేరే వారిని ఎపాయింట్ చేయడం కర్నూలు జిల్లాలో జరిగినట్లు మా దృష్టికి వచ్చింది. ఇది నిజమా? అయితే అలా జరగడానికి కారణాలేమిటని మీ ద్వారా గౌ. మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : గౌ. సభ్యులు వెంకటరామా రెడ్డి గారు చెప్పారు. As per the Section 15 of the SC & ST Prevention of Atrocities Act, the Social Welfare Department in the year 1989 clearly stated that for every Special Court constituted to deal with the cases in the State, a Special Public Prosecutor who has been in practice as an advocate or not less than seven years as a Special Public Prosecutor for the purpose of functioning of the Court can be appointed. కాని సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి ఎస్సి, ఎస్టి కోర్టులు వచ్చాయి కాబట్టి వాళ్ల నోటిఫికేషనులో సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు while issuing the orders constituting these courts notified the Public Prosecutors Posts as Special Cadre Posts by mentioning the scales of pay as per the section 34 (6) of Cr.P.C., 2005 notwithstanding anything containing in the sub section 5 the State Government shall appoint a Public Prosecutor or the Additional Public Prosecutor only among such cadre. In our State there is a regular cadre of Public Prosecutors. ఇప్పుడు మన రాష్ట్రంలో కేడర్ పోస్టు

లున్నాయి. ఎందుకంటే ఈ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రమోషన్సు అన్నీ కూడా రావాలని యాజిటేట్ చేశారు కాబట్టి, ముందు దీనిని కేడర్ పోస్టులుగా చేయడం జరిగింది. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వాళ్లు దీనిని కేడర్ పోస్టులుగా పోస్టింగ్సు ఇవ్వాలని వాళ్లు నోటిఫై కూడా చేశారు. దాని ప్రకారమే ఈ కేడర్ పోస్టులను ఫిలప్ చేయడం జరుగుతోంది. ఈ కేడర్ పోస్టులు ఖాళీగా ఉన్నపుడు జనరల్‌గా ఇన్‌ఛార్జిలను పెట్టడం జరుగుతోంది. కాని మొదట నేను చెప్పినట్లు అది ప్రతిబంధకంగా కూడా లేదు. డిస్ట్రిక్ట్ జడ్జ్ పేనల్‌ను కలెక్టరు గారు గవర్నమెంటుకి పంపితే, స్పెసిఫిక్‌గా ఇందులో సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నోటిఫై చేశారు కాబట్టి కేడరు పోస్టులో కేడరు వాళ్లనే వెయ్యాలని అవి వేకెంట్‌గా ఉన్నా కూడా పక్కన ఉన్న కేడర్ వాళ్లను ఇన్‌ఛార్జిగా పెట్టాలని చేయడం వల్ల కర్నూలు లో కూడా కేడర్ పోస్టులను ఫిలప్ చేయడం జరిగింది.

ఉ. 10.40

శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, గౌరవనీయ మంత్రి గారు సమాధానం చెపుతూ, కర్నూల్‌లో ఆ విధంగా క్యాడర్ పోస్టు ఫిలప్ చేశామని అంటున్నారు. ఇంతకు ముందు సంవత్సరం, గత ప్రభుత్వం వారు ఎస్.సి., ఎస్.టి. కేసులు ప్రాసిక్యూట్ చేయడానికి ఫస్ట్ అడీషనల్ కోర్టు డెజిగ్నేట్ చేశారు. దీనికి గాను నియామకాలు చేయడానికి గాను జడ్జీ గార్ని ఒక ప్యానల్ అడిగారు. జడ్జీగారు, ఒక సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కి ఏడు సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ ఉందని సజస్ట్ చేస్తూఒకర్ని పంపించారు. ఆ విషయం మంత్రి గార్కి తెలుసు. మంత్రి గారు కూడా ఆమోదించారు. ముఖ్యమంత్రి గారు కూడా ఆమోదించారు. అంతా అయిన తరువాత, ఈ నిబంధనలను తుంగలో తొక్కి, వీరి ఆర్డర్స్ కాదని లా సెక్రెటరీ గారు క్యాడర్ వారిని సెలక్ట్ చేశారు. క్యాడర్ వారిని తీసుకోవాలి అనుకొన్నప్పుడు బార్ నుండి ఒక ప్యానల్ సెలక్ట్ చేసుకోవాలి. మరి జడ్జి గార్ని ప్యానల్ పంపమని ఎందుకు అడిగారు. ప్యానల్ అప్రూవ్ అయిన తరువాత, మళ్లీ క్యాడర్ నుండి ఎందుకు సెలక్ట్ చేశారు. కర్నూలు జిల్లాలో ఎస్.సి.లపై చాలా దాడులు జరుగుతూ ఉంటాయి. వారు కేసు వేయడానికి జంకుతారు. ముందుకు వచ్చిన తరువాత కూడా వారి కేసు పరిష్కారమౌతుందో లేదో అనే భయం ఉంటుంది. ఎందుకంటే, వీరు ఆర్థికంగా, సామాజికంగా చాలా వెనుకబడి ఉంటారు. కాబట్టి బార్ నుండి తీసుకొంటే, ఒక వేళ వారి కేసు పరిష్కారం కాదనే నమ్మకం లేకపోతే, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌తో మాట్లాడి, ఇంకొకర్ని అప్పాయింట్ చెసుకొనే అవకాశం ఉంటుంది. కానీ క్యాడర్ నుండి తీసుకొంటే వారికి ఆ ఫెసిలిటీ ఉండదు. న్యాయం జరగకపోయినా, విధిలేని పరిస్థితిలో అలాగే ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ కేసులో మంత్రి గారు కూడా సెలక్ట్ చేశారు. తరువాత వెరిఫై చెస్తే, కేవలం ఆ క్యాండిడేట్ ఒక బి.సి. అనే కారణంతోనే తీసి వేశారన్న అనుమానం కూడా కలుగుతోంది. ప్రభుత్వం ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోస్తోంది. ఇప్పుడే బి.సి.లు గుర్తుకు వచ్చారా అని అంటోంది. మీరేమో బి.సి.లకు పెద్ద పీట వేస్తామని అన్నారు. మరి బి.సి.లను గౌరవించే పద్ధతి ఇదేనా? ఆయనకు ఏడు సంవత్సరాల అనుభవం కూడా ఉంది. ఇప్పటికైనా నిబంధన ప్రకారంగా ఆయన్ని తీసుకొనే ఉద్దేశ్యం ఉందా. తీసుకొంటే ఎప్పటిలోపు తీసుకొంటారో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ ఆర్. చంగారెడ్డి : అధ్యక్షా, క్యాడర్ పోస్టులో క్యాడర్ క్యాండిడేట్‌నే వేస్తారు. ఎక్కడైనా వేకెన్సీలు ఉంటే, ప్రక్కన ఉన్న క్యాడర్ పోస్టు వారిని ఇన్‌ఛార్జ్‌గా పెడతారు. స్పెషల్ కోర్టులో ఉండే వార్ని

కూడా ఈ విధంగా క్యాడర్ పోస్టులో వేయడం జరుగుతోంది. శ్రీమతి పద్మజ గారు చెప్పినది ఏ కోర్టులోనో నాకు ఇన్‌ఫర్మేషన్ లేదు. కానీ, గౌరవ సభ్యులు పద్మరాజుగారు చెప్పింది, ఆమె చెప్పింది ఒక టేనేమో నాకు అర్థం కాలేదు. అక్కడ, కర్నూల్‌లో క్యాడర్ పోస్టు పర్మనెంట్‌గానే వేయడం జరిగింది. మొదట్లో ఎ.డి.జె. డిస్ట్రిక్ట్ కోర్టుగా ఉండేది. దానిని ఇప్పుడు స్పెషల్ కోర్టు క్యాడర్ పోస్టుగా చేయడం జరిగింది.

శ్రీమతి మసాల పద్మజ : మరి ప్యానల్ ఎందుకు అప్రూవ్ చేశారు.

శ్రీ ఆర్. చంగారెడ్డి : ముందు ఎ.డి.జె. కోర్టుగా ఉండేది, కాబట్టి ప్యానల్‌కి పంపించారు. తరువాత అది క్యాడర్ పోస్టు అయింది కాబట్టి క్యాడర్.....

శ్రీమతి మసాల పద్మజ : రూల్స్ లో అన్ని క్లియర్‌గా ఉన్నాయి.

శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి రెడ్డి : సెక్షన్ 20 ప్రకారం దీన్ని ఓవర్ రూల్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని నేను చదివాను. సెక్షన్ 20 ప్రకారం గవర్నమెంట్ వారైతే డిస్ట్రిక్ట్ జడ్జీ రికమండ్ చేశారు. వారిని చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : ఈ కోర్టు ప్రత్యేకంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చేసిన యాక్ట్ క్రిందే వచ్చింది. కాబట్టి వారి నోటిఫికేషన్‌లో క్యాడర్ వారిని వేయాలని చెప్పడం వల్ల, ఆ క్యాడర్ పోస్టుతో ఫిలప్ చేయడం జరుగుతోంది. మన రాష్ట్రంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా 17 స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేశాము. ఇక్కడకు కేంద్ర మంత్రి వచ్చి మీటింగ్ పెట్టినప్పుడు, ఏ రాష్ట్రంలో చేయనటువంటి విధంగా మన ఆంధ్ర రాష్ట్రంలో ఎస్.సి. ఎస్.టి. యాక్ట్ అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రత్యేకంగా స్పెషల్ కోర్టులను చేస్తున్నారు. క్యాడర్ పోస్టులను ఫిలప్ చేస్తున్నారని అభినందించడం జరిగింది.

MR.CHAIRMAN: The Question is Section 15, Rule 4 of the SC Act empower the Government to call for panel from the District Judge which was given to the District Judge through the Government. Was it operating the Section or Rule they are asking. By passing how did you go to the cadre post. Issue is over.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, మీరు చెప్పింది వాస్తవం. డిస్ట్రిక్ట్ ప్యానల్‌లో ఏడు సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ ఉండి కలక్టర్‌గారు పంపిస్తే, అది ఎ.డి.జె. కోర్టులకు జనరల్‌గా వేస్తూ ఉంటాము. కానీ సోషల్ వెల్ఫేర్ వారు, ప్రత్యేకంగా దీనిని క్యాడర్ పోస్టుగా పెట్టడం వల్ల వారినే వేస్తున్నాము. For every Special Court the State Government shall by notification in the Official Gazettee specify a public prosecutor or appoint an Advocate who has been in practice as an Advocate for not less than 7 years as a Special Public Prosecutor for the purpose of conductings. ఇక్కడ స్పెషల్ నోటిఫికేషన్ ఇచ్చారు. కాబట్టి క్యాడర్ పోస్టు వారిని క్యాడర్ పోస్టులోనే వేయాలి అని.

MR. CHAIRMAN : According to Rule 4 what Padmaja and Venkat Rami Reddy asked under that Rule 4 and Section 4 Panel was called why that Panel was set aside.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : It was first ADJ COURT. That's why that Panel was called for.
ఎ.డి.జె. కోర్టులో ప్యానల్ తీసుకొన్నారు. అది క్యాడర్ పోస్టు. కాబట్టి, క్యాడర్ క్యాండిడేట్‌నే వేస్తు న్నారు.

శ్రీమతి మసాల పద్మజ : క్యాడర్ పోస్టు అయితే మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. ఇక్కడ సీనియర్, ఏడు సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్, ఎఫీషియెంట్ పర్సన్ ఉంటే why do you go for cadre post, who is not so much of senior. ఆల్‌రెడీ ప్యానల్ ప్రకారం సెలక్ట్ చేసు కొన్న తరువాత, ప్యానల్ అప్రూవ్ చేసిన తరువాత, మళ్లీ క్యాడర్ పోస్టకి వెళ్లడం ఏమిటి? అలా అడగ డం ఎందుకు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : ఇంతకు ముందు చెప్పాను. ఎ.డి.జె.గా ఉన్నప్పుడు ప్యానల్ తీసు కొన్నారు. తరువాత సోషల్ వెల్ఫేర్ వారు నోటిఫై చేసిన తరువాత అది క్యాడర్ పోస్టు క్యాడర్ పోస్టు క్యాండిడేట్స్‌నే ఫిలప్ చేయడం జరిగింది. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారి యాక్ట్ వారు ఇచ్చిన నోటి ఫికేషన్ ప్రకారమే చేయడం జరుగుతోంది.

శ్రీ చెరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ పి.పి.లను నియమించే సందర్భంలో, సీనియారిటి పద్ధతి ప్రకారం తీసుకొంటున్నారా? ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదు. అనుభవం లేని వారిని పి.పి.లుగా తీసుకొంటున్నారు. దీని విషయమై మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఎస్.సి. ఎస్.టి. లకు సంబందించిన అట్రాసిటీ కేసులు చాలా పెండింగ్ ఉంటున్నాయి. ఉదాహరణకు మా జిల్లాలో 739 కేసులు నమోదైతే, మూడు కేసుల్లో మాత్రమే శిక్ష పడింది. గత ప్రభుత్వం ప్రతి జిల్లాలో న్యాయ స్థానం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఎన్ని జిల్లాల్లో ఏర్పాటు చేశారు. మిగతా జిల్లాల్లో ఎప్పటి వరకు ఏర్పాటు చేస్తారు. సంచార న్యాయస్థానాలు పనిచేస్తున్నాయా? పనిచేస్తుంటే ఎన్ని కేసులు నమోదయ్యాయి. ఎన్ని కేసుల్లో శిక్షలు పడ్డాయో చెప్పాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, ఈ స్పెషల్ కోర్టుల్లో ఎస్.సి., ఎస్.టి. ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ యాక్ట్ క్రింద 17 కోర్టులు పెట్టడం జరిగింది. అవి చెప్పమంటే చదువుతాను.

10.50

17 Special Courts were set up under Prevention of Atrcocities Act on S.Cs and S.Ts , They are located at Tirupathi in Chittoor District. Secunderabad, Nellore, Mahboobnagar, Prkasam, Kurnool, Medak atSangareddy, Cuddapah, Karimnagar, Krishna, Nizambad Anantapur, Khammam, Warangal, Nalgonda E.G.Dist, Vizianagaram, Visakhapatnam. , West Godavari, Ranga Reddy,

Srikakulam and Ddilabad Districts. The pendency during 2006 was 4,055 cases. The disposal was 1451 cases. Percentage of convictions -15.44%, Acquittal – 84.56 %,, In 2007, the pendency was 3956 and the disposal was 1514, convictions 115 and acquittal was 1260. The rate of convictions upto November, 2007 – 83%, Rate of acquittal upto November, 2007 91.70%. అందుకు కారణాలు, ఉన్న నాల్గింటిలో నలుగురు తమకు అనుకూలంగా ఉందని బయట కాంప్రమైజ్ అవుతున్నారు. Out of court compromises by the affecting parties కోర్టులో కేసులు పెడితే అక్కడ తాత్సారం జరుగుతుంది కాబట్టి ఈ విధంగా జరగడాన్ని గమనించాలి. Witnesses turning hostile in the absence of independent witnesses, to corroborate the version of the complainant

(interruptions)

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారు నోటిఫై చేశారా? వారు చెబుతున్న దానిలో నాకు అనుమానంగా కనపడుతున్నది.

(Mr. Razvi rose to speak)

MR.CHAIRMAN : I am not allowing you . You are not there. Why do you putthe question Mr.Razvi?

(Sri C.Sitaramulu rose to speak)

MR. CHAIRMAN : I will come to you

శ్రీ ఆర్. చెంగారెడ్డి : సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు నోటిఫై చేశారు. ఈ విషయానిన ముందే చెప్పడం జరిగింది. మేం వాళ్లను ఓవర్‌టేక్ చేయడం వాళ్లు మమ్మల్ని ఓవర్ టేక్ చేయడం విషయాలకు సంబంధించి మేము వారికి క్లియర్‌గా చెప్పడం జరిగింది. జీవో కూడా ఇష్యూ చేయడం జరిగింది. ఎస్‌సి, ఎస్‌టి బిసి అంటూ ఉండటంతో, జీవో ఇష్యూ చేయడం ద్వారా క్యాటగారికల్‌గా చేయడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్: మంత్రి గారూ, You call the member and clarify whether the Social Welfare Department is superior or Section 12. Please clarify it later.

## AUCTION OF COLLECTIONS AT DARGHAS

Q.NO. 95 (1210)
Sri Syed Altaf Hyder Razvi,

Will the Minister for Energy, Minorities Welfare, be pleased to state:

(a) Whether it is a fact that A.P.State Wakf Board is having 5 big Wakf institutions of Dargah Hazrath Jahangirpeeran, Mahboobnagar Disgtrict, Dargah Hazrath Yaqub Shaheeb, Warangal District, Dargah Hazrath Saadullah Hussai9ni, Nizamabad District, Dargah Hazrath Jan Pak Shaheeb, Nalgonda, and Dargah Hazrath Kareemullah Shah Quadri, Nellore;

(b) Whether it is also a fact that the Wakf Board is con,ducting open auction of the collections at the above Dargahs;

(C) If so, the terms and conditions of the agreements;

(d) The details of Dargah-wise and year-wise auctioned amount collected and due if any by the defaulters from the last I3 years and the reasons thereof; and

(e) The action taken by the Wakf Board against the defaulters.

MINISTER FOR ENERGY, MINORITIES WELFARE (SRI MOHD.ALI SHABBIR)

(a) Yes.
(b) Yes Sir
(c) **CONDITIONS FOR AUCTION OF OFFERINGS IN RESPECTIVE OF BIG DARGAHS**.

1..The open auction for right to collection of the offerings in the Hundies of the Institution would be conducted at the premises of the A.P.State Wakf Board, Haj House, public Garden Road, Nampally , Hyderabad, the Chief Executive Officer Wakf Board in the presence and supervision of the Officer, Wakf Board in the presence and supervision of the Hon'ble Chairperson, any one of the Member of Finance Committee and a representative of the Government of Andhra Pradesh.

2..Every bidder shall submit the residential proof certificate and a copy of ration card together with (3) passport size latest photographs.

3. The Bidder shall deposit the Earnest Money Deposit (EMD) of Rs. 3,00,000/- in case of bid institutions and Rs. 25,000/- in respect of small institutions such as Dargah Hzt. Baba Sharfuddin Rh., in the treasury of the Wakf Board on or before the date of auction.

4..The initial shall be the amount that was knocked down in the previous year as the highest bid amount.

5. The auction would be provisionally concluded by accepting the highest bid and knocked down by announcing thrice.

6. The E.M.D. of the highest bidder in whose favour the auction is knocked down will be kept in deposit in suspense account and would be utilized for adjustment whenever required.

7 .Immediately after conclusion of the bid the successful bidder shall remit the amount in the Board's treasury as follows:

a)20% of the total auction amount in cash or in shape of D.D. on the same day i.e., in the day of auction itself.

b) 20% of the total auction amount in cash or in shape of D.D. within (7) days from the date of auction, then only the proceedings to collect the offerings items will be issued to the contractor.

c) 60% of the total auction amount in cash or in shape of D.D. within (120) days from the date of auction, excluding the E.M.D. amount, failing which the contract shall stand cancelled and the fight to of the contractor to collect the offerings in the Hindi shall be rescinded and the Wakf Board shall take control of the Hindi land auction items by giving one weeks advance notice to the contractor.

d) 1% of the bid amount towards auction expenses shall be borne by the highest bidder and the said amount shall be deposited in cash or in shape of D.D. on the day of auction.

8. If the contractor fails to remit the balance of auction amount i.e., 60% within (120) days, the next highest bidder of auction will be called and the offerings will be re-allotted to him for the realization of the outstanding due of auction amount for the remaining period of contract for the said year.

9.Whoever intends to participate in the auction shall furnish bank guarantee and in case if the bidders could not furnish the bank guarantee he shall furnish ;personal security an collateral solvent third party security for whatever amount outstanding due after the payment of 40% initial deposit of auction amount.

10. He should also give an undertaking on the following terms;

a. That in case if the bidder commits default of payment of the auction amount the Board shall the right to put the items to re-auction and the bidder shall be liable to make good if there are any differences in the auction amount, if in case he/they fail to clear off outstanding dues within the stipulated time as prescribed from time to time.

b. That the bidder shall not approach any court of law for any relief in case if action is to be initiated for the recovery of defaulted amount and any irregularities committed by the contractor during the contract period

11. The successful bidder should execute an agreement with the Chief Executive Officer, Wakf Board immediately after the auction is concluded.

12. If the successful bidder fails to remit the bid amount as mentioned above or commits default in any manner whatever amounts deposited by him shall be forfeited and he sill not have any right what so ever to claim the amount remitted / deposited by him in respect of this auction. Further the auctioned items would be taken under the direct Management of the A.P. State Wakf Board, and the Hundi amount would directly collected by the Officer deputed by the Wakf Board. Then rights of the default bidder would be forfeited.

13. The defaulter contractor of the previous auction or the present auction shall not be allowed to participate in future auctions conducted by the Wakf Board, since he will be debarred from participating in the auction permanently.

14. If the successful bidder fails to remit the amount within the stipulated time, the Wakf Board reserves the right to re-notify the auction or to conclude shall be liable to pay any loss or shortage that may officer due to re-auction.

15. The conclusion of the bid/auction is entirely at the discretion of the CEO/Chairman, Wakf VBoarfd which cannot be challenged by the contractor under any circumstances.

16. The Wakf Board shall not be responsible for the losses/gains whatsoever, caused to the bidder/contractor during the ,period of contract by any reason. The auction amount will not be reduced or waived in any manner.

17. If the Wakf Board, feels that the highest bid amount is not satisfactory, it reserves the right to cancel the auction.

18. The Wakf Board also reserves the right to alter, change the date, time and place of the bidding.

19. The Wakf Board also reserves the right to cancel/postpone the auction without assigning any reasons thereof.

20. All the participants in the bidding shall observe strict discipline at the time of bidding.

21. The participants shall obey the instructions, if any given by the CEO., Wakf Board lat the time of bidding.

22. The participants in the auction shall give an undertaking in writing that he/she has read and understood the condition/rules of auction and abide by the same.

23. Any person found violating the rules or creating any disturbance or un-congenial environment at the time of auction will be debarred from taking part in the auction.

24. The contractor shall follow the instructions issued to him from time to time.

25. The contractor should co-operate with the officials of the Board deputed by this office from time to time land shall follow the instructions of Wakf Board issued from time to time.

26. The contractor should not create any uncongenial atmosphere at the Dargah Shareef/Wakf Instutions.

27. The contractor should not create any inconvenience or Hundies for the Zaireens at the Dargah Shareef / Wakf Institution.

28. The contractor or his agents or his employees shall not act in any way which is against the interest of the Wakf Institution or which is derogatory to the sanctum sanctorum of the Wakf Institution.

29. Legal action would be initiated against those who violate the above conditions.

30.For settlement of any disputes arising out of contract, they shall be referred to A.P.Wakf Tribunal, High Court of A.P. Hyderabad.

d) Statement enclosed. (అనుబంధము)

e) Notices were issued to remit the amount . Criminal case will be booked if the amount is not remitted.

SRI SYED ALTAF HYDER RAZVi: Out of the 5 big Wakf Institjtions of Dargah Hazrath Jahangirpeeran, Mahboobnagar District, auction should take place for collection of amounts. The figures were given by the Minister 2004-05, 2005-06, 2006-07 for the three years, Here the auction amounts instead of going up, the amounts were going down. We are seeing the reverse trend in the auction amounts. In the Dargah Hazrath Saadullah Hussaini, Nizamabad District in 2004-05 Rs.61,42,500/- was the action amount, but the amount collected is Rs.42,500/-, less than the amount auctioned. There is a balance of Rs.95,000/ which is shown in the statement. Next year 2005-06 it has been given to the same contractor who was having some previous balance of Rs.95,000/-. Again, in 2005-06 In 2006-07, there is a balance of Rs.1 lakh prevailing with the same contractor. In 2006-07, there was no auction taken place. May I know why the auction has not taken place? Why the amount was not recovered? What is the reason to keep it under the management? say that it is under the direct management. Another most important thing is that notices were given to Hazrath Yakoob Shariff Darga in Warangal.. A notice was issued to them on 14-1-2008to play for the balance amount ofRs.13,52,950/- The name of the contractor is Mr.Bishapathi. The contractor is still having the balance to be paid towards the Darga under the Wakf and no amount has been recovered as yet. The current year figures are not given here.

Under Wakh Act, , the amount collected from a particular Darga, has to be spent for the development of that Darga. Instead, the amounts are being spent for x,y,z for the car, for the maintenance of the fuel, 7% amount has to be collected from the Darga, instead 32% has been collected. May I know why the figures are not given correctly?

ఉ.11.00

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, జాన్ పహాడ్ దర్గా, నల్గొండ జిల్లాలో వుంది. సంవత్సరానికి దాదాపు రు.30 లక్షల ఆదాయం వస్తుంది. కాని అక్కడ యాత్రికులకు సౌకర్యాలు కల్పించడానికి ఆ నిధులను వినియోగించడం లేదు.

శ్రీ మహ్మద్ అలి షబ్బీర్ : అధ్యక్షా, నేను ఇప్పుడే చెప్పినాను, నేను కూడా ఒప్పుకుంటున్నాను. గతములో అక్కడ వసూలైన డబ్బులు, అక్కడ ఎక్కువ ఖర్చు పెట్టకుండా, హైదరాబాదుకు తీసుకు వచ్చే ఆనవాయితీ ఉండేది. దానిని నేను రెవ్యూ చేసిన తరువాత. మొన్ననే ఒక హానరబుల్ హైకోర్టు జడ్జి గారు స్వయంగా దర్గా దగ్గరకు వెళ్లిన తరువాత నిజామాబాద్‌లో అక్కడ ఫెసిలిటీస్ లేదని పర్సనల్‌గా గవర్నర్‌గారి దగ్గర ఒక మీటింగ్‌లో కలిసినప్పుడు చెప్పినప్పుడు. నేను తక్షణమే రెవ్యూ తీసుకొన్న తరువాత ఈ విషయాలు వాస్తవాలు తెలిసినాయి. మరి డబ్బులు అక్కడనుంచి లక్షల రూపాయలు వచ్చిన తరువాత. అక్కడ యాత్రికులకు, వాళ్లకు ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయకుండా, ఇక్కడకు డబ్బులు తీసుకురావడం మంచిది కాదు.

కాబట్టి అక్కడ maximum అంటే, కనీసం above 50 percent గాని 70 నుండి 75 పర్సెంట్ వరకు గాని, పర్సెంటేజ్ ఫిక్స్ చేయలేదుగాని చూస్తాం. ఎంతవరకు అయితే మ్యాగ్జిమంమ్‌గా అక్కడ అక్కడికి వచ్చిన వాళ్లకు షెడ్స్‌గాని, నమాజ్ కొరకు గాని, త్రాగేనీరు విషయంలో గాని, స్నానాలకు గాని, బాత్‌రూమ్స్‌గాని, అలాంటి మినిమమ్ ఫెసిలిటీస్ అన్నీ కూడా ప్రొవైడ్ చేయడానికి డెసిషన్ తీసుకున్నాం.

Q. No. 93 (1193), 97 (839), 98 (971), 99 (985) and 100 (1200).

MR. CHAIRMAN : Remaining questions are postponed. Now, the House is adjourned for Tea-Break for 10 minutes. When the House reassembles, we will have a reply by the Chief Minister.

( The House then adjourned at 11-05 AM for Tea-Break for 10 minutes)

ఉ. 11.10

టీ విరామానంతరం శాసన మండలి తిరిగి 11.15 నిమిషాలకు సమావేశమైంది.

(మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

**సభా కార్యక్రమము**

**టి.ఆర్.ఎస్. నాయకులు శ్రీ కె. చంద్రశేఖరరావు చేసిన వ్యాఖ్యల గురించి**

(గౌరవ తెలుగు దేశం ప్రతిపక్ష సభ్యులు ,కాంగ్రెసు మరియు ఇతర సభ్యులు అందరూ తమ తమ స్థానాలలో నిలబడి పేపర్లో వచ్చిన టిఆర్ ఎస్ పార్టీ లీడరు శ్రీ కె. చంద్ర శేఖరు గారు చేసిన వాఖ్యలకు స్పందించి, తమ అభ్యంతరం తెలిపారు.)

శ్రీ బి. చంగ్రాయుడు : అధ్యక్షా, మేం తమకు ఒక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. తెలుగు భాషలో టిఆర్ఎస్ పార్టీ లీడరు సభను, శాసన మండలి సభ్యులను కించపరుస్తూ మాట్లాడారు. ఆ విషయం న్యూస్ పేపర్స్‌లో వచ్చింది. ఇది చాలా ఇంపార్టెంటు అండ్ సీరియస్ ఇష్యూ. వారు గతంలో కూడా శాసన సభ్యులకు సంబంధించి చవటలు అదీ అంటూ ప్రజా ప్రతినిధులను గురించి ఇష్టం వచ్చినట్లుగా అన్నారు. రాయల సీమలో కూడా మేము మామూలుగా మాట్లాడుకునే భాషనే మాట్లాతాం తప్ప, సంస్కార హీనంగా మాట్లాడము. మేం సంస్కార వంతమైన మాటలనే మాట్లాడతాం .

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, సభను కూడా కించపరుస్తూ, టిఆర్ఎస్ లీడరు ఆ విధంగా మాట్లాడ టాన్ని మేం వ్యతిరేకిస్తున్నాము. వారు గతంలో కూడా చవటలు అదీ అంటూ ప్రజా ప్రతినిధులను ఇష్టం రీతిలో, తెలంగాణా భాషలో మాట్లాడారు. అంతేకాదు, ఇష్టం వచ్చినట్లు మ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అంటూ చాలా కించపరచారు కూడా . ఇది చాలా సీరియస్ ఇష్యూ అండీ. ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పుడు 23 సంవత్సరాల తర్వాత పెద్దల సభ వచ్చింది. వారు ఈ విధంగా, ఈ రకమైన కామెంట్సు, ఈ రకమైన భాష ఈ విధంగా మాట్లాడటం ఎంతవరకు సబబు? ఇది తెలుగు సంస్కృతికి, ఆంధ్రుల సంస్కృతికి, తెలంగాణా సంస్కృతికి ఆంధ్ర సంస్కృతికి ఏవిధంగా మంచిది? ఇది ఇంపార్టెంట్ ఇష్యూ అధ్యక్షా. వారు హద్దూ పద్దూ లేకుండా మాట్లాడుతున్నారు.

DR. R. SRINIVAS : Sir, we may not get provoked, but the public may get provoked. It leads to violence. The statements are very atrocious. ఏది ఏమైనా ఈ విధంగా మాట్లాడటానికి సంబంధించి ప్రూవ్ కావలసిన అవసరం ఉంది.

SRI T SRINIVASULU: Sir, the comments are not in good taste. People may get provoked. Then it will be much worse. It may lead to violence. Our request is that the Chair should take some action on this.

శ్రీ జి. తిప్పే స్వామి : అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ . వారు ఆ విధంగా మాట్లాడటం సరైంది కాదు. దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. లేనట్లైతే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెంగా మారుతుంది.

MR. CHAIRMAN: I have taken cognizance of the feelings of the House. First, let me examine it and after that I will inform my decision to the House.

**సభా సమక్షంలో ఉంచిన పత్రము**

A copy of the 7th Annual Report of the Andhra Pradesh Southern Power Distribution Company Ltd., for the year 2006-2007, in compliance with Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

## గవర్నరు ప్రసంగంపై చర్చ
## ముఖ్యమంత్రి సమాధానం (కొనసాగింపు)

శ్రీ డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే కార్యక్రమంలో భాగంగానే నిన్న కొన్ని విషయాలు ప్రస్తావించడం జరిగింది. రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి సూచికలు ఎలా ముందుకు పోతున్నాయో చెప్పడం జరిగింది.

ప్రగతి పథంలో మనం పయనిస్తున్న విషయాన్ని విశదంగా చెప్పడం జరిగింది. అధ్యక్షా, వెల్ఫేర్ గురించి నిన్న మాట్లాడుతూ షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులు, బిసి లకు, మైనారటీ లకు అందరికి సంబంధించిన ట్యూషన్ ఫీజు రీ ఎంబర్స్ మెంటు లేక, స్కాలర్‌షిప్స్ ఎస్‌సి, ఎస్‌టిలం కు ఇవ్వకుండా ఉండే పద్ధతి ఉంటే, అలాంటి వారు ఎంత మంది ఎలిజిబిలిటీ కలిగి ఉన్నారో అంత మందికీ ఇవ్వడమే కాకుండా, ఎన్ని అప్లికేషన్సు వచ్చాయో చూసి అందులో 50 లెక 60 శాతం అభ్యర్థులకు ఇచ్చే పద్ధతి ఇప్పుడు ఉంది. అలా కాకుండా స్కాలర్‌షిప్స్ అందరికీ ఇచ్చేందుకు కూడా మా ప్రభుత్వం చర్యలు తీసుకు వచ్చాము. ప్రతి వారికీ ఉపకారవేతనాలు ఇవ్వడం జరిగింది. వారికే కాకుండా అన్ని వర్గాల వారికీ సమానంగా ఇవ్వడానికి ఏర్పాటు చేయడం జరిగింది.

ఉ.11.20

అంతేకాక స్కాలర్‌షిప్పు క్వాంటం కూడా షెడ్యూల్డు కులాలకు సమానంగా ఇచ్చే ఏర్పాటు చేశాం. ఫీజు రీఎంబర్స్‌మెంటు కూడా ఈ సంవత్సరం బడ్జెటులో, అదికూడ ప్రొవైడ్ చేస్తున్నాం. హాస్టల్‌కు సంబంధించి ఇంతకు ముందు వున్న ప్రభుత్వాలు అధికారంలో వుండగా, హాస్టళ్లకు సంబంధించిన మెస్ చార్జిలు ఎపుడో 1999వ సంవత్సరములో పెంచివుంటే మళ్లీ 2004వ సంవత్సరం వరకు వారు ఎపుడు పెంచలేదు. 2005వ సంవత్సరములో ఒక సారి పెంచాం. మళ్లీ ఈ సంవత్సరం పెంచుతున్నాం. ఆ పెంపు 2005లో 25 శాతం, ఈ సంవత్సరం మళ్లీ 30 నుంచి 40 శాతం పెంచే ఏర్పాటు చేస్తున్నాం. ఇంతకు ముందు ఎపుడు కూడా ఇంత పెరుగుదల రాలేదు. పిల్లలకు బట్టలు ఇచ్చే విషయంలో కూడా ఇంతకు ముందు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇచ్చే వాళ్లు. ఇప్పటి నుండి సంవత్సరానికి నాలుగు జతల బట్టలు ఇస్తున్నాం . అట్లాగే పిల్లలకు సంబంధించిన టాయ్‌లెట్స్‌కు సంబంధించిన కాస్‌మెటిక్స్ (మెస్ చార్జిలు), I am so sorry. So, cosmetics పెంచాం . దుప్పట్లు ఇంతకు ముందు రెండు సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే వాళ్లు ఇప్పుడు ప్రతి సంవత్సరము ఇస్తూ ఇంటికి వెళ్లెటపుడు తీసుకుని వెళ్లి ఇంటిలోనే పెట్టేరమ్మని చె బుతున్నాం . ఆ విధంగా ఈ హాస్టల్‌లకు సంబందించిన సంపూర్ణమైన అభివృద్ధి చేయాలి. ఎక్కడెక్కడైతే చేసే కార్యక్రమము కూడా మళ్లీ హాస్టల్‌ల రూపురేఖలు కూడా మార్చేయాలని కూడా అనుకుంటున్నాం . ఈ సంవత్సరం ఇంతకు ముందు సంవత్సరము బడ్జెటుతో కలిసి Backward Classes Welfareకు మేము అధికారంలోకి వచ్చిన సంవత్సరం 238 కోట్ల బడ్జెట్ అయితే, రెండవ సంవత్సరం 289 కోట్లు చేశాం . మూడవ సంవత్సరంలో 430 కోట్ల రూపాయలు చేశాం . మొదటి మూడు సంవత్సరాలలో పెద్దగా పెరగలేదు. కాని ఈ రెండు సంవత్సరాలలో అయితే గత నడుస్తున్న సంవత్సరం, వచ్చే సంవత్సరము 2007-08వ సంవత్సరానికి 562కోట్లు, వచ్చే సంవత్సరానికి 896కోట్ల రూపాయలు. షెడ్యూల్డు కులాల సంక్షేమము విషయానికి వస్తే 2004-05వ సంవత్సరములో 861

కోట్ల రూపాయలు వుంటే, తర్వాత సంవత్సరం 1020 కోట్లు, తర్వాత సంవత్సరము 1553 కోట్లు, ఈ సంవత్సరం 1519 కోట్లు, వచ్చే సంవత్సరం 2,251కోట్లు. గిరిజన సంక్షేమానికి, మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం 545 కోట్లయితే, రెండవ సంవత్సరం 635 కోట్లు, మూడవ సంవత్సరం 656 కోట్లు, నడుస్తున్న సంవత్సరం 719 కోట్లు అయితే, వచ్చే సంవత్సరం 894 కోట్ల రూపాయలు. మైనారిటీస్ విషయంనకు వచ్చినట్లయితే, మేము అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరం 36 కోట్ల రూపాయలు అయితే, రెండవ సంవత్సరం 46 కోట్ల రూపాయలయితే, మూడవ సంవత్సరం 66 కోట్లయితే, నడుస్తున్న సంవత్సరం 120 కోట్లు, వచ్చే సంవత్సరం 177 కోట్ల రూపాయలు. మైనారిటి వెల్ఫేర్‌కు సంబందించిన స్కాలర్‌షిప్పుల విషయానికి వస్తే, మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం కేవలం నాలుగు కోట్ల రూపాయలు వున్నాయి. రెండవ సంవత్సరం దాన్ని పది కోట్ల రూపాయలకు చెయగలిగాం, మూడవ సంవత్సరం ముప్పై కోట్ల రూపాయలకు పెంచగలిగాం . నడుస్తున్న సంవత్సరం తొంభై కోట్ల రూపాయలకు చేయగలిగాం . వచ్చే సంవత్సరం 125 కొట్ల రూపాయల స్కాలర్‌షిప్పులు ప్రతి ఒక్క మైనారిటీకి, అర్హత వున్న మైనారిటి విద్యార్థిని, విద్యార్థికి స్కాలర్‌షిప్పులు షెడ్యూల్డు కులాల వారితో సమానంగా, షెడ్యూల్డు తెగల వారితో సమానంగా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం . అట్లాగే అన్ని వర్గాలకు సంబందించి చేనేత కార్మికులకైతేనేమి, చేనేత కార్మికులకు సంబందించిన బడ్జెటు మేము అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరం కేవలం 30, 40 కోట్ల రూపాయలు వుంటే ఇవాళ 170 కోట్లు అయింది. వారికి సంబంధించి క్రొత్తగా ఆప్కో సంబంధించిన వ్యాపారాన్ని పెంచగలిగాం . వారికి సంబంధించిన పెన్షన్ గూడా అందరికి అయితే మామూలుగా 65 సంవత్సరాలకు వృద్ధాప్య పెన్షన్ వస్తే, వీరికేమో 55 సంవత్సరాలకే వృద్ధాప్యపెన్షన్ ఏర్పాటు చేస్తున్నాం . ఎందుకంటే వారి యొక్క జీవన స్థితిగతులు అట్లా వుంటాయి. ఎపుడు ఒకే చోట కూర్చొని పనిచేయాల్సి వస్తుంది. బయటికి తిరగకుండా, లేయకుండా చేయాల్సిన పని కాబట్టి తొందరగా వృ ద్ధాప్యం వస్తుంది. ఆప్కో కు సంబందించిన వ్యాపారాన్ని బాగా పెంచగల్గినాం . మేము అధికారం లోకి వచ్చిన సంవత్సరంలో చిలువ నూలుపైన కేంద్ర ప్రభుత్వం ద్వారా పన్ను తగ్గిస్తే ఈ సంవత్సరం నుంచి వారు కొంటున్న నూలు పైన మళ్లీ పది శాతం సబ్సిడి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం . ఇంతకు ముందు ఎపుడు ఏ ప్రభుత్వాలు కూడా ఆలోచన చేసి వుండలేదు. అట్లాగే, గీతా కార్మికులకు సంబందించి, షెపర్డ్స్, గొర్రెల కాపర్లకు సంబంధించి, ఇంతకు ముందు ఇన్సూరెన్సు చేయాలనే ఆలోచన ఎప్పుడు కూడా చేయలేదు. ఏ ప్రభుత్వం కూడా. ఇవాళ గొర్రెల కాపర్లకు సంబందించి వాళ్ల గొర్రెలకనినంటికి ఇన్సూరెన్సు చేయించాము. ఆ ఇన్సూరెన్సులో కూడా సగం డబ్బు గవర్నమెంటు భరిస్తుంది. గొర్రె చనిపోతే వచ్చేది ఇవాళైతే వెయ్యి రూపాయలుంది. దాన్ని రెండు వేల రూపాయలకు లిమిట్ ఎక్స్‌టెండ్ చేయాలంటే ఆ మేరకు మళ్లీ ఇన్సూరెన్సు కూడా ఎక్కువ కట్టాలి. దానికి కూడా ఇన్సూరెన్సు వాళ్లతో ఒప్పుకున్నాం . అట్లాగే ప్రతి చేతి పని వృత్తి వారలకు సంబందించిన ప్రతి మేళ్లు, the most backward classes అనే వాళ్లకు ప్రత్యేకమైన కార్పొరేషన్లు, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, దర్జి, వడ్డెర ఇటువంటి వారికి ప్రత్యేకమైన కార్పొరేషనులు, వెనుకబడిన కులాలకు సంబందించి ఏ కొంచెం కూడా తక్కువ లేని విధంగా వాళ్లకు మేలు చేసే ఏర్పాటుతో పాటు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల తరగతులకు సంబందించి ఇంతకు ముందు బడ్జెటు ప్రొవిజన్‌లో ఎప్పుడు కూడా వాళ్లకు కావల్సినంత, ఇవ్వవల్సినంత షెడ్యూల్డు కులాల సబ్ ప్లాన్ ప్రకారం, షెడ్యూల్డు తెగల సబ్ ప్లాన్ ప్రకారం ఇంతకు ముందు ఇచ్చే పరిస్థితి లేకుండా వుంటే ఈ సంవత్సరం వీళ్లకు సంబందించిన బడ్జెటు ప్రొవిజన్

షెడ్యూల్డు కులాలకు 17.3 శాతం పెట్టాం . పదహారున్నర శాతం పెట్టాల్సివస్తే, ఇంకా .8 శాతం ఇంకా ఎక్కువగా పెట్టడం జరిగింది. అట్లాగే షెడ్యూల్డు తెగలకు సంబంధించి ఆరు శాతం పెట్టాల్సివస్తే, 7.1 శాతం పెట్టడం జరిగింది. This is the highest budget allocation for Scheduled Castes and Scheduled Tribes earmarked in the budget.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : కాని బి.సి.లకు సంబంధించి బడ్జెట్‌లో ఈ ప్రాతిపదన లేదు కదా .

డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి : వస్తుంది. నేను నిన్ననే చెప్పానుకదయ్యా. Backward Classes Departmentకు సంబందించిన బడ్జెటు గురించి మాట్లాడొద్దండి. డిపార్టుమెంటు అయితే కేవలం స్కూలు పిల్లలకు సంబందించిగాని, హాస్టల్లకు సంబందించిగాని, స్కాలర్‌షిప్పులకు వీటి గురించే మాట్లాడుతుంటాం . కాని అన్నిట్లలోనూ బి.సి.లు వుండొచ్చు. ఉదాహరణకు బి.సి.లకు సంబందించి సెల్ఫ్ ద్వారా అంటే ఈ డ్వాక్రా సంఘాల ద్వారా, వీళ్లు వీటికి సంబందించిన లబ్ధిదారులకు ఒక్కో సంవత్సరం ఇచ్చిన డబ్బు కోట్ల రూపాయల్లో అయితే 2005-06వ సంవత్సరంలో సెల్ఫ్‌హెల్ప్ ద్వారా బి.సి. మహిళలకు ఇచ్చిన డబ్బు 1,98,750 మందికి 318 కోట్ల రూపాయలు, పావల వడ్డీ గురించి నేను మాట్లాడుతున్నాను. అట్లాగే 2006-07 వసంవత్సరంలో 2,27,000 మందికి 454కోట్లు. 2007-08లో 2,64,583 మందికి 635 కోట్లు. మొత్తం ఈ మూడు సంవత్సరాలను లెక్కలోకి తీసుకుంటే 6,90,333 మందికి 1407 కోట్లు. ఏ ఒక్క చోట గూడా తక్కువ మేము చేశాం అని చెప్పి అనిపించనీయకుండా ప్రత్యేకంగా రాజీవ్ అభ్యుదయ యోజనలో పట్టణాలకు సంబందించినంతవరకు గవర్నమెంటు అలకేషన్ పదహేడున్నర కోట్ల రూపాయలు అయితే బ్యాంకు లోను 61,25,00,000/- రూపాయలైతే మొత్తం 78,75,00,000/- రూపాయలైతే పట్టణాలకు సంబందించిన వాళ్లకు ఇంతకు ముందు నేను చెప్పిన ఈ గ్రామాలకు సంబందించిన 1407 కోట్లు రూపాయలుగాకుండా మళ్లీ పట్టణాలకు సంబందించి మరో 78 కోట్ల రూపాయలు, 32,771 మంది లబ్ధిదారులకు మేలు జరిగింది. ఈవిధంగా ఏ ఒక్క వర్గాన్ని కూడా తక్కువ చెయకుండా ఎవరికి ఏ విధమైన అవసరముందో ఆ విధంగా అవసరాలు తీర్చే ప్రయత్నాలు చెస్తున్నాం .

ఉ. 11.30

ఇంతకు ముందు నేను చెప్పిన గ్రామాలకు సంబంధించిన రూ.1407 కోట్లు కాకుండా పట్టణా లకు సంబంధించి మరో రూ. 78 కోట్లు, 32,771 మంది లబ్ధిదారులకు మేలు జరిగింది. ఈ విధంగా ఏ ఒక్క వర్గాన్నీ తక్కువ చేయకుండా ఎవరికి ఏ అవసరం ఉందో దానిని తీర్చే ప్రయత్నం చేస్తున్నాం. The Government has to be very compassionate. ప్రతి వొక్క పేద వర్గానికి సంబంధించి ఏ అవసరం ఉన్నా దానిని తప్పనిసరిగా తీర్చే ప్రయత్నం చేయాలి. ఆ విధంగా మేము పనులు చేస్తున్నాం కాబట్టి, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు చివరి సంవత్సరంలో వట్టి పెన్షన్ల విషయానికి వస్తే బడ్జెట్ కేటాయింపు గురించి, 18,97,014 మందికి రూ.75, 50 చొప్పున పెన్షన్లు ఇస్తే, దానికి అయిన ఖర్చు రూ.137 కోట్లు. ఈవేళ 47,89,934 మందికి పెన్షన్లు ఇస్తూ వుంటే, బడ్జె ట్‌లో దాని ఖర్చు రూ. 890 కోట్లు. వచ్చే సంవత్సరం మరో 15 లక్షల మందికి పెన్షన్లు ఇస్తే వచ్చే సంవ త్సరం బడ్జెటు రూ. 13 వందల కోట్లు.

ఇక ఇందిరా ఆమ్‌ఆద్మీ బీమా యోజన అని అనుకుంటున్నాం. దీనికి సంబంధించి రూ.38 కోట్లు కేంద్ర ప్రభుత్వం, మరో రూ. 38 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో రైతులు కాని రైతు కూలీలకు వారు ఏదైనా ప్రమాదంలో చనిపోతే రూ. 70 వేలు, మామూలుగా చనిపోతే రూ.30 వేలు బీమా వచ్చేటట్లు, వారి పిల్లలకు 9,10,11,12 నాలుగు సంవత్సరాలలో 4 తరగతులకు సంవత్సరానికి రూ.1200 ఇన్సెంటివ్‌గా వచ్చేటట్లు, ఇది ఏప్రిల్ నుంచి అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం. బి.సి.ల గురించి ప్రత్యేకంగా నేను మనవి చేసేది, పెన్షన్సులో గాని, హౌసింగ్‌లో గాని, రేపు ఇవ్వబోయే కిలో రూ.2 బియ్యంలో గాని, రైతాంగానికి ఇస్తున్న ఉచిత కరెంటు విషయంలో గాని, ఆరోగ్యశ్రీలో గాని ప్రతి డిపార్టుమెంటల్ యాక్టివిటీలో చాలా పెద్ద ఎత్తున బి.సి.లు వారికి ఉన్న జనాభా నిష్పత్తి కంటే కూడ ఎక్కువ పోతోంది. దీనిలో ఏ మాత్రం తేడా ఉండదు. బి.సి.ల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్న విషయం మనవి చేస్తున్నాను. ఆరోగ్యానికి సంబంధించి చాలా ఇనీషియేటివ్ తీసు కున్నాం. 108, 104, ఆరోగ్యశ్రీ విషయాలు.

అట్లాగే విద్యకు సంబంధించి ఎన్ని కొత్త కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాం? ప్రతి బడ్జెటులో అయితే 3 కొత్త యూనివర్సిటీలను ఏర్పాటు చేద్దామని ప్రపోజల్ ఇచ్చాం. ఇంకా ఎక్కువ జిల్లాల నుంచి కొత్త యూనివర్సిటీలు ఏర్పాటు చేయమని డిమాండు ఉంది. మా ఉద్దేశ్యం ప్రతి జిల్లాలో కనీసం ఒక్క యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కాలేజి లేదు. ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఇవ్వండి.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఏ విధంగా ఇవ్వాలనేది అది పాలసీ డెసి షన్ మళ్లీ. I will come to that. ఎడ్యుకేషనులో మనం ఎంత ఎక్కువగా ఇనీషియేటివ్ తీసుకుంటే అంత మంచిదన్న విషయంలో నాకు తేడా అభిప్రాయం లేదు. ఎందుకంటే మన దేశానికి సంబంధించి అత్యంత గొప్ప వనరు మానవ వనరులు. ఈ మానవ వనరులకు సరైన ట్రైనింగ్ ఇప్పించుకుని వారిని బాగా ప్రొడక్టివ్‌గా తయారు చేసుకోగలిగితే, ఈ దేశంలో, రాష్ట్రంలో ఇంత కంటే గొప్పగా మరొకటి జరిగేది ఉండదు.

మనం మామూలుగా లెక్క తీసుకుంటే మొత్తం ప్రపంచంలో ఉన్న జనాభాలో 17% మన దేశంలో ఉన్నారు. కానీ ప్రపంచ భూ భాగంలో రెండవ భాగం మాత్రమే మన దేశంలో ఉంది. 2వ భాగం భూమి 17% ప్రపంచ జనాభాను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. నివసించవలసిన అవసరం ఉంది. మనకు ఉన్న న్యాచురల్ రిసోర్సెస్‌తో మన జనాభాకు కావలసిన పనులు కాని, ఉపాధి కాని, ఆర్థిక ప్రగతి కాని, చేయడం కొంచెం కష్ట సాధ్యం. కాబట్టి మనకు బాగా ఉన్న సంపద మానవ వన రులు అయితే, ఈ సంపదను బాగా నైపుణ్యం గల వారిగా తీర్చిదిద్దగలిగితే ఈ సంపద న్యాచురల్ రిసోర్సెస్ కంటే గొప్ప సంపద. తీర్చిదిద్దుకోడానికి అవకాశం ఉంది. సింగపూరు లాంటి చిన్న దేశం

మన దేశం కంటే కూడా చిన్నదైనప్పటికీ వృద్ధి చెందిందంటే ఈ విధంగా అభివృద్ధి చేసుకోగలిగారు కాబట్టి.

అధ్యక్షా, ఆ విధమైన పద్ధతులలో కొత్తగా యూనివర్సిటీలు రావాలని కొత్తగా ఈ సంవత్సరం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి సైన్సెస్ ఏర్పాటు చేస్తున్నాం. ఇది కేవలం గ్రామాలలో పిల్లలకు ఉద్దేశించినది. ఈవేళ హైదరాబాదు లో ఐఐఐటిలాగా. రాష్ట్రంలో 3 చోట్ల బాసరలో ఒకటి, నూజివీడులో ఒకటి, కడప జిల్లా ఇడుపులపాయలో మరొకటి ఈ విధంగా 3 చోట్ల, 3 IIIT కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాము. ఒక్కొక్క IIIT పూర్తిగా అభివృద్ధి చెందడానికి 5-6 ఏళ్లు పడుతుంది. రూ.1200 కోట్లు ఒక్కొక్క IIIT కి ఖర్చు అవుతుంది. ఈ IIIT లో 10వ తరగతి చదివిన పిల్లల్ని తీసుకుంటాం. కేవలం గ్రామాలలో ఉన్న వారికే లిమిట్ చేయబడింది. ఎందుకంటే ఎమ్‌సెట్, ఈసెట్‌లలో పట్టణాల వారితో పోలిస్తే వారితో పోటీపడే శక్తి, నిలబడటం వీరికి కష్టం. అందుకని గ్రామాలలో ఉన్న పిల్లలకు ఇది లిమిట్ చేసి 10వ తరగతి అయిపోగానే అడ్మిషన్సు చేయించి, ఇంటర్మీడియెట్ కూడా ఇక్కడే చదివించి, ఆ ఇంటర్మీడియెట్‌లో బాగా నైపుణ్యం పెంపొందింపజేసి, తర్వాత 4 సంవత్సరాల ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేసి, ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క కాలేజిలో 2000 మందిని తీసుకునే ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి సంవత్సరం 6 వేల మందికి ఇటువంటి అడ్మిషన్లు వస్తాయి. కొత్తగా 4 మెడికల్ కాలేజీలు మేము వచ్చాక మొదలు పెట్టడం జరిగింది. కడపలో ఇప్పటికి పూర్తి అయింది. ఆదిలాబాదు, ఒంగోలు, శ్రీకాకుళంలలో నిర్మాణాలు మొదలయ్యాయి. టెండర్సు ఫైనలైజ్ అయ్యాయి. హైదరాబాదు ఎర్రగడ్డలో మరో మెడికల్ కాలేజి హాస్పిటల్ నిర్మించడానికి ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాదు నీలోఫర్ హాస్పిటల్‌లో ఎప్పుడూ బెడ్ ప్రాబ్లెమ్సు ఉంటే, మరో 500 బెడ్సు స్ట్రెంగ్త్ ఎక్కువిచ్చే ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి చోట ఎక్కడైనా సరే, ఇంజినీరింగ్ కానీ, మెడికల్ ఎడ్యుకేషన్ గాని మామూలు యూనివర్సిటీ, మామూలు కాలేజిలో పిల్లలు చదువుకున్నా, IIIT చదువు కున్నా, చదువు పూర్తి కాగానే ఉద్యోగావకాశాలు రావడం లేదు. There is some mis-match between what the colleges teach them and what the industries want అనే ఉద్దేశ్యంతో జవహర్ నాలెడ్జి సెంటర్స్ ను పెట్టి గడచిన 2-3 సంవత్సరాలుగా ఇంజినీరింగ్ కాలేజీలలో స్ట్రైక్ రేటును పెంపొందింపచేయడానికి ప్రయత్నం చేశాం. ఈవేళ మారుమూల ఉన్న ఇంజినీరింగ్ కాలేజీల్లో కూడా మల్టీ నేషనల్స్ పోయి, కేంపస్ సెలక్షన్సు చేసుకునే పరిస్థితి వుంది. అట్లాగే జవహర్ నాలెడ్జి సెంటర్సు ప్రతి డిగ్రీ కాలేజిలో ఏర్పాటు చేసి, దానికి సంబంధించి ఖర్చంతా గవర్నమెంటు పెట్టుకుని ఇంగ్లీషు స్పీకింగ్ టాలెంట్సును పెంచి, బిజినెస్ ప్రోసెస్ అవుట్‌సోర్సింగ్‌లో బాగా ఎక్కువగా ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నాం. ఉద్యోగావకాశాలు కల్పించే విషయంలో చాలా ఎక్కువగా కృషి చేస్తున్నాం. ఈ సంవత్సరం బడ్జెటులో చిన్న చిన్న ఉద్యోగాలతో సహా లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ డిపార్టుమెంటు నుంచి కానివ్వండి, రూరల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి కాని, ఇటువంటి డిపార్టుమెంట్సు ద్వారా చిన్న చిన్న ట్రైనింగ్స్ – ప్లంబర్సు, డ్రైవర్సు, కార్పెంటర్సు, రాడ్ బెండర్సు, సెక్యూరిటీ గార్డులు, ఇలాంటి చిన్న చిన్న ఎంప్లాయిమెంట్సుకు సరిపడే విధంగా ఇటువంటి వాళ్లకు ట్రైనింగ్ ఇవ్వడానికి వచ్చే సంవత్సరం బడ్జెటులో రూ.310 కోట్లు బడ్జెటు కేటాయింపును పెట్టాము.

ఉ. 11.40

సంవత్సరానికి కనీసం ఆరేడు లక్షల పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రయత్నం చేస్తున్నాము. ఉద్యోగ అవకాశాలు పెంచే విషయంలో చాలా శ్రద్ధ తీసుకొంటున్నాము. రాజీవ్ ఉద్యోగ శ్రీ అనే ప్రత్యేకమైన మిషన్ మోడ్‌లో ప్రయత్నం చేస్తున్నాం. ఆడ పిల్లలకు ప్రత్యంకంగా విద్య గురించి కాన్ సన్‌ట్రేన్ చేయాలని, కస్తూరీబాగాంధీ విద్యాలయాలు 98 పనిచేస్తున్నాయి. బీద వారికి ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నాలుగు లక్షల కుటుంబాలకు పైగా ఆరు లక్షల ఎకరాల భూమి పంచడం జరిగింది.

షెడ్యూల్డ్ కులాల, తరగతులకు సంబంధించి ఎంట్రప్రెనర్స్‌ని ప్రత్యేకంగా ఎంకరేజ్ చేయడానికి గాను, ప్రత్యేకమైన ఇన్‌సెన్టివ్స్ ఇస్తున్నాము. ట్యాక్స్ బెనిఫిట్స్, సబ్సిడీపై పవర్, పావలా వడ్డీ వంటివి ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నాము.

మైనారిటిలకు సంబంధించి నాలుగు శాతం రిజర్వేషన్‌కి ప్రత్యేకంగా కృషి చెశాము. మైనారిటీలకు 5% రిజర్వేషన్ ఇవ్వాలని అనుకొన్నాము. దీని విషయంలో కొన్ని న్యాయపరమైన సమస్యలు రావడం వల్ల నాలుగు శాతం ఇచ్చాము. మేము అధికారంలోకి వచ్చేప్పటికి వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉంది. రాష్ట్రంలోని రైతాంగం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. అధికారం లోకి రాక ముందు, ఎనిమిది సంవత్సరాలు కరువు వస్తే, ఒకవైపు భగవంతుని చల్లగా చూడలేదు. ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా క్యాపిటల్ పెట్టుబడిని ఇరిగేషన్ ప్రాజెక్టులపైన, రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పైన వారు పెట్టుబడులుపెట్టలేదు. ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టలేదు. ఇరిగేషన్ పెరగలేదు. వారు ఉన్న పది సంవత్సరాల్లో పెరిగిన ఇరిగేషన్ పొటెన్షియల్ 11లక్షల ఎకరాలు. ఇరిగేషన్‌లో పెరుగుదల పెద్దగా లేదు. కాబట్టి ఘోరమైన ఇబ్బందిలో రైతాంగం పడింది. మేము అకారంలోకి వచ్చిన తరువాత, ప్రతి విషయంలోనూ, ఎంత వ్యయమైనా, ప్రయాస అయినా రైతాంగాన్ని ఆదుకోవడం అత్యంత అవసరమని భావించాము. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి చాలా ఫోకస్డ్‌గా కార్యక్రమాలు చేశాము. అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజున, ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే, ఎన్నికల ముందు చెప్పిన మాట ప్రకారం రైతాంగానికి పూర్తిగా, ఉచితంగా విద్యుత్‌ని ఇచ్చిన ప్రభుత్వం మాదే అని సవినయంగా తెలియజేస్తున్నాను. రూ.1300కోట్ల కరెంటు బకాయిలను రద్దు చేశాము. ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టాలని, రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, ఒక మిషన్ మోడ్‌లో దాన్ని 'జల యజ్ఞం' అన్నాము. వ్యవసాయానికి సంబంధించి చేసిన మేలు గురించి మనవి చేయాలి. అంతకు ముందు ఉన్న ప్రభుత్వం, వ్యవసాయం దండగా అంటే, మేము వ్యవసాయాన్ని దండుగ కాదు, పండుగ చేయాలని అనుకొన్నాము. ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నాము. ప్రతి విషయంలో మేము చేసిన మొట్టమొదటి పని నుండి మొదలు పెడితే.....ఈ రోజు ఎమ్.వి. రావు గారు ఇక్కడ ఉన్నారు. ఎమ్.వి. రావు గారి లాంటి వారిని చూస్తే వ్యవసాయానికి ఒక స్ఫూర్తి వస్తుంది. ఆయన ఈ దేశంలో గోధుమలకు సంబందించిన ఉత్పత్తిని, ఉత్పాదకత బాగా పెరగడానికి కృషి చేసిన మహనీయుడు ఎమ్.వి. రావు గారు. నిజంగా నార్మన్ బోర్‌లక్ దగ్గర నుండి ఆయనకు ఒక ప్రత్యేక మెడల్ స్వీకరించారంటే, వ్యవసాయానికి సంబంధించి ఆయనకు ఉన్న గుర్తింపు మన రాష్ట్రంలో మరొకరికి లేదని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ ప్రభుత్వానికి వ్యవసాయం అంటే ప్రత్యేకమైన శ్రద్ధ ఉందని చెప్పించడానికై,

అప్పర్ హౌజ్‌లో ఆయన ఉంటే హౌజ్‌కి బాగా ఉపయోగపడతారని, ప్రభుత్వానికి కావాల్సిన సలహాలు ఇవ్వగల్గుతారని, ఆయనను ప్రత్యేకంగా ఈ సభకి, మీతోబాటు ఇక్కడకు తీసుకురావడం జరిగింది. అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న యు.పి.ఏ. ప్రభుత్వం కూడా ఎమ్.ఎస్. స్వామీనాథన్ గార్ని రాజ్య సభకు తీసుకువచ్చారు. These are all definet signals. మేము వ్యవసాయం గురించి పట్టించు కొంటున్నామని చెప్పడానికి నిదర్శనం, మేము అధికారంలోకి వస్తూనే ఇక్కడ జయతీఘోష్ కమీషన్‌ని వేశాము. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమీషన్‌ని వేసింది. దీనికి సంబంధించిన రికమండేషన్స్ యింప్లిమెంట్ చేసే పద్ధతిలో చాలా కృషి చేశాము. జయతీఘోష్ కమీషన్‌కి రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి నవన్నీ పూర్తిగా చేశాము. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, వ్యవసాయానికి సంబంధించిన తీవ్రమైన సంక్షోభం నుండి బయటకు వేయాలని, 2004 సంవత్సరం వరకు ఉన్న అప్పులను రీషెడ్యూల్‌మెంట్ చేసి, వ్యవసాయాలని సబంధించి, ఒక్క మూడు సంవత్సరాల్లోనే ఇవ్వ వలసిన, ఇస్తున్న పంట ఋణాలను రెట్టింపు చేసే ఏర్పాటు చేయమని రిజర్వుబ్యాంకును కేంద్ర ప్రభుత్వం ఖచ్చితంగా ఆదేశించింది. అంతకు ముందు 13% నుంచి 15% వరకు వ్యవసాయానికి సంబంధించిన వడ్డీ రేటు ఉంటే, దాన్ని రిజర్వుబ్యాంకుకు చెప్పి, తొమ్మిది శాతానికి తగ్గించింది. తొమ్మి ది శాతం తగ్గించినా చాలదని, మరో రెండు శాతం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి, ఏడు శాతంతోనే ఋణాలు ఇప్పించమని చెప్పింది. మన రాష్ట్ర ప్రభుత్వం, మరి నాలుగడుగులు ముందుకు వేసి, వచ్చే సంవత్సరం నుండి రైతులకు పావలా వడ్డీ ఋణాలు ఇచ్చి నిమిత్తం 310 కోట్ల రూపాయలను బడ్జె టులో కేటాయించాము అధ్యక్షా. మన రాష్ట్రానికి సంబంధించి, మేముఅధికారంలోకి వచ్చేసరికి తొమ్మిది వేల కోట్లు పంట ఋణాలు ఉంటే, ఈ రోజు అది రూ.22 కొట్లు అయింది. A growth of 250 percent. రైతాంగానికి సంబంధించి, వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో, రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయి, ఇది రైతాంగంలో ఉన్న తీవ్రమైన సంక్షోభానికి అద్దం పడుతుందని గ్రహించి, ఎంత కష్టమైనా రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం, మొత్తం భారతదేశంలో 31 జిల్లాలు, రైతుల సంక్షోభానికి ఆనవాళ్లుగా ఉన్నట్లు గుర్తించింది. అందులో 16 జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌వే ఉన్నాయి. ఈ 16 జిల్లాలకు సంబంధించిన రైతాంగానికి రెండు వేల కోట్ల రూపాయల ఋణాలు, 45 లక్షల మంది రైతులకు మేలు వచ్చేట్లు, రెండు వేల కోట్ల రూపాయల వడ్డీ మాఫీ చేశాము. అందులో సగం కేంద్ర ప్రభుత్వం, సగం రాష్ట్ర ప్రభుత్వంది. 75% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇప్పిస్తున్నాము. గడ చిన నాలుగు సంవత్సరాలుగా, మేము తీసుకొన్న చర్యలవల్ల, అన్ని రకాలుగా రైతాంగం మేలుచెందే ప్రయత్నాలే చేశాము. మేము అధికారంలోకి వచ్చిన సంవత్సరం వర్షాలు అంత గొప్పగా లేవు. తరు వాత, తరువాత ఇంకా బాగా పడడం మొదలు పెట్టాయి. 2004-05వ సంవత్సరంలో 25 percent rainfall deficit ఉంది. అంతకు ముందు సంవత్సరం మేలుగా ఉంది. ఎలక్షన్ ఇయర్‌లో తెలుగుదే శానికి కొంత అడ్వాంటేజ్‌గా ఉంది. కేవలం ఒక్క శాతం మటుకే ఆ సంవత్సరంలో రెయిన్‌ఫాల్ డెఫి సిట్ ఉంది. మొత్తం పది సంవత్సరాల్లో, ఎనిమిది సంవత్సరాలు బాగా వర్షాలు లేకపోయినా, ఆ సంవ త్సరం మటుకు బాగానే ఉంది. ఆ సంవత్సరానికి, తరువాత సంవత్సరానికి, వ్యవసాయానికి సంబంధించి 2003-04వ సంవత్సరంలో 137 లక్షలటన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయితే, 2004-05 సంవత్సరంలో ఈ డెఫిసిట్ 25 శాతం అయింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి కేవలం నాలుగు లక్షల టన్నుల వరకే తగ్గింది. కారణమేమంటే, మేము చేసిన మంచి పనుల వల్లే అని తెలియజేస్తు న్నాను. పొలంబళ్లను ఏర్పాటు చేశాము. రైతులకు సంబంధించి ఎక్స్‌టెన్షన్ వర్క్స్ బాగా పెంచాము.

మంచి విత్తనాలు ఇవ్వగలిగాము. ఎరువుల సరఫరా సక్రమంగా చేశాము. పురుగుల మందులఅవస రాన్ని తగ్గించే ఏర్పాటు చేశాము. ఖర్చులు తగ్గించే ఏర్పాట్లు చేశాము. ఇంతకు ముందు మోన్ శ్యాంటో లాంటి విత్తనం, మల్టీ నేషనల్స్ సరఫరా చేసే పత్తి విత్తనం అదీ 450 గ్రాములుఒక్కొక్క ఎకరా నికి సరిపోయేది అనుకొంటాను.

ఉ.11.50

రూ. 1750 అయ్యేది అధ్యక్షా. దానిలో యాక్చ్యువల్ విత్తనం ఖర్చు కేవలం రూ. 800 మాత్రమే, కాని మాకు సంబంధించిన రాయితీ అని చెప్పి మరొక రూ. 1000 లేక రూ. 1100 వారు చార్జ్ చేస్తూ ఉంటే , ఇదేమిటిది అన్యాయం, కేవలం ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారని వారి మీద చర్యలు తీసుకుని కోర్టుకు వెళ్లాము. ఆఖరుకు సుప్రీం కోర్టు వరకూ వెళ్లి వారితో పోరాటాలు జరిపాం . వాళ్లతోవెళ్లారు. రూ. 1750 ఉన్న మున్సాంటో 450 గ్రాముల ప్రత్తి విత్తనాన్ని చివరకు రూ 750 కి తగ్గించిన ఘనతఈ ప్రభుత్వానిదని మనవి చేస్తున్నాను. మొత్తం భారత దేశానికి సంబంధించిన రైతాంగానికి ఒక్క విత్తనం ద్వారానే కొన్ని వందల వేల కోట్ల రూపాయల మేలు జరిగింది. సంవత్సరానికి 2 వేల కోట్ల రూపాయలు వచ్చాయి. మన రాష్ట్రానికి మటుకే దాదాపు రూ. 200 కోట్లు వచ్చాయి. విత్తనం వాడకంలో వచ్చింది. అంతకు ముందు పది సంవత్సరాలు పరిపాలన చేసిన వారు ఏ మేరకు మేలు చేశారన్న దానిని ఒకసారి ఆలోచన చేసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతకు ముందు ఆతటహత్యలు జరుగుతూ ఉంటే ఆ ఆత్మహత్యలను గుర్తించలేదు. 1998 సంవత్సరం వరకూ ఆత్మహత్యలు జరిగిన కుటుంబాల వారికి రూ. లక్ష ఎక్స్‌గ్రేషియా ఇచ్చి , ఈ లక్షా లక్షన్నర కోసం ఎక్కువ మంది చచ్చిపోతున్నారు కాబట్టి, అది ఇవ్వడం మానేస్తే ఆత్మహత్యలు ఆగిపోతాయని వాటిని ఆపేసి రైతుల ఆత్మహత్యలకు విలువగట్టిన ప్రభుత్వం అంతకు ముందున్న ప్రభుత్వం .

(అంతరాయం )

అధ్యక్షా, 2004 సంవత్సరం వరకూ ఆత్మహత్యలు జరగలేదని బుకాయించడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. మేం వచ్చిన తర్వాత ఎన్ని ఆత్మహత్యలు జరిగినా వాటిని బయటకు తీసుకు రావాలి, ఇక ఆత్మహత్యలు జరుగకుండా చూసుకోవాలనే తప్ప, దాచుకుంటే దాగవు ఇవి... ఏదో సామెత చెప్పినట్లుగా..

మొత్తం మీద ఇది దాచితే దాగనిది అని గుర్తించాము. ఏవిధంగా కూడా దాచడానికి ప్రయత్నం చేయలేదు. వాటిని గుర్తించడానికి ప్రయత్నం చేశాము. దీనివల్ల వచ్చిన మేళ్లు తమకు తెలియజేస్తాను. దీనిని గుర్తించడం వల్ల మొత్తం భారత దేశంలో 31 మంది ఆత్మహత్యలు చేసుకుంటే అందులో 16 జిల్లాలు మనకే వచ్చాయి. 2004 వ సంవత్సరంలో అంత ఎక్కువగా ఆత్మహత్యలున్నాయి. 2005 వ సంవత్సరం మేం వచ్చిన తర్వాత వాటిని బాగా తగ్గించాము. 2006 కి వచ్చే సరికి జీరో కి తీసుకు రావడం జరిగింది. ఈ రోజు రైతాంగానికి సంబంధించి 2000-01 సంవత్సరంలో బాగా వర్షాలు పడ్డాయి. అప్పుడు 160 లక్షల టన్నులు ఆహార ధాన్యాలు వచ్చాయి. ఆ తర్వాత 2001-02లో 148 లక్షల టన్నులు, ఆతర్వాత 2003-04 లో 107 లక్షల టన్నులు, బాగా వర్షాలు పడిన 2003-04 లో వర్షాలు బాగా పడినా కూడా 137 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు వచ్చాయి. మేం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో వర్షాలు 25 శాతం తగ్గాయి. అయినా

134 లక్షల టన్నులు చేసుకోగలిగాం . తర్వాత 2005-06 లో 169 లక్షల టన్నులు, ఆ తర్వాత 163 లక్షల టన్నులు ఈ సంవత్సరం180 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసుకోగలిగాం .

ఆవన్నీ కూడా ఏ విధంగా జరుగుతునాన్నయంటే, మేం చేసిన మంచి కార్యక్రమాల మూలంగా జరుగుతున్నాయి. నాకు అర్థం కానిది ఒకటే, 9 సంవత్సరాలు రాష్ట్రానికి ఏకధాటిగా ముఖ్యమంత్రిగా ఉండి, వారు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రోజున కూడా రైతాంగం గురించి మాట్లాడని వాడు, ఈ రోజు రైతులకు నాకంటే దగ్గరి వాడు మరొకడు లేడు అని చూపించే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఏరువాకలంటారు, గర్జనలంటారు, రైతులకు సంబంధించి మినిమం సపోర్టు ప్రైస్ గురించి ప్రతి రోజూ మాట్లాడుతున్నారు. మీరు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో రైతాంగానికి సంబంధించిన మినిమం సపోర్టు ప్రైస్ ప్యాడీ గానీ మరోటి గానీ ఏ ఒక్క రోజు అయినా మాట్లాడిన దాఖలాలు ఉన్నాయా? ఇదేమిటండీ ఇంత అన్యాయం? వరి ధాన్యం కంటే గోధుమలకు మినిమం సపోర్టు ప్రైజ్ ఎక్కువ ఇచ్చి రైతులకు అన్యాయం చేస్తోంది కేంద్ర ప్రభుత్వం అని బల్లగుద్ది చెబుతున్నారు.

అధ్యక్షా, నేను వరి ధాన్యానికి , గోధుమలకు ఏ విధంగా మినిమం సపోర్టు ప్రైస్ ఉన్నదీ నేను చెబుతాను అధ్యక్షా. మనం దానిని గమనిస్తే, 1993-94 సంవత్సరానికి గాను వరి ధాన్యానికి మినిమం సపోర్టు ప్రైజ్ గోధుమలకంటే ఎక్కువ ఉంది. రూ 350,రూ 330, రూ310 ఉంది మనమంతా జనరల్‌గా గ్రేడ్ ఏ వరి ఎక్కువగా ఉత్పత్తి చేస్తాం . అప్పటికి సూపర్‌ఫైన్, ఫైన్ అని ఉండేది. అవి రూ. 350, 330 ఉండేది. గోధుమలకు కూడా 1993-94 లో రూ. 330 ఉండేది. 1994-95 లో సూపర్ ఫైన్‌కు రూ. 380, ఫైన్‌కు 360 ఉండేది. గోధుమలకు రూ.350 ఉండేవి. 1995-96 లో సూపర్ ఫైన్ 395, ఫైన్‌కు 375, కామన్‌కు 360, గోధుమలకు కూడా రూ. 360 ఉండేది. 1996-97 లో కూడా 415, 395, 380 మూడురకాలైన వరి ధాన్యానికి రేట్లు. గోధుమలకు కూడా రూ. 380 ఉండేది. వరి ధాన్యానికి గోధుమల కంటే ఎమ్ఎస్‌పి తగ్గటం అనే ప్రక్రియ మొదలైంది 1997-98 సంవత్సరంలో. 1ప్పుడు ముఖ్యమంత్రి గారు ఎవరు? ఒక్కసారి కూడా ఈ విధంగా తగ్గటం అన్యాయమని వారన్నారా ఎప్పుడైనా? 1997-98 లో గ్రేడ్ ఎ అన్నారు. ఈ సూపర్ ఫైన్, ఫైన్ అనే దానిని మార్చి. గ్రేడ్ ఎ, కమున్ వెరైటీని మొదలు పెట్టారు. గ్రేడ్ ఎ, రూ. 445, 415 కామన్‌కు అని, గోధుమలకు 475 రూపాయలు అని , అంటే గ్రేడ్ ఎ కన్నా 30 రూపాయలు ఎక్కువ. కామన్ వెరైటీకి 60 రూపాయలు ఎక్కువ. వ్యత్యాసం అన్నది 1ప్పటి నుంచి మొదలైంది. ం అది ఆ విధంగా కొనసాగుతూ కొనసాగుతూ, 2004-05 సంవత్సరానికి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో కూడా గ్రేడ్ ఎ వరికి 580 రూపాయలు, కామన్‌కు 550, గోధుమలకు 630 రూపాయలు, 2 విధంగా కూడా కామన్ నుంచి రూ. 80 ఎక్కువ ఉంది. రూ. 50 గ్రేడ్ ఏ కంటే కూడా గోధుమలకు ఎక్కువగా ఉంది. అదే మళ్లీ కొనసాగింది. ఈ సంవత్సరానికి 2007-08 సంవత్సరానికి వరి ధాన్యానికి 775 గ్రేడ్ ఎ కు ఇచ్చారు. గోధుమలకు సంబంధించి 850 రూపాయలు, గ్రేడ్ ఏ వరి ధాన్యం కంటే గోధుమలకు రూ 75 ఎక్కువ ఉంది. అంతకు ముందున్న 50, 60 రూపాయలు మరో 15 రూపాయలు ఎక్కువ అయింది. దీనికి సంభింధించి కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా వకి ధాన్మాని రేట్లు పెంచాలి ఎమ్ఎస్‌పి పెంచాలనే మాట

మొదలు పెట్టింది ముఖ్యమంత్రులు నాకు తెలిసి మరొక ముఖ్యమంత్రి ఎవరూ లేరు నేనే మొదలు పెట్టానని సవినయంగా మనవి చేస్తున్నాను నేనే ఇఈ కార్యక్రమానిన మొదలు పెట్టాను. అందుకు ప్రధాన మంత్రి గారి దగ్గరకు వెళ్లాను, విషయాలు చెప్పాము, ఏదేమైనా గత రెండు దశాబ్దాలుగా గడచిన 20 సంవత్సరాలుగా మామూలుగా పనిచేసే ఒక ప్యూను గానీ, ఒక ఎల్‌డిసి గాని, ఒక ప్రభుత్వోద్యోగికి గాని ఏ విధంగా జీతాలు పెరిగాయి? దానికి ప్రపోర్షనేట్‌గా దాన్యానికి సంబంధించిన రేట్లు పెరగలేదు. రైతు అన్యాయం అయిపోతున్నాడు. ఈ 20 సంవత్సరాలలో మీరు కమీషనర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ప్రైసెస్ అకౌంట్సు వీరి యొక్క ఆలోచనా విధానం ఆబ్జెక్టివ్‌గా లేదు. ఇది మొత్తం మీద మన కళ్లముందు కనపడుతోంది.

మ.12.00

రైతు ఆర్థికంగా ముందుకు రావడం లేదు. కాబట్టి, ఈ సి.ఎ.సి.పికి ప్రత్యేకంగా చెప్పి ఆబ్జెక్టీవ్‌గా ఉండాలని. చాలా గట్టిగా చెప్పండి అనే విషయాన్ని ప్రధాన మంత్రిగారికి బాగా గట్టిగా చెపితే. ముఖ్యంగా ఇది చూసి ఆయన చాలా నిజమే అన్నారు. రైతులకు సంబంధించిన కనీస మద్దతు ధర ఇన్‌ఫ్లేషన్‌ను టేక్ కేర్ చేసోందంటే. ఒక ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించిన లెవెల్స్‌లో ఇది కూడా పెరగాలి కదా. ఆ విధంగా పెరగలేదు. అది ఇక్కడ బాగా పెరిగాయి. ఇక్కడ చాలా తక్కువగా పెరిగాయి. కాబట్టి, ఆయన మాట్లాడతా అన్నారు మాట్లాడారు. ఇవ్వాళ, సి.ఎ.సి.పి వరి ధాన్యానికి సంబంధించి, ఈ సంవత్సరం రు.775-00 ఇస్తూవుంటే. వచ్చే సంవత్సరం వెయ్యి రూపాయలకు పైగా ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాం. రికమండేషన్ కూడా చేస్తున్నాం. అది చేపించింది మేమే అని ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపక్ష నాయకుడు అంటున్నాడు.

(టి.డి.పి నాయకుల నుండి అంతరాయం)

రాజేంద్ర ప్రసాద్ దయచేసి కూర్చోండి. నేను మాట్లాడిన తరువాత ఏదైనా ఉంటే మాట్లాడండి.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్య క్షా, సి.యం గారు మాట్లాడిన తరువాత మా వాళ్లకు కొంచెం సమయం ఇవ్వండి.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ప్రతిపక్షంలో ఉండే కేంద్ర ప్రభుత్వాన్ని అంతగా ప్రభావితం చేసే పరిస్థితే ఉంటే. 9 సంవత్సరాలు ఆయనగారు ముఖ్యమంత్రిగా ఇక్కడుండి. ఈయన చెప్పిన ప్రభుత్వామల్లా కేంద్రంలో అధికారంలో ఉండి . ఈయన డ్యాన్స్ వేయమంటే డ్యాన్స్ వేయాల్సిన ప్రభుత్వాలు కేంద్రంలో అధికారంలో ఉన్నాయి ఆరోజు. మరి ఆరోజు వాళ్లతో ఎందుకు చేయించలేదని అడుగుతున్నాను. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ మూడు సంవత్సరాలలోనే యం.యస్.పి పర్ ప్యాడీ 2004-07 వరకు ఈ మూడు సంవత్సరాలలోనే రు.195-00 పెరిగింది. అంతకు ముందు నాలుగు సంవత్సరాలలో వాళ్లు పెంచగలిగింది కేవలం రు.60 మాత్రమే. రు.60 ఎక్కడ రు.195 ఎక్కడ. ఆయన చాలా కేంద్ర ప్రభుత్వంలో విపరీతమైన పరపతి ఉన్నవాడు ఆరోజుల్లో. ఇక్కడ ముఖ్యమంత్రిగా కేంద్ర ప్రభుత్వం ఈయన చెప్పిన పనల్లా చేయాల్సిందే. యాక్చువల్‌గా అధ్యక్షా, భారతదేశానికి ప్రధాని కావాలని ప్రతిపక్షాలన్నీ గట్టిగా అడిగితే.

లేదు లేదు నా రాష్ట్రానికి సంబంధించిన వాళ్లను నేను వదలను. కాబట్టి, వదలను అంటే అర్థం అయ్యింది కదా! వదలనూ అని ఇక్కడే పట్టేశాడు ఆయన.

(ప్రతిపక్ష నాయకులచే అంతరాయం)

అధ్యక్షా, ఎప్పుడైనా, ఎక్కడైనా, ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తే, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని బట్టి, పైన దేవుడు కూడా ఆశీర్వాదిస్తాడు. మేము వచ్చిన తరువాత, దైవ ఆశీర్వాదం ఈ రాష్ట్రంపైన, ఈ ప్రభుత్వం పైన ఎట్లా ఉందో, మేము చెప్పాల్సిన అవసరం లేదు.

శ్రీ వై.వి.బాబూ రాజేంద్ర ప్రసాద్: మేఘ మధనం చెపుతుంది.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, మేము ఇన్ని రకాలుగా చేయగలిగాము కాబట్టి. వ్యవసాయానికి సంబంధించిన పెరుగుదల. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో లెక్కిస్తే, 1994-95 నుండి 2003-04 సంవత్సరం వరకు. వాటికి సంబంధించిన పెరుగుదల. Agriculture average annual growth rate 3.4.5 శాతం మాత్రమే. ఈ నాలుగు సంవత్సరాలలో అదే పెరుగుదల 6.1.7. 3.4.5 ఎక్కడ 6.1.7 ఎక్కడ. వీటికి సంబంధించిన రెమ్యూనరేషన్ (ఆదాయం) కూడా రైతులకు ఎట్లావచ్చింది అంటే. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండగా రైతులు ఉత్పత్తి చేసే ఉత్పాదన 3.4.5 శాతం పెరిగితే. వాళ్లకు వచ్చిన ఆదాయం పెరుగుదల కేవలం 2.8 శాతం మాత్రమే. కాని, మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 4 సంవత్సరాలలో రైతాంగానికి సంబంధించిన ఉత్పాదకత అంటే వారి పంటల యొక్క పెరుగుదల 6.1.7 అయితే వారికి వచ్చిన ఆదాయం 8.1.3. అంటే అప్పుడు ఎక్కువ రెమ్యూనరేషన్ ప్రైజస్ ఉన్నాయా? ఇప్పుడు ఎక్కువ రెమ్యూనరేషన్ ప్రైజస్ ఉన్నాయా? దయచేసి ఆలోచించండి. Agriculture allied activities at constant prices లెక్కలు తీసుకుంటే, 2003-04 సంవత్సరంలో రు.42,184 కోట్లు రాష్ట్ర మొత్తం ఆదాయం ఉంటే. 2007-08 సంవత్సరానికి అది రు.52,481 కోట్లు. రు.42,184 నుండి రు.52,480 కేవలం ఈ నాలుగు సంవత్సరాలలో పెరిగింది . అంటే, 25 శాతం పెరుగుదల వచ్చింది. క్రాప్ సెక్టార్‌కి సంబంధించినంతవరకు లెక్కిస్తే. అలైడ్ యాక్టివిటీస్ తీసివేస్తే. క్రాప్ సెక్టార్‌కి సంబంధించి average annual growth 1996 నుంచి, ఫుడ్ గ్రేయిన్ ప్రొడక్షన్‌ను వరకు అయితే 1996 నుంచి 2004 వరకు యావరేజ్ పెరుగుదల 4.5 శాతం అయితే. ఇవ్వాళ, యావరేజ్ పెరుగుదల 7.8 శాతం. ఇంకా వ్యాల్యూకు సబంధించిన పెరుగుదల ఆరోజు 2.8 శాతం అయితే. ఇవాళ 8.1.3 శాతం. అన్నీ రంగాలలో ఏ విధంగా చూసుకున్నా కూడా బాగా అభివృద్ధిని సాధించామని చెప్పడానికి ఇంతకంటే మరో సాక్ష్యం అవసరం లేదు. ఇవాళ్ల మరొకటి అంటున్నారు ప్రతిపక్షనాయకులుగారు ఈ రాష్ట్రంలో. ఆయన రైతులంటే ప్రేమ ఎక్కువైపోయి. మూడు మాసాల క్రితం కో-ఆపరేట్ రుణాలు రద్దు చేయాలని మొదలుపెట్టారు. ఈ మధ్య కాలంలో అన్నీ రుణాలు అని చెప్పి మళ్లీ రెండు మూడు వారాల నుండి జాతీయ బ్యాంకులకు సంబంధించిన అన్నీ రుణాలు రద్దుచేయాలంటున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు: అన్నీ ఒకేసారి అన్నారు సార్.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇంతకుముందు కో-అపరేటీవ్ రుణాలు రద్దు చేయాలని చెప్పి. రెండు, మూడు మాసాల క్రితం మీరు అన్నప్పుడు. కో-ఆపరేటీవ్ రుణాలు అసలు ఎన్ని ఉన్నాయే మీకు తెలుసా. ఎప్పుడైనా, వ్యవసాయధారుల గురించి, రైతుల గురించి ఆలోచించిన పాపాన ఎప్పుడైనా పోయినారా? కేవలం 30, 35 శాతం మాత్రమే రాష్ట్రంలో కో-ఆపరేటీవ్ రుణాలు ఉంటే. వారికి మాత్రమే రద్దు చేయాలంటే. బ్యాంకుల నుంచి తీసుకు వచ్చిన రుణాల సంగతి ఏమిటి. వాళ్లను ఎట్లైనా చావనీయనా? రెండు మూడు మాసాల క్రితం ఎందుకు అడగలేదు అంటున్న. క్రొత్తగా ఈ రోజు తెలిసొచ్చిందా? కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందని, ఆలోచన వచ్చిన తరువాత ఇప్పుడు అన్నీ రుణాలు అంటున్నారు. రెండుమూడు మాసాల క్రితం ఎందుకు మీకీఆలోచన రాలే దు. కేంద్ర ప్రభుత్వం నిజంగానే బ్యాంకింగ్ అన్ని రుణాలకు సంబంధించి ఏదో ఒక విధంగా రైతులకు మేలు చేయాలని చెప్పి. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న మొత్తానికి రద్దు చేద్దామా.

మ.12.10

బ్యాంకింగ్ అన్ని ఋణాలకు సంబంధించి ఏదో ఒక విధంగా మేలు చేయాలని బ్యాంకుల నుంచి ఋణాలు తీసుకున్న మొత్తాన్ని రద్దు చేశామా లేకపోతే ఒక ఓవర్‌డ్యూ ఉన్న వాళ్లకే రద్దు చేశామా అని దాదాపు గడచిన రెండు, మూడు, నాలుగు వారాల నుంచి ఆలోచన చేస్తోంది . ఈ విధమైన ఆలోచన వాళ్లు చేస్తున్నారు అన్న తర్వాతనే మన వాడికి అన్ని ఋణాలను రద్దు చేయాలన్న ఆలోచన వచ్చింది . రైతులను గురించి, రైతుల ప్రయోజనాలను గురించి నేను చెప్పుకోలేకపోతే ఇంకెవరు చెబుతారండి. అసలు ఈ రాష్ట్రంలోనే కాదు ఈ దేశంలోనే రైతులకు సంబంధించి నాకంటే గట్టిగా మాట్లాడిన వారు మరొక్కరు ఉన్నారా అని అడుగుతున్నాను? ఇవ్వాళ ఇక్కడ అధికారంలోకి వచ్చిన మేం కాని లేకపోతే అధికారంలో ఉన్న యు.పి.ఎ ప్రభుత్వం కాని రైతులకు సంబంధించిన ప్రత్యేకమైన అజెండా తీసుకుంటుంది మన ప్రభుత్వం . అసలు మొత్తం దేశంలో దేశానికి సంబంధించి చూస్తే మొత్తం దేశంలో ఉన్న రెతుల సంఖ్య పన్నెండు కోట్ల కుటుంబాల రైతులు ఉన్నారు. అందులో స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ సుమారుగా పది కోట్లు ఉంటారు. వీళ్లలో 30.9.2007కు బ్యాంక్ అకౌంట్లు ఉన్న రైతులు కేవలం 3.93 కోట్లు అంటే నాలుగు కోట్ల కంటే తక్కువ మందికే నేషనలైజ్డ్ బ్యాంక్స్, ఆర్.ఆర్.బీస్ లలో బ్యాంకు అకౌంట్లు ఉన్నాయి(కో ఆపరేటివ్స్ కాకుండా). ఒకవేళ కోఆపరేటివ్స్‌లో ఉంటే ఇంకొక రెండు కోట్లు ఉంటారనుకుందాం . అంటే మొత్తం ఉన్న పది కోట్ల సన్న చిన్నకారు రైతులు సగం మందికి కూడా రిజర్వ్ బ్యాంకుల్లో రంగనాథం గారి రిపోర్ట్ ఎక్కడో చూశాను not more than 51% of the total farmers in the country are not holding any bank accounts అని చెప్పి అన్నారు. ఆ విధంగా తీసుకున్నా కూడా పది కోట్ల మందిలో బ్యాంక్స్, ఆర్.ఆర్ .బీస్, కోఆపరేటివ్స్ అన్నీ కలిపి కూడా సగానికంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు లేవు. వీళ్లలోఓవర్‌డ్యూ ఇంటరస్ట్ ఉన్నవాళ్లు ఇందులో 35, 40 శాతం కూడా ఉండరు అంటే కేవలం కోఆపరేటివ్ ఋణాలు బ్యాంకుల దగ్గర ఋణాలు తీసుకున్న వాళ్లందరినీ కలిపినా కూడా ఓవర్‌డ్యూలైతే రెండు కోట్ల మందికంటే ఎక్కువ ఉండరు లేదా మొత్తం బ్యాంక్ అకౌంట్లు ఉన్న వాళ్లందరు అనుకున్నా కూడా అయిదు కోట్ల మందికి ఉండరు . సన్న చిన్నకారు రైతుల మటికి పది కోట్ల నలభై లక్షల మంది కుటుంబాలు ఉంటాయి లేదా మొత్తం రైతులైతే కనుక పన్నెండు కోట్లు ఉన్నాయి, పెద్ద రైతుల సంగతి

వదిలేయండి. కనీసం సన్న చిన్నకారు రైతులందరికీ కూడా ఏ మేలు అయినా జరగాలి. కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది ఈ బ్యాంక్ అకౌంట్లు ఉన్న వాళ్లందరికీ ఇద్దామా లేకపోతే ఓవర్‌డ్యూ ఉన్న వాళ్లందరికీ ఇద్దామా, ఏం చేద్దాం అనే ఆలోచన చేస్తుంది. ఈ విషయం నాకు తెలిసి నేనే ఫినాన్స్ మినిష్టర్ గారి దగ్గరకు, ప్రధాన మంత్రి గారి దగ్గరికి స్వయంగా వెళ్లాను. మీరు ఈ విధంగా చేస్తే మా అగ్రికల్చర్ మినిష్టర్‌తోను, మా అడ్వయిజరీలు అందరితోనూ ఇక్కడ మాట్లాడుకోవటం జరిగింది . మరీ ముఖ్యంగా మన రాష్ట్రానికి సంబంధించి చూస్తే 2006వ సంవత్సరం జూన్ వరకు ఈ రాష్ట్రానికి ఓవర్‌డ్యూ ఇంట్రెస్టులన్నీ మనం కట్టేశాము కేంద్ర ప్రభుత్వం వెయ్యి కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్లు కలిపి కట్టేసింది కాబట్టి మనకున్న పరిస్థితి ఏమిటంటే ఓవర్‌డ్యూ ఇంట్రెస్టులు మొత్తం భారతదేశంలో అందరూ కలిపితే రెండు కోట్ల మంది ఉంటే మన రాష్ట్రంలో అయితే ఆ దామాషా ప్రకారం అయినా ఎనభై లక్షల్లో, ఇరవై అయిదు లక్షల్లో ఉంటారు, అంత కూడా లేరు మనకు, ఓవర్‌డ్యూ ఇంట్రెస్ట్‌ల వరకు వేస్తే పది లక్షలు కూడా ఉండరు, లేదా బ్యాంకు అకౌంట్లు ఉన్నవాళ్ల అందరికీ ఇచ్చినా కూడా మన రాష్ట్రంలో మిగిలిన అన్ని రాష్ట్రాలకంటే కూడా more number of bank accounts ఉన్నాయి మేం అధికారంలోకి వచ్చిన తర్వాత గడచిన నాలుగు సంవత్సరాలలోనే కొత్తగా 39 లక్షల రైతులకు కొత్తగా బ్యాంకు అకౌంట్లు తెరిపించ గలిగాం కాబట్టి మన రాష్ట్రంలో మొత్తం భారతదేశంలో 50, 51 శాతం మటికే బ్యాంక్ అకౌంట్లు ఉంటే మన రాష్ట్రంలోనే 70 శాతం ఉంది. అంటే ఒక వేళ అకౌంట్లు ఉన్న వాళ్లందరికీ ఇచ్చినా కూడా 70 శాతం సన్న చిన్నకారు రైతులకే వస్తాయి, లేదా ఓవర్‌డ్యూ ప్రకారం ఇచ్చినా కూడా కేవలం పది శాతం మటికే వస్తాయి, అట్లా కాకుండా సన్న చిన్నకారు రైతులందరికీ ఇస్తే ప్రయోజనం ఉంటుందనేది మేమందరం ఆలోచన చేసుకుని మాట్లాడాం, ఆలోచన చేసుకోకుండా కూడా మాట్లాడలేదు . కేంద్ర ప్రభుత్వం ఓవర్‌డ్యూలకు గానీ లేకపోతే ఓవరాల్ గా అందరికీ ఇవ్వాలనుకుంటున్నది కేవలం 65 వేల కోట్ల రూపాయలు, స్ప్రెడ్ ఓవర్ అయిదు సంవత్సరాలు అని వాళ్లు అనుకున్నారు . ఈ 65 వేల రూపాయలు అయిదు సంవత్సరాలలో ఇవ్వాలని చెప్పి ఒక ఇన్ ప్రిన్సిపల్ ఆలోచన వాళ్లు చేశారు . ఇది ఏ మాత్రం చాలదండి మాకు, 65 వేల కోట్ల రూపాయలు మొత్తం భారతదేశంలో అందరికీ పంచితే చాలా తక్కువ వస్తుంది . అట్లా కాకుండా 1,50వేల కోట్ల రూపాయలు అందరు రైతులకు ఇస్తే మొత్తం పది కోట్ల మంది రైతులు ఉన్నారనుకున్నా కూడా ప్రతి రైతుకు కనీసం అయిదు వేల రూపాయలు మీరు ఇవ్వగలిగితే, మూడు సంవత్సరాలుంటే కనీసం పదిహేను వేల రూపాయలు ఇవ్వగలిగితే మీకయ్యే ఖర్చు మొత్తం పదికోట్ల మంది రైతు కుటుంబాలకు ఇచ్చేది మీరు, 1,50 వేల రూపాయలు అవుతుంది, సంవత్సరానికి 50 వేల కోట్ల రూపాయలు అవుతుంది, ఈ 50 వేల కోట్ల రూపాయలకు కూడా ఎక్కడ నుంచి మొబిలైజ్ చేయాలంటే పెద్దగా కష్టపడ వలసిన అవసరం లేదు. మన పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ ఉన్నాయి అందులో ప్రతి సంవత్సరం 2, 3 శాతం షేర్ క్యాపిటల్ అమ్మితే ఇవి కావు 50 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం వస్తుంది, ఇవ్వాళ రైతాంగాన్ని చాలా గట్టిగా ఆదుకోవలసిన అవసరం మనకు ఉంది. ఇంతకు ముందు మీరు గమనించండి దేవీలాల్ మొట్ట మొదటిసారి ఎప్పుడో ఈ ఋణాలు మాఫీ చేసినప్పుడు కానీ మన గ్రామాలలో పరిస్థితి మనందరికీ తెలుసు. ఏ గ్రామంలో కూడా 10, 20 శాతం కంటే ఎక్కువ మంది రైతులకు ఋణాలు మాఫీ కాలేదు ఆరోజున అంటే ఎవరైతే ఓవర్‌డ్యూలు ఉన్నాయో ఎవరైతే సక్రమంగా కట్టకుండా ఉంటారో అటువంటి వాళ్లకు మాత్రమే మేం ఇచ్చింది. ఈ రోజు బ్యాంకింగ్ రంగం కూడా ఏమంటుందంటే ఈ విధమైన పద్ధతులు

చూస్తే మొత్తం మీద బ్యాంకింగ్ వ్యవస్థ కూడా కుప్పకూలే ప్రమాదం వుంది. మీరు ఇవ్వాళ బాగా రూరల్ ఎకానమీని బాగా పెంపొందింపచేస్తున్నారు, మంచి ఆర్థిక క్రమశిక్షణ తీసుకువచ్చారు చాలా మంచిది, కానీ ఈ విధమైన అంటే ఎవరైతే అప్పులు కట్టకుండా ఉంటారో వాళ్లకే మాఫీ అంటే అది మళ్లీ ఒక క్రమశిక్షణా రాహిత్యం వస్తుంది. ఆ విధంగా కాకుండా ఏదైనా ఇస్తే అందరికీ యూనిఫార్మ్‌గా ప్రతి రైతుకు ఎంతో కొంత మేలు చేయాల్సిన అవసరం ఉంది . మేం ఉచితంగా కరెంట్ ఇస్తున్నామంటే 25 లక్షల రైతాంగానికి సంవత్సరానికి ఆవరేజ్‌గా లబ్ధి ఉంటుందనుకోండి.

అధ్యక్షా, ఈ క్రమశిక్షణా రాహిత్యం రావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అది అందరికీ కూడా సమానంగా వర్తింపజేస్తే అది ఒక one time grant గా కానివ్వండి లేకపోతే ఇన్‌పుట్ అనండి, ఇన్‌పుట్ హెల్ప్‌కు మూడు సంవత్సరాలు సెలక్ట్ చేయగలిగితే ప్రతి సన్న చిన్నకారు రైతు కూడా బాగుపడతాడు అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఆలోచన చేస్తున్నాం. అల్టిమేట్‌గా నేను చెప్పిందే కేంద్ర ప్రభుత్వం వింటుందనేది కూడా ఏమీ లేదు. వాళ్లకు ఉన్న ఆలోచనను బట్టి వాళ్లు చేస్తారు, మేం ప్రపోజల్ మటికే ఇచ్చాం, వాళ్లు ఏం చేసేది మేం చెప్పింది ఇంకొక ఆలోచన ఇంకొకటి ఇంకొకటి అన్ని కలిపి ఆలోచన చేసి ఏదో ఒకటి మంచి చేస్తారని అనుకుంటున్నాను . మొత్తం మీద ఈ మధ్య కాలంలో ప్రొడక్షన్‌తో పాటు ప్రొడక్టివిటీ కూడా బాగానే పెంచే ప్రయత్నం చేశాం . మార్కెట్ ప్రైసెస్ కూడా బాగా పెంచగలిగాం . మార్కెట్ ఇంటర్‌వెన్షన్స్ కూడా మహిళలతో బాగా చేయగలిగించాం . ఇవ్వాళ మెయిన్ అంటే మొక్కజొన్న రైతులు చాలా చోట్ల తెలంగాణా జిల్లాలు అయితేనేం, క్రిష్ణా, గుంటూరు జిల్లాలైతేనేం చాలా మంది వరి ధాన్యం కంటే మొక్కజొన్నలో ఆదాయం పెరుగుతుంది అనే పద్ధతులు తెలుసుకుంటున్నారు .

మ.12.20

చాలా మంది వరి దాన్యం కంటే మొక్కజొన్నలో బాగా ఆదాయం పెరుగుతుందని అనే పద్ధతిలో బాగా చూసుకుంటున్నారు. మా యం . వి. రావు గారికి బాగా తెలుసు. ఎక్కడైనా కూడా productivity పెరుగాలని అంటే ఆరోజు వారి initiative తో లేకపోతే ఆ రోజున వున్న పరిస్థితుల్లో వచ్చిన క్రొత్త శక్తి వంగడం అంటే హైబ్రిడ్. హైబ్రిడ్ వచ్చినొళడన నిజంగా హరిత విప్లవం వచ్చినట్లే అనేది, Nehru గారి సమయంలో, Indira Gandhi గారి సమయములో, M.V.Rao గారి సమయంలో, Swaminadhan గారి సమయంలో ఇవన్ని ముందు విదేశాల్లో మొదలై తరువాత మన దేశంలో వచ్చినాయి. ఇక్కడ నేను మనవి చేస్తున్న దాని తరువాత ఈ హైబ్రిడ్ వంగడం అనేది వచ్చిన తరువాత నిజంగా technological advancement ఏమి రాలేదు in agricultural sector. ఏవో కొన్ని better practices అవి,ఇవి అంటున్నాం గాని ఆ విధమైన విప్లవాత్మకమైన మార్పు ఏమి రాలేదు. కొన్ని వున్న, పరిస్థితుల్లో మంచి విత్తనం వున్న కూడా సరిగ్గా సక్రమంగా సమయానికి నీరు ఇప్పించే ప్రయత్నం చేయడం చాలా అవసరం . చాలా చోట్ల ఇప్పటికి మన రాష్ట్రంలో కనీసం 20, 22 శాతం మటుకే కాలువల క్రింద వుంది. మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద వ్యవసాయం, మరో 20, 22 శాతం బోర్ల క్రింద, బావుల క్రింద వుంది. So, 55, 60 శాతం పొలం అంతా కూడా కేవలం వర్షాధారమైన పొలమే. ఇటువంటి వర్షాధారమైన పొలానికి మనం అడిషనల్‌గా irrigation potential create చేయకపోతే ఎంత మంది ఎన్ని మాటలు మాట్లాడినా కూడా కేవలం కంఠ శోషగానే వుంటుంది

గాని, శుష్క వాగ్ధానాలు, ఏమంటారు దాన్ని శూన్య హస్తాలు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలు లాగానే వుంటుంది గాని పెద్ద ప్రయోజనం వుండదన్న ఉద్దేశంతో, కేవలం మాటల వాళ్లం కాదు మేము చేతల వాళ్ల మనిపించాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్రమునకు సంబందించిన ప్రతి pending irrigation project మొదలు పెట్టాం . మేము మొదలు పెట్టినపుడు, నిన్న మా వ్యవసాయ శాఖా మంత్రి గారితో మాట్లాడుతూ, స్వామి నాథన్ గారు అన్నారట, National food security can come only with water and nothing else అని చెప్పి అని. ఇప్పుడున్న పరిస్థితి అటువంటిది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రాజెక్టులు అన్ని కూడా చేపట్టాలని ప్రయత్నాలు మొదలు పెట్టాం. మేము మొదలు పెట్టినపుడు అంతకు ముందు వున్న ఐదు, ఆరు సంవత్సరాల క్రితం వుండే ఎస్టిమేట్స్ ప్రకారం 30 ప్రాజెక్టులు, 26 రాష్ట్రములో మిగిలిన ప్రాంతాలకు సంబందించిన ప్రాజెక్టులు గోదావరి బెసిన్‌లో మరోక నాలుగు ప్రాజెక్టులు. ఈ మొత్తం 30 ప్రాజెక్టుల యొక్క విలువ పూర్తి చేయాలంటే 46,000 కోట్ల రూపాయలని చెప్పి అన్నారు. మా మీద ఏదో విమర్శలు చేస్తు న్నారు. 46,000 కోట్ల రూపాయలు అని మొదలు పెట్టారు. ఇవాళ లక్ష కోట్ల రూపాయలు అంటారు. లక్షా ఇరవై వేల కోట్ల రూపాయలు అంటారు. ఇదంత కేవలం estimates boost up చేసి నీళ్ల భోంచేస్తున్నారని అంటున్నారు. 46,000 కోట్ల రూపాయలన్నది 30 ప్రాజెక్టులు అన్నది కేవలం అది 26 + 4 =30 మేము అధికారం లోకి రాకముందు మూడు, నాలుగు సంవత్సరాల క్రితానికి సంబందించిన estimates అవి. నేను ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లిలో ప్రతి పక్షంలో వుండి గట్టిగా మొత్తం ఈ pending projects అన్ని కట్టమని చెప్పి అని అడుగుతే 2001 ఆ ప్రాంతములో ఎపుడో, ఆ రోజు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు గారు ఈ 30 ప్రాజెక్టులు 46,000 కోట్ల రూపాయలని అసెంబ్లిలో చెప్పిన మాట అది. దాని తరువాత మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ముప్పై ప్రాజెక్టులు అవసరమైన మేరకు ప్రజల యొక్క various demands ను బట్టి, 74 ప్రాజెక్టులు అయ్యాయి. ఆ 74 ప్రాజెక్టులల్లో కూడా ఒక్కొక్క ప్రాజెక్టు ఎంతెంత పెద్ద ప్రాజెక్టులో తెలుసుకదా. ప్రాణహిత చేవేళ్ల అనే దాన్ని గురించి ఎప్పుడైనా ఈ ప్రాంతానికి చెందిన ఏ ఒక్క రాజకీయవేత్త అయినా కూడా కనీసం కల గన్నాడా. ప్రాణహిత ఎక్కడ అదిలాబాదు జిల్లలో. అక్కడి నుండి చేవేళ్ల వరకు దాదాపు 600 మీటర్ల ఎత్తుకు 12 లక్షల ఎకరాలకు తెలంగాణకు సంబందించిన వెనుకబడ్డ జిల్లాల్లో నీళ్ల తేగలుగుతామని ఏ ఒక్కడైనా కలగన్నాడా అని అడుగుతున్నా. is who he conceived the projects like this. This project alone cost more than 18,000 cores of rupees. అట్లాగే దుమ్ముగూడెం నుండి tile pondకు గోదావరిలో సర్‌ప్లస్‌గా వాటర్, గోదావరిలో అధికంగా వున్న వరద నీరు సముద్రంలో కలిసిపోకుండా ఆ నీటిని నాగార్జునసాగర్ ఆయుకట్టకు మళ్లించి నాగార్జున సాగర్ ఆయుకట్టలోమిగిలిన నీళ్లు శ్రీశైలం నుంచి రాయలసీమకు, లేకపోతే మహబూబ్‌నగర్ జిల్లా, నల్లగొండ జిల్లా ప్రయోజనాలకు వాడుకునే ప్రయత్నాలు చేస్తే అది తప్పా. ఆ ఒక్క ప్రాజెక్టుకు మరొ తొమ్మిది వేల కోట్ల రూపాయలు.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ ప్రాజెక్టులు అన్ని సార్, budget allocationను బట్టి, ఏ ఏరియాకు ఎంతెంత ఖర్చు పెట్టెదాన్ని బట్టి, అందరికి న్యాయం చేయాల్సి వస్తుంది. ఇవాళ మనవి చెస్తున్న, ఈ నాలుగు సంవత్సరాలలో తెలంగాణా ప్రాజెక్టులకు 51 శాతం డబ్బు ఖర్చుపెట్టాం . తెలంగాణానే కాదు ఇంకా కూడా రాష్ట్రంలో మిగిలిన చోట వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి. రాయలసీమలో మరి ముఖ్యంగా

అనంతపురం జిల్లా అయితే తెలంగాణాలో మిగిలిన ఏ జిల్లాకంటే కూడా మరి వెనుకబడిన జిల్లా, అనంతపురం, మహబూబ్‌నగర్. రెండు ఎపుడు కూడా బ్రాకెట్లో రెండు ఒక్కటే అని లెక్కవేసుకునే వాళ్లం గాని, ఇవాళ మహబుబ్‌నగర్ జిల్లాలో కనీసం మేము తీసుకున్నటువంటి initiatives వల్ల తొమ్మిది లక్షల ఎకరాలకు క్రొత్తగా నీళ్లు వచ్చే ఏర్పాటు చేశాం. ఇవన్ని జరిగితే మరో సంవత్సరం, మరో సంవత్సరానికి మహబూబ్‌నగర్ జిల్లా యొక్క క్షామం దాదాపు తీరిపోతుంది. కాని అనంతపురం జిల్లాకు మేము ఎంత చేయాలనుకున్నా కూడా చేయడానికి అవకాశాలు లేవు అక్కడ. ఎంత కష్ట పడ్డా గూడా లక్షన్నర, రెండు, రెండున్నర లక్షల ఎకరాల కంటే నీళ్లు ఇవ్వడానికి అవకాశాలే లేకుండా వున్నాయి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: మీ ప్రక్కనే వున్నాం సార్, కొంచెం దయచూపండి.

(అంతరాయం)

డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి, ముఖ్యమంత్రి: మీకంటే ముందు నేనే చెబుతున్నా కద రఘు. నీవే చెప్పు ర ఘు. ప్రక్కన వున్నోడివే నీవు. నీ అంతరాత్మ సాక్షిగా చెప్పు. పొరపాటున ఇవాళ రాష్ట్రంలో తెలుగు దేశం అధికారంలో వుండి వుంటే నీ ప్రాంతంలో ఎంతో కొంత మేలు వచ్చేటట్టు, ఈ హంద్రీ నీవా సుజల స్రవంతి మొదలై వుండేదా. చెప్పండి, మీరే చెప్పండి.

(అంతరాయం)

అసలు రఘు, ఇంకొక విషయం, అసలు హంద్రీ, నీవా సుజల స్రవంతిని సేధ్యపు నీటి రంగానికి సంబందించిన ప్రాజెక్టుగా తీసుకోవాలి అని చెప్పి ఆలోచన చేశారా మీరు. దాన్ని పూర్తిగా మంచినీళ్లకు సంబందించిన ప్రాజెక్టుగా తీసుకోవాలా, ఐదు టి.యం .సి.ల నీరు అయితే సరిపోతాయని అనుకున్నవాళ్లు కాదా మీరు. చెప్పండి సార్, ఎట్లా ఇది.

(అంతరాయం)

డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి: నేను చెప్పేది అదే. నో ఎగ్జాక్టుగా నీవు చెప్పేది కూడా అదే. హంద్రీ నీవా సుజల స్రవంతి వచ్చిన కూడా మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యంత తక్కువ ఇరిగేషన్ ఉన్నది అనంతపురం జిల్లానే. అనుమానమే లేదు. I one with you. మరొకటి కూడా మనవి చేయాలి. 51 శాతం తెలంగాణా వెనుకబాటు తనం తీసివేయాలన్న ఉద్దేశంతో మొత్తం బడ్జెటులో 51 శాతం ఇక్కడ ఖర్చు పెట్టాల్సిన అవసరం వుంది కాబట్టే అక్కడా కూడా చేస్తున్నాం . కాని ఒక్కటి మనవి చేస్తున్నాను నేను. మేము ఇపుడు మొదలుపెట్టిన ప్రతి ప్రాజెక్టు, ప్రాణహిత, చేవేళ్ల ఇంత ఆలస్యంగా మొదలు పెట్టారే అని అడుగుతున్నారు గౌరవ సభ్యులు, వీలును బట్టి ఏ వేళకు ఎప్పుడెప్పుడు చేయగలుగుతామో, ఆ మేరకు మొదలు పెడుతున్నాం . కాని ఒక్కటి మనవి చేస్తున్నా. మేము మొదలు పెట్టిన ప్రతి ప్రాజెక్టు, మేము అధికారంలో వుండగానే పూర్తి చేస్తాం . (చప్పటు) దాంట్లో మరొక నాలుగు సంవత్సరాలైనా మేము పూర్తి చేస్తాం . ఈ ప్రాజెక్టుల యొక్క నిర్మాణం కూడా మేము మొదలు పెడితే, జలయజ్ఞం అనే ఒక ప్రత్యేకమైన స్ఫూర్తి వుండాలని చెప్పి ఏదైనా ఒక పని చేయాలనుకున్నప్పుడు ఒకయజ్ఞంలా, మరొక ఆలోచన చేయకుండా ఇది ఎంత తొందరగా పూర్తి చేయగలుగుతాం . ఇది ఎంత త్వరగా ప్రజలకు నీళ్లు ఇవ్వగల్గుతాం అన్న ఆలోచనతో మా అంతకు మాకే ఒక స్ఫూర్తి రావాలని దీని పేరు జలయజ్ఞం పేరు పెట్టుకుంటే దాన్ని ధన యజ్ఞం అని ఎద్దేవా చేస్తారు. కేవలం ఈ ప్రాజెక్టులు మా కమిషన్ల కోసమే చేపట్టామని కొంతమంది అనుకుంటారు. వాళ్లు

అధికారంలో వున్నప్పుడు ఏ విధంగా ఏ పని చేసినా వాళ్లకు సొంత ఆదాయాలు ఏ విధంగా వస్తాయని చెప్పే ఆలోచనలు చేసుకుని చేస్తూ వుంటారో అదే విధంగా అందరూ వుండాలంటే ఎట్లా . (చప్పట్లు )

(అంతరాయం)

fine, fine కాగ్ నివేదికల ప్రకారం మీరు అధికారంలో వున్నప్పుడు దుర్వినియోగం అయినవని చూపించి వారు రిపోర్టు ఇచ్చారు.

మ. 12.30

(శ్రీ పి. యాదగిరి నుంచి అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : కాగ్ నివేదిక గురించి మాట్లాడాలంటే మేము సిద్ధమే. కాగ్ నివేదిక ప్రకారం మీరు అధికారంలో ఉన్నపుడు దుర్వినియోగం అయిందని ఇచ్చిన రిపోర్టులో రూ.4,500 గురించి డిస్కషనుకు అయినా మేము సిద్ధమే. మేము అధికారంలోకి వచ్చాక ఎల్లంపల్లిలో రూ.350 కోట్లు అన్ఇంటెన్షనల్గా కాంట్రాక్టర్సుకు బెనిఫిట్ అయిందేమో, దాని మీద కూడా చర్చకు మేము సిద్ధమే. CAG is a Constitutional authority. దాని పైన అపీల్సు పబ్లిక్ అకౌంట్సు కమిటీకి ఉంటుంది. ఆ కమిటీలో గౌరవ సభ్యులు మెంబర్లుగా ఉంటారు. దానికి ఛైర్మన్ యనమల రామకృష్ణుడు గారు. We will have a detailed discussion. ఆ విధంగా మొత్తం చూపించి, ఎవరు పొరబాట్లు చేసినా, ఎవరు తప్పు చేసినా వారిని క్షమించాల్సిన అవసరం మాకు లేదు. తప్పు చేసిన వాళ్లు మా చిన్నాన్న కొడుకులు కాదు.

అధ్యక్షా, మేము ప్రాజెక్టులు మొదలు పెడతామంటే నీళ్లు ఎక్కడివన్నారు. నిధులు ఎక్కడివన్నారు. భగవంతుడు నీళ్లిస్తున్నాడు. ప్రతి సంవత్సరం వేల టిఎంసిల నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నాయి. వాటిని నిలబెట్టుకుంటే చాలు. నిధులు కూడా కావలసినన్ని వస్తున్నాయి. ఇబ్బంది లేదు. ఈ సంవత్సరం రూ.16,500 కోట్లు ఇరిగేషనుకు బడ్జెటు ఏర్పాటు చేసుకున్నాం 2008-09 కి. తర్వాతి సంవత్సరానికి రూ.20 వేల కోట్లు ఏర్పాటు చేసుకోగలుగుతాము.

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

భూములు అమ్మింది మీరే కదా. అప్పనంగా మీరు రూ.25 వేలకు, 50 వేలకు అప్పగించారు. మేము పారదర్శకంగా అమ్ముతున్నాం. అదే మీకు, మాకు తేడా. ఈ టెండరు సిస్టంలో కూడా ఎక్కడైనా క్రాస్ ఎస్కలేషన్ లేకుండా ప్రతి ప్రాజెక్టు కూడా 3 సంవత్సరాలు, 4 సంవత్సరాలు, 5 సంవత్సరాలలో పూర్తి కావాలని ఆ విధంగా చేస్తున్నాము. మరిచిపోయాను, ప్రాణహిత, చేవెళ్ల, దుమ్ముగూడెం టెయిల్ పాండ్సు గురించి కూడా చెప్పాలి. మోడర్నయిజేషన్. కాటన్ కట్టిన ప్రాజెక్టులు. కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టా, నాగార్జున సాగరు ఆయకట్టు, ఇవన్నీ దాదాపు రూ.12 వేల కోట్లతో మాడర్నయిజేషను చేస్తున్నాము. ఇవన్నీ మొదలు పెట్టాము. ఒరిజినల్గా అనుకున్న రూ.46 వేల కోట్లు 30 ప్రాజెక్టుల కైతే. పెరిగినవి 44 ప్రాజెక్టు లైతే లక్ష కోట్లకు పైగా ఖర్చు అవుతుందని అంటే, రూ. 46 వేల కోట్లు కాకుండా ప్రాణహిత, చేవెళ్ల రూ.18 వేల కోట్లు కాకుండా దుమ్ముగూడెం టెయిల్ ఎండ్ రూ.9 వేలు కాకుండా మాడర్నయిజేషన్ రూ.12 వేల కోట్లు కాకుండా గోదావరి కరక

ట్టలు, కృష్ణా కరకట్టలు, వంశధార కరకట్టలు, నాగావలి కరకట్టలు ఇవి కాక కొత్త ప్రాజెక్టులు ఇవన్నీ కలిపి ఈ మేరకు వచ్చాయి. 3,4,5 సంవత్సరాల కాల పరిమితి విధించుకుని ఆ విధంగా అమలు చేయబోతున్నాం. ఆ విధంగా చేయగలుగుతున్నాం అంటే, ఇప్పటికి మొదలు పెట్టిన 74 ప్రాజెక్టులలో ఇప్పటికి 12 ప్రాజెక్టులు పూర్తి చేశాము. వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరుకు మరో 27 ప్రాజెక్టులు పూర్తి చేస్తాము. 74 లో మొత్తం 39 ప్రాజెక్టులను పూర్తి చేస్తే ఇంకా ఎన్ని మిగిలి వుంటాయి? మరొక 35.

ఇంతకు ముందున్న పరిస్థితికి ఇప్పటికి పరిస్థితులు చూడండి. కాస్ట్ ఓవర్ రన్ వచ్చేది. ప్రాజెక్టులు మొదలు పెట్టేక ఎన్ని సంవత్సరాలు పట్టేయి? ఉదాహరణకు వంశధార ప్రాజెక్టు స్టేజి వన్ రూ.8 కోట్ల 78 లక్షలతో 1969-70లో మొదలు పెట్టారు. పూర్తి అయ్యే వరకు 2004-05కు రూ.113 కోట్లు అయింది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు 1981లో రూ.76 కోట్లతో మొదలు పెడితే రూ.762 కోట్లతో పూర్తి అయింది. సర్ ఆర్థర్ కాటన్ బరాజ్ రూ.26 కోట్లుతో 1969లో గోదావరి మీద ధవళే శ్వరం వద్ద రీబిల్డింగ్ పూర్తి అయ్యే సరికి 1983లో రూ.70 కోట్లు అయింది. అట్లాగే నాగార్జున సాగరు ప్రాజెక్టు 1960 లో ప్రారంభమైతే రూ.91 కోట్లతో మొదలు పెడితే రూ. 1300 కోట్లుతో పూర్తి అయింది. ఎ.ఎమ్.ఆర్ ప్రాజెక్టు ఇన్‌క్లూడింగ్ టన్నెల్ రూ. 480 కోట్లతో ప్రారంభించి 1983 లో పూర్తి అయ్యేసరికి రూ. 4,200 కోట్లు అవుతోంది. శ్రీశైలం రూ. 45 కోట్లతో 1963లో ప్రారంభమైతే 1984వ సంవత్సరంలో రూ.524 కోట్లు అయింది. ఏలేరు రిజర్వాయరు త్వరగా పూర్తి అయిందని అనుకు న్నారు. రూ. 107 కోట్లతో 1979లో ప్రారంభమైతే 1992వ సంవత్సరానికి రూ. 334 కోట్లు అయింది. ఆ విధంగా ప్రతి ప్రాజెక్టుకు కాల పరిమితి విధించుకోలేకపోయాము. ఇ.పి.సి. టైమ్ కాంట్రాక్టు కాలేదు కాబట్టి కాస్ట్ ఓవర్ రన్, టైమ్ ఓవర్ రన్ జరిగింది. ఇ.పి.సి అంటే ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు బాధ్యత ఇచ్చి, డిజైన్స్ అప్రూవల్ వరకూ గవర్న మెంటు కంట్రోల్‌లో పెట్టుకుని, కాస్టు ఓవర్ రన్ లేకుండా స్టీలు, సిమెంటుకు సంబంధించి ఎస్కలే షను ఇచ్చి, రెండు సంవత్సరాలంటే రెండు సంవత్సరాలు, 3 సంవత్సరాలంటే 3 సంవత్సరాలు, 4 సంవత్సరా లంటే 4 సంవత్సరాలలో పూర్తి కావాలి. అలాగే రూ.12 వేల కోట్లతో పోలవరం పనులు జరుగుతున్నాయి.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు పోలవరం కనక పూర్తి చేస్తే నాకు సన్మానం చేస్తానన్నాడు. పూర్తి కాకూడదని ఆయన ఆశ. ఏదో విధంగా పోలవరానికి అడ్డు పడే ప్రయత్నం బాగా చేశారు అధ్యక్షా. ఆఖరుకి సంవత్సరంన్నర కాలం ప్రాజెక్టు పనులు ఆపేశారు. పనులు జరగలేదు. ఈ రాష్ట్రానికి సంబంధించిన రాజకీయ నాయకులే ఈ రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టు లను అడ్డుకున్న చరిత్ర మన రాష్ట్రానిది.

అధ్యక్షా, ఇటువంటి అడ్డంకులను అధిగమించగలిగాము. పోలవరం ప్రగతిపథంలో ముందుకు సాగుతోంది. అన్ని క్లియరెన్సులూ వచ్చాయి, except wild life clearance. That has to be given by Supreme Court. దానికి సంబంధించి అన్ని ప్రిలిమినరీ రిపోర్టులు మనకు అనుకూలంగా ఉన్నాయి. ఏ విధమైన ఇబ్బందీ లేదు. మనమందరం ఆశిస్తున్నట్లు పోలవరం 3-4

సంవత్సరాలలో పూర్తి అవుతుంది. ఆ రోజు I am very definite that చంద్రబాబు నాయుడు తన మాట నిలబెట్టుకుంటాడని నేను ఆశిస్తున్నాను. మాట మీద ఉండడా?

For record sake, ఇప్పటికి పూర్తి చేసిన ప్రాజెక్టులు, వచ్చే మార్చికి పూర్తి చేయవలసిన మరొక 27 ప్రాజెక్టుల గురించే చదువుతాను, మొత్తం 74 లిస్టు కాకపోయినా. ఈ 3 సంవత్సరాలలో పూర్తి చేసినవి, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నిజామాబాదు. ఆలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిజామా బాద్. వెలిగల్లు, కడప. రామతీర్ధం బేలన్సింగ్ రిజర్వాయరు, సుద్ద వాగు. పెద్ద గడ్డ, సూరంపాలెం, కొవ్వాడ కాలవ, పెద్దేరు, మద్దివలస, స్వర్ణముఖి బరాజ్, చాగల్నాడు లిఫ్ట్ ఇరిగేషను స్కీము. ఈ 12 స్కీములను పూర్తి చేయగలిగాము. ఇక వచ్చే మార్చికల్లా పూర్తి కావలసిన 27 ప్రాజెక్టులు ఈ విధంగా ఉన్నాయి. బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార ప్రాజెక్టు ఫేజ్ 1, ఫేజ్ 2, తోటపల్లి బరాజ్, వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు జంజావతి ప్రాజెక్టు.

మ.12.40

తోట వెంకటాచలం పుష్కరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, భూపతిపాలెం, తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, కె.ఎల్. రావు పులిచింతల ప్రాజెక్టు, తెలుగు గంగ ప్రాజెక్ట్, మోడ్రనైజేషన్ పులివెందల బ్రాంచ్ కెనాల్, చిత్రావతి రైట్ మెయిన్ కెనాల్, లింగాలకెనాల్, జిఎన్ఎస్ఎస్. మోడ్రనైజేషన్ ఆఫ్ మైలవరం కెనాల్, ఎస్.ఆర్.బి.సి., గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, కందుల ఓబుళరెడ్డి, గుండ్లకమ్మ ప్రాజెక్టు, సోమశిల, చౌటుపల్లి హనుమంతరెడ్డి ఎల్.ఐ. స్కీమ్, జె. చొక్కారావు జి.ఎల్.ఐ.ఎస్., పాలెంవాగు, గొల్లవాగు, నీల్వాయి, కిన్నెరసాని, కొమరంభీమ్, మత్తడి వాగు. ఇప్పటికి ,ఈ నాలుగు సంవత్సరాలుగా 14 లక్షల ఎకరాల ఆయకట్టు క్రియేట్ చేశాము.

శ్రీ పి. యాదగిరి : దేవాదులకు పగుళ్లు పడ్డాయి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి : మీరెప్పుడూ, ఈ విధంగా అబద్ధాలు చెప్పే బ్రతకాలని ఆలోచన చేస్తుంటారా అయ్యా. దేవాదులలో పోయిందేమిటి. కఫ్ హోల్డింగ్ పడిపోతే, ఫ్లై ఓవర్ పడిపో యిందని అన్నారే. దేవాదులలో పోయింది ఒక మ్యానుఫోల్డింగ్ కప్పు. ఒక ఇన్స్పెక్షన్ హోల్‌కి సంబంధించి, మనుషులు పోవడానికి ఉన్న హోల్‌లో, వెల్డింగ్ సక్రమంగా లేక అది లేచిపోయింది. దానికి దేవదులే కొట్టుకుపోయినట్లు మీరు మాట్లాడారు. అది ఎంత చిన్న సమస్య అంటే, కేవలం 12 గంటల్లోనే రెక్టిఫై అయింది. అతి చిన్న సమస్య. దీనిపై ఒక రోజు అసెంబ్లీలో, ఒక రోజు కౌన్సిల్‌లో గొడవ.

(అంతరాయం)

ఈ రాష్ట్రం వ్యవసాయంలోనూ, నీటి పారుదలా రంగంలోనూ అభివృద్ధి పథంలో ముందుకు పోతోంది. అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇండస్ట్రీ మరియు ఐ.టి. రంగంలో ముందుకు వెళుతోంది. రాష్ట్రంలో జి.డి. పి.లో కేవలం 15% మాత్రమే ఇండస్ట్రీస్ నుండి వస్తున్నది. దానిని 30%నికి పెంచగలిగితే చాలా బాగుంటుందనే ఆలోచనతో ప్రయత్నం చేస్తున్నాము. అందులో భాగంగా చాలా ఇనీషియేటీవ్స్ తీసు కొన్నాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎస్.ఇ.జెడ్.లను ఏర్పాటు చేస్తున్నాము. ప్రతి జిల్లాకి ఎయిర్‌పోర్టు ఉండా

లని, కోస్తా, ఆంధ్రా ప్రాంతంలో ఒక్క విజయనగరం తప్ప అన్ని జిల్లాలలకు సీపోర్టులు ఉండాలని, నేచురల్ గ్యాస్ కనెక్టివిటీ తెచ్చు కోవాలి. మంచి క్వాలిటీ ఇన్‌స్టిట్యూషన్స్‌ని ఏర్పాటు చేసుకోవాలన్నది కూడా ఇందులో భాగమే. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై బాగా ఖర్చు చేసుకోగల్గుతున్నాము. గ్రామాలకు సంబంధించే కాదు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే , మునిసిపాలిటీలకు సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కూడా రూ.5300 కోట్లు కేవలం మునిసిపాలిటిలకు సంబంధించిన JNNURM కార్యక్రమాలు జరుగు తున్నాయి. ప్రతి మునిసిపాలిటిలో మంచినీటి సమస్య తీర్చడానికి రూ.30 కోట్లు, 60 కోట్లు, డ్రైనేజీ సమస్య తీర్చడానికి రూ.50 కోట్లు, 60 కోట్లు ఖర్చు చేస్తున్నాము. హైదరాబాద్‌కి సంబంధించిన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అయితే, ఔటర్ రింగ్‌రోడ్డులో దాదాపు మూడు వేల కోట్ల రూపాయల పనులు జరుగు తున్నాయి. Subject to correction. హైదరాబాద్‌లో రాజీవు గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వచ్చే 16న ఇనాగరేట్ చేయడానికి సిద్ధంగా ఉంది. మరో మూడు నాలుగు సంవత్సరాల్లో, కృష్ణపట్నం, గంగవరం పోర్టు, రెండూ ఇనాగరేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ప్రతిచోట పెరుగుతున్న ప్రపంచీకర ణవల్ల, మన దేశానికి ఉన్న అత్యంత గొప్ప సంపద మానవ వనరులు సక్రమంగా వాడుకోవాలంటే, మనకు ఇండస్ట్రిలైజేషన్ పెరగాలి, ఉద్యోగ అవకాశాలు పెరగాలి. మనకు 997 కి.మీ పెద్ద సీ కోస్టు ఉంది. ప్రతి జిల్లాకు ఒక సీ పోర్టు వస్తే, దీన్ని బేస్ చేసుకొని చేస్తే, ఇండస్ట్రిలైజేషన్ బాగా జరగడానికి అవకాశం ఉంటుంది. గ్రోత్ యాక్టివిటీలకు, గ్రోత్ కారిడార్స్ కావాలంటే, అక్కడ సీ కోస్టు అయినా ఉండాలి, లేక ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అయినా ఉండాలి. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు వస్తోంది. కాబట్టి ఇంకా గ్రోత్ జరగడానికి అవకాశం ఉంటుంది. మన రాష్ట్రానికి సంబంధం లేక పోయినా,ప్రక్కన ఉన్న బెంగుళూరులో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వస్తోంది. మన అదృష్టం కొద్దీ అది బెంగుళూరుకి నార్థన్ సైడ్ తెచ్చారు. కాబట్టి, అక్కడికి మన బార్డర్, 65 కి.మీ ఉంటుంది. కాబట్టి దాన్ని బేస్ చేసుకొని ఇక్కడ కూడా ఇండస్ట్రిలైజేషన్ ఇక్కడ కూడా గ్రోత్ ఏరియాస్ తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. అది ప్రయత్నం చేస్తున్నాము. చెన్నై ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టుని బేస్ చేసు కొని, కృష్ణపట్నం సీ పోర్టు బేస్ చేసుకొని, తడ, సత్యవేడు ప్రాంతాల్లో బాగా ఇండస్ట్రియలైజేషన్ చేయ డానికి ప్రయత్నం చేస్తున్నాము. కాకినాడలో వచ్చే గ్యాస్ అవేలబిలిటీని బేస్ చేసుకొని, కాకినాడ నుండి విశాఖపట్టణం వరకు గ్రోత్ కారిడార్ ఏర్పాటుచేసుకొని, అక్కడ రిఫైనరీలు, స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేసుకొనే ప్రయత్నం చేస్తున్నాము. స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేస్తున్నామంటే, రైతు లకు సంబంధించిన భూములు తీసుకొని ఎస్.ఇ.జడ్‌లు ఏర్పాటు చేస్తారా అని ప్రతిపక్షాల వారు అంటు న్నారు. రైతుల భూములను ఎక్కడా ఇండస్ట్రీలకు వాడుకోవాలన్న ఉద్దేశ్యం లేదు. తప్పనిసరిగా ఎక్క డైనా వాడుకోవాల్సి వస్తే.... వీలైనంత వరకు మెట్ట ప్రాంతాల్లోనే ఇండస్ట్రీస్ ఎక్కువగా రావడానికి ప్రయ త్నంచేయాలి. పోర్టు దగ్గర మెట్ట ప్రాంతం లేకపోతే తప్పని సరిగా అక్కడ అక్వైర్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎక్కడ భూమి అక్వైర్ చేసుకోవాల్సి వచ్చినా, రైతులకు కావాల్సినంత కాంపెన్సేషన్‌ని ఇచ్చి , ఇరిగేషన్ ప్రాజెక్టులకు కానీ, ఎస్.ఇ.జడ్స్ కానీ, మరొక దానికి మూడున్నర లక్షల ఎకరాల భూమిని అక్వైర్ చేసినా, ఏ ఒక్క రైతు కూడా, ఒక్క విషయంలో కూడా కోర్టులకు వెళ్ల లేదంటే that it self shows రైతుల యొక్క కన్‌సెంట్ వచ్చిందా, లేదా అర్థమౌతుంది. వీరు అధికారంలో ఉన్నప్పుడు ఎస్.ఇ.జడ్‌లు కావాలంటారు. చంద్రబాబునాయుడు. I am quoting Letter written by Sri N. Chandrababu Naidu to Sri Jaswanth Singh, the then Hon'ble Minister in the Union Government stating that I have also been to the countries like United States of America (USA), Dubai, Singapure wherein I have observed that Special

Economic Zones were established for the promotion of Industries and that they are achieving considerable progress. వీటి విశేషాలను నేను విదేశాలకు వెళ్లి చూసి వచ్చాను. ఎస్.ఇ.జడ్.లకు సంబంధించిన కొన్ని రాయితీలను మొదలైన వాటిని ఇవ్వమని వ్రాశారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జస్వంత్‌సింగ్ ఫైనాన్స్ మంత్రిగా ఉన్నారు. ఆ రోజు ఆయన అడిగినా వారు చేయలేదు. ఈ రోజు అధికారంలోకి వచ్చిన యు.పి.ఏ ప్రభుత్వం ఏదో చేస్తోంది. ఇప్పుడు ఎస్.ఇ.జడ్స్ పెట్టవద్దని అంటారు.

శ్రీ వై.వి. బాబూరాజేంద్ర ప్రసాద్ : మేము కావాలనే అంటున్నాము. వద్దని అనడం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మీ గుండెమీద చెయ్యి వేసుకొని చెప్పండి. కొత్తగా పరిశ్రమలు వచ్చే పరిస్థితి ఈ రోజు కనిపిస్తున్నాయా లేదా. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 9 సంవత్సరాల్లో కనిపించిందా. మీరే చెప్పండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే వచ్చింది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ఏమి వచ్చింది. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టా? ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి సంబంధించి ఎన్ని సక్సెస్‌లు అధ్యక్షా. ఈ రాష్ట్రానికి సంబంధించి, ఆటోమోబాయిల్ సెక్టర్‌లో ఇంతకు ముందు అసలు గ్రోత్ లేకుండా ఉండేది. ఈ రోజు ఆటోమెబాయిల్ సెక్టర్‌లో క్యాపెరో, బ్రీచింగ్‌టన్, ఎమ్ఆర్ఎఫ్ అనే కార్ల ఫ్యాక్టరీ వస్తోంది.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : వోక్స్ వ్యాగన్..వోక్స్‌వ్యాగన్..

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ఓక్స్‌వ్యాగన్ ఆ అకౌంట్ కూడా మీదే. ఓక్స్‌వ్యాగన్‌కి సంబంధించిన షూస్టర్ మీ చంద్రబాబునాయుడు గారి ఫ్రెండే. మీరు ఇచ్చిన ఆనవాయితీనే కంటిన్యూ చేయాల్సి వచ్చింది కాబట్టి చేశామంతే. సెమీ కండక్టర్ పాలసీ తీసుకు వచ్చాము. నాలుగు సెమీ కండక్టర్స్ వస్తున్నాయి.

మ.12.50

4 సెమీ కండక్టర్లు వస్తున్నాయి. రిఫైనరీస్ కాకినాడలో ఒకటి తీసుకు రావడం జరుగుతోంది. విశాఖపట్నం ఒక స్టీల్ ప్లాంట్ ఎక్స్‌పాన్షన్ ప్లాంటు తీసుకు వస్తున్నాము. టెక్స్‌టైల్స్‌కి సంబంధించిన కొన్ని పరిశ్రమలు వస్తున్నాయి. ఓ మై గుడ్. ఎన్ని పరిశ్రమలు వస్తున్నాయో? గుంటూరులో దాదాపు 50 స్పిన్నింగ్ మిల్స్ వస్తున్నాయి. ఎస్ఇజెడ్, మార్బుల్ ఫ్లోలరింగ్ నెల్లూరు దగ్గర , జయ వెంకట రామా గోకుల్ ఎక్స్‌పోర్ట్స్, ఎక్స్‌పోర్ట్స్ సిండికేట్ .... ఇలా చదువుతూ పోతే చాలా వున్నాయి. ఆల్‌మోస్ట్ 20 మేజర్ ఇండస్ట్రీస్ , ఫార్మా ఇండస్ట్రీస్, బయోటెక్ సెక్టారులో 12 ఇండస్ట్రీస్ ఇంక్లూడింగ్ మల్టీ నేషనల్స్, డిఎన్ఏ బయోటెక్ కు సంబంధించి, స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి

విశాఖపట్నంలో ఒకటి తీసుకు రావడం జరిగింది. నిజంగా ఈ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఇక్కడ స్థాపించడం కోసం దాదాపు 19 మంది అసువులు బాసారు. తమ ప్రాణాలు త్యాగం చేశారు. ఆనాడు మనం ''విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు'' అంటూ మనం అందరం కూడా రోడ్లమీద తిరిగాం .

శ్రీ దాడి వీరభద్ర రావు: క్యాపిటివ్ మైన్ హక్కు ఇవ్వలేదు.

డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అది కూడా ప్రాసెస్‌లో ఉంది వియార్ డూయింగ్. ఎందుకు తొందర పడుతున్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ ఆరోజు ఉద్యమాలు చేసి విశాఖ ఉక్కును మనకు ఇవ్వాలంటూ ఇందిరమ్మగారిని ఒప్పించి , అక్కడ 19 వేల ఎకరాల భూమిని ఇప్పించుకుని విశాఖ స్టీల్ ప్లాంటును ఇంత పెద్ద ఫ్యాక్టరీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ విధంగా అది రావాలంటే మనందరం ఎంత కష్టపడితే అది వచ్చింది? ఈ రోజు కడపలో బ్రహ్మిణీ స్టీల్సు విశాఖకు అనుబంధంగా తీసుకోవడం జరిగింది. కాని విశాఖ స్టీల్ ప్లాంటు కొరకు కష్టపడినంత అవసరం లేకుండానే దీనిని మనం తీసుకోవడం జరిగింది. ఇందులో ఒక్క ఎకరా భూమిని కూడా రైతును డిస్‌గైజ్ చేయకుండా 10 వేల ఎకరాల భూమిని ఎందుకూ కొరగాకుండా, ఊరికే పడి ఉన్న దానిని తీసుకుని చేస్తుంటే, తెలుగుదేశం పార్టీ వారు చాలా పెద్ద ఉద్యమాలు చేశారు. తప్పులు చేస్తున్నాం అనానర్లు ఇంకోటి, ఇంకోటి రకరకాలుగా అన్నారు. దీని గురించి కొనిన వార్తా పత్రికలు ఏమేమో రాశాయి. అవి మనేం ఇచ్చిన భూమిలో సెలఏర్లు పారుతున్నాయట, నెమళ్లు నాట్యమాడుతున్నాయట. లేళ్లు పరుగులెత్తుతున్నాయట.. కోయిలలు కూస్తున్నాయట. నిజానికి అక్కడ తొండలుకూడా గుడ్లనుపెట్టనటువంటి ప్రదేశం అది. నేను రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపక్షాల నాయకులను ఒక టీం గా చేసి అక్కడకు పంపిస్తే అప్పుడు ఆ ప్రతిపక్ష నాయకులంతా కూడా ఇక్కడ ఫ్యాక్టరీ పెట్టడం కోసం భూమిని ఇవ్వడం నూటికి నూరుపాళ్లూ సమ్మతే, కరెక్టే అన్నారు. అంటే విమర్శలు చేసిన వారు ముఖాలు ఎక్కడ పెట్టుకునానరో దయచేసి వారినే అడగండి.

మైనింగ్ లీజుకు ఇస్తే, ఆ విధంగా లీజుకు ఇవ్వడం అన్నది గవర్నమెంటు ప్రియారిటీ కాదు. దాని ద్వారా వచ్చే మినరల్సు ద్వారా ఫ్యాక్టరిలు పెట్టించే ప్రయత్నాలు చేసి ఒక ఫ్యాక్టరీ పెట్టిస్తే, అదీ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లాంటి దానిని పెడితే , సంవత్సరానికి దాని ద్వారా ఎంతో ఆదాయం వస్తుంది. పన్నుల ద్వారా సంవత్సరానికి రూ. 700 కోట్లు వస్తుంది. దీని ద్వారా ఇండస్ట్రియలైజేషన్‌కు ఊతం ఇచ్చే ప్రయత్నం మేం చేస్తే, ఈ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు ఈ బ్రాహ్మిణీ స్టీల్సు కూడా రాజశేఖర రెడ్డి గారిదేననే పరిస్థితికి వచ్చారు.

ఇంతా చేస్తే మన రాష్ట్రానికి సంబంంధించిన ఇనుప ఖనిజాల ఉత్పత్తి కేవలం కర్ణాటక రాష్ట్రంలో వచ్చే ఇనుప ఖనిజ ఉత్పత్తులలో 10 శాతం మాత్రమే ఉందన్న విషయం మనం తెలుసుకోవాలి.

(అంతరాయం)

రాజేంద్ర ప్రసాద్ గారూ మీరు కూడా పోయి చేసుకోండి నేను వద్దు అన్నానా? ఇక్కడ 18 సిమెంటు ఉత్పత్తి రంగ సంస్థలకు సంబంధించిన సంస్థలు వచ్చాయి. నిజంగా ఇండస్ట్రియలైజేషన్‌కు

అంతకు ముందు చాలా ఇబ్బందిగా ఉండేది ఒక్క పరిశ్రమ రావాలంటే వచ్చేది కాదు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా మూతపడ్డాయి.

గవర్నమెంటుకు సంబంధించి కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు, కోపరేటివ్ షుగర్ మిల్స్ తెగనమ్ముకున్నారు. అంతకు ముందు ఉన్న ప్రభుత్వాలలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెగనమ్ముకున్నారు. ఈఅధ్యక్షా, తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్క కొత్త ఫ్యాక్టరీ కూడా రాలేదు. పరిశ్రమలు అన్నీ మూతపడ్డాయి. ఈ రోజు పరిశ్రమలు వస్తున్నాయి. మేం వారికి ఇన్సెంటివ్‌లు ఇస్తున్నాము. భారత దేశంలో గడచిన 3 లేక 4 సంవత్సరాలలో ఇండస్ట్రీస్ పవర్ టారిఫ్‌ను తగ్గించిన ఘనత కేవలం ఆంధ్ర ప్రదేశ్‌ది మాత్రమే పెద్ద రాష్ట్రాలు ఉన్నప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే ఈ ఘనత సాధించింది. భారత దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానిది లోయెస్ట్ పవర్ టారిఫ్ అధ్యక్షా.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 సంవత్సరాలలో పేదవారికి సంబంధించిన గృహావసరాలను గురించి మేం ఎన్నికలలో ప్రజలకు వాగ్దానం చేసినట్లుగా కరెంటుకు వారు చెల్లించే డబ్బును తగ్గించాము. ఈ రోజు 15 యూనిట్సు ఉన్న చోట బిల్లు అంతకు ముందు రూ. 50 చెల్లించాల్సి వచ్చేది, ఇప్పుడు దానిని రూ. 30 లకు తగ్గించాము. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రంగంలోనూ కూడా పెంచలేదు. కమర్షియల్ గానీ ఇంక ఎక్కడా కూడ పెంచేదు. ఆ విధంగా కాబట్టి ఈ రోజు ఉపయోగం ఉండటంతో బాగా పరిశ్రమలు వస్తున్నాయి. ఆ విధంగా రావడానికి అవసరమైన, తగిన క్లైమెట్‌ను మేము ఏర్పాటు చేయడం జరిగింది.

(అంతరాయం )

అధ్యక్షా, కొంత మంది కేవలం పబ్లిసిటీ కోసం చేసుకుని అవార్డులు తెచ్చుకుంటారు. పార్ట్నర్‌షిప్ సమ్మెట్‌కు పెట్టి ఒక్క దానికి రూ. లక్షన్నర అన్నారు. ఇండస్ట్రీస్ అన్నారు. కాని వారు అవార్డులు తెచ్చుకున్నారు తప్ప వారు అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో రూ. 5 వేల కోట్ల విలువ గల పరిశ్రమలు కూడా రాలేదు. ఇప్పుడు మేం అధికారంలోకి వచ్చిన దాదాపు ఈ 4 సంవత్సరాలలో రూ. 14 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన పరిశ్రమలు వచ్చాయి. ఇంకా పైప్‌లైన్స్‌లో రూ. 60 లేక 60 కోట్ల కు సంబంధించిన పైప్‌లైన్సు ఉన్నాయి. అలాగే ఇంకా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ చాలా ఉన్నాయి. చిన్నచిన్న పెట్టుబడులు పెట్టి ఫ్యాక్టరీలు నడిపించే వారికి వారి పెట్టుబడిపై కూడా 3 శాతం వడ్డీ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాను. పావులా వడ్డీ కి సంబంధించి ఇంతకు ముందు ఎవరైనా ఎక్కడైనా ఈ విధంగా చేయాలని అనుకున్నారా?

ఐటికి సంబంధించి అభివృద్ధిని టిడిపి వారు అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో టోటల్ ఎక్స్‌పోర్ట్స్ ఎంత ఉందంటే, రూ. 525 కోట్లు మాత్రమే. అంతకువ ముందు వారు 10 సంవత్సరాల పరిపాలనను కూడా కలిపి చూస్తే రూ. 525 కోట్లు మాత్రమే ఉంది. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఐటి ఎక్స్‌పోర్ట్సు మరుసటి సంవత్సరంలోనే 8,270 కోట్ల రూపాయలు అయింది. తర్వాత సంవత్సరం రూ. 12,521 కోట్లు, పోయిన సంవత్సరం రూ.

18,582 కోట్లు. ఈ సంవత్సరం మార్చికల్లా అది రూ. 25 వేల కోట్లు అవుతున్నది. రూ. 5 వేల కోట్లు ఎక్కడ? రూ. 25 వేల కోట్లు ఎక్కడ?

(అంతరాయం )

మొక్క మీరు కాదు నాటింది. భారత దేశానికి సంబంధించిన మొట్టమొదటి ఎస్‌టిపి సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్ అని 1991 వ సంవత్సరంలో వచ్చింది. 1980 సంవత్సరంలో ఈ రాష్ట్రంలో కంప్యూటర్ మెయిన్టెనెన్సు కార్పొరేషన్ వచ్చింది. సాధారణంగా ఎక్కడైనా కూడా ఇటువంటి మేజర్ కంపెనీలు వచ్చినప్పుడు, రాష్ట్రంలో బాగా ఎక్కువగా స్థానికంగా పరిశ్రమలు వస్తాయి. మన రాష్ట్రంలో కూడా ఐడిపిఎల్ సంస్థ ఇక్కడ ఉంది కాబట్టే, ఈనాడు అది ఫార్మాస్యూటికల్సు కేపిటల్ సిటీగా అయింది మన ఆంధ్రప్రదేశ్. భారత దేశంలో ఈ ఫార్మా కేపిటల్ సిటీ కావడానికి కారణం ఈ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఐడిపిఎల్‌ను స్థాపించడమే. పబ్లిక్ సెక్టార్సుకు సంబంధించిన ఇనిసియేషన్ ఉంటే దానిని బట్టి ఇతర చాలా ప్రైయివేటు సెక్టార్సు వస్తాయి. రూ. 10 పబ్లిక్ సెక్టార్ ఇన్వెస్టిమెంట్సు వస్తే ప్రైయివేటు సెక్టార్సు రూ. 40, 50, 100 కోట్లు విలువ గల ప్రైయివేటు సెక్టార్ ఇండస్ట్రీస్ వస్తాయి.

మ.1.00

ఆ విధంగా Computer maintenance Corporation ఈ రాష్ట్రంలో 1980వ సంవత్సంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు స్తాపించినాయి. దానివల్ల ఐ.టి.ఐకి సంబంధించిన గ్రోత్ వస్తుంది. మొట్టమొదట యస్.టి.పి 1991లో వచ్చింది. ఆ విధంగా చంద్రబాబు నాయుడు గారికి ఏమైనా క్రెడిట్ ఇయ్యాల్సి వస్తే. ఎక్కడ ఇవ్వాలి అంటే, 1994-95, 1995-96 సంవత్సరంలో ఆయన ముఖ్యమంత్రైన క్రొత్తలో. మనకు ప్రక్కనున్న కర్నాటకకు ఐ.టి ఎక్స్‌పోర్టులో తేడా కేవలం రూ.120 నుండి రూ.130 కోట్లు మాత్రమే ఉన్నది. కాని, ఇవ్వాళ తేడా పదుల వేల కోట్ల రూపాయలలోకి పోయింది. దానికి ఏమైనా క్రెడిట్ ఇవ్వాల్సివస్తే, చంద్రబాబు నాయుడుకి ఇవ్వాలి. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న చివరి సంవత్సరం వరకు కూడా. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఐ.టి ఎక్స్‌పోర్ట్స్, మొత్తం దేశానికి సంబంధించిన ఐ.టి ఎక్స్‌పోర్ట్స్‌లో కేవలం 9 శాతమే ఉన్నాయి. దేశం మొత్తంలో వంద రూపాయలు ఐ.టి ఎక్స్‌పోర్ట్స్ జరిగితే. అందులో రు.9 మాత్రమే ఐ.టి ఎక్స్‌పోర్ట్స్ 2003-04వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ చేయగలిగింది. అంటే మన జనాభా 8 శాతం ఉంటుంది. మన జనాభా కంటే కొంచెం ఎక్కువ. కాని, ఇవ్వాళ ఆ 9 శాతం ఈ 3 ½ సంవత్సరాలలో 14 శాతం అయ్యింది. భారత దేశం చేస్తున్న ఐ.టి ఎక్స్‌పోర్ట్స్‌లో 14 శాతం మనం చేస్తున్నాం. ఆ ఘనత కూడా మీదేనా?

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్ః మీరు ఆరోజు ప్రతిపక్షంలో వుండి, కంప్యూటర్లు కూడు పెడతాయ అని తీవ్రంగా విమర్శించారు.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఐ.టి ఫలితాలు కూడా పెద్దవాళ్లకు పోకూడదు. సామాన్యులకు చేరాలి. సామాన్యులకు చేర్పించే ఏర్పాటు ప్రస్తుతం మేము చేస్తున్నాం. ఉదాహరణ,

ఐరిస్ రేషన్ కార్డ్స్, ఎన్.ఆర్.ఇ.జి.పి సంబంధించిన అకౌంట్స్, స్మార్ట్ కార్డ్స్, అందరికీ బ్యాంక్ అకౌంట్స్. ఇవన్నీ ఐ.టి ద్వారా వచ్చే మేళ్లు సామాన్యులకు చేర్పించేటట్లు.

మిష్టర్ ఛైర్మన్: రాజేంద్ర ప్రసాద్ చెప్పనివ్వండి. విశ్వామిత్రుడి దగ్గర నిక్షత్రుండి పెట్టేఉంటారు. మీరు అట్లాగే, ముఖ్యమంత్రిగారిని చెప్పనియండి.

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్: పండ్లన్నీ వారివి, కాయలన్నీ మావి అంటున్నారు అధ్యక్షా.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్రం ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తుంది. ఎందుకంటే, ఎక్కడైన కూడా ఏవిధమైన అభివృద్ధి కావాలన్నా కూడా అన్నింటకంటే ప్రధానంగా మంచి శాంతి భద్రతలు పరిరక్షించబడుతున్నాయి, ఆ ప్రాంతంలో అని పేరు తెచ్చుకోవాలి. ఈ హౌస్‌లో ఉన్న ఏ ఒక్కరినైనా అడగండి. ఈ మూడున్నర సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో నక్సలైట్లకు సంబంధించి శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం సాఫల్యం చెందిందా, లేదా. మీ గుండెమీద చెయ్యివేసుకొని, ఎవరినైనా చెప్పమనండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: హోమ్ మినిష్టర్ గారి ప్లాట్ కాపాడలేకపోయారు సార్.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, భారత దేశంలో ప్రతి ఇతర రాష్ట్రం కూడా ఆంధ్ర ప్రదేశ్‌ని చూసి నేర్చుకోమంటుంది. Take the experience of Andhra Pradesh అంటుంది.

శ్రీ దాడి వీరభద్ర రావు: పోలీసు కాల్పులు ఏన్నైనాయే చెప్పలేదు అధ్యక్షా.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, వీళ్ల నాయకుడుగారు ఎదురు దాడి అంటారు. దాడి మళ్లీ ఎదురు దాడి చెయ్యవచ్చా. మీ ఫిలాసఫీ ఏమిటంటే, మేము దాడి చేస్తాం ఎవరూ మా మీద ఎదురు దాడి చెయ్యకూడదు అంటారు. మీ చంద్రబాబు ఈ మాటే మాట్లాడతాడు అక్కడ. ఇక్కడ కూడా అదేవిధంగా దాడి చేస్తున్నారు. అధ్యక్షా, నక్సలైట్ వైలెన్స్ ఇంతగా తగ్గడానికి కారణం. ఇదేదో, ఇంతకు ముందు ప్రభుత్వాల మాదిరిగా కేవలం శాంతిభద్రతల సమస్య అనే పద్దతిలో మేము తీసుకోలేదు. శాంతిభద్రతలతోబాటు, సాంఘిక, ఆర్థిక, సామాజిక సమస్య అనే ఉద్దేశంతో పోయాము. ప్రతి చోట జల్లెడు పట్టి, బూతద్దం వేసి ఎక్కడెక్కడ, ఎవరెవరికి ఉదోగావకాశములు కావాలో వెతికి. వాళ్లందరికీ ఉద్యోగావకాశములు కల్పించే ఏర్పాటు చేశాం. బ్యాండెక్స్‌లో దాదాపు 15 వందల మంది ఆడపిల్లలు పనిచేస్తున్నారు. నక్సలైట్ వైలెన్స్‌కి అవకాశం ఉన్న చోట, నక్సలైట్ ఇన్‌ఫెస్టేడ్ ఏరియాస్ ఉన్న చోట, ఫారెస్ట్ ఫ్రింజ్ ఏరియాస్‌లో, ఫారెస్ట్ ఏరియాస్‌లో ఉన్న విలేజస్‌కు సంబధించిన వారిని ప్రత్యేకంగా ఐడెంటిఫైచేసి చేసి. ప్రతి వాడికి చిన్నో పెద్దో ఉద్యోగం కల్పించడానకి ప్రయత్నం చేసినాం. వారికి చిన్న చిన్న ట్రైనింగ్‌లు ఇప్పించినాం. ఉద్యోగావకాశములు కల్పించినాం. ఇంతకుముందులాగా ట్రైనింగ్ ఇప్పించి వదిలిపెట్టడంలేదు. ట్రెనింగ్ ఇప్పించడంతోబాటు ఉద్యోగావకాశములు కల్పించి. ఒక ఆడపిల్లకో, పిల్లవాడికో రు.3000 లేక రు.4000 జీతం వస్తే, ఆ కుటుంబం బ్రతికిపోవచ్చు.

అటువంటి వాళ్లు ఇద్దరు పెళ్లిచేసుకుంటే. ఇద్దరికి కలిసి ఏడెనిమిది నుండి రు.10 వేల వరకు ఆదాయం వచ్చే పరిస్థితి ఉంటే. అనందం బ్రతకవచ్చు ఇబ్బందిలేకుండా. ఆ విధంగా మేము చేయగలుగుతున్నాము కాబటే. బాగా ఎక్కువగా సంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేయగలుగుతున్నాము కాబట్టి. శాచ్యురేషన్ అనే కాన్సెప్ట్. ఇల్లు లేనివాడికి ఇల్లు, పెన్షన్ నేని వాడికి పెన్షన్, యస్.ఆర్.ఐ.యస్.డితో పనులు పావలా వడ్డీ, ఏది చేయలేదూ? ఇవన్నీ చేశాము కాబట్టే ఈ రోజు నక్సలైట్ వాయిలెన్స్ తగ్గింది. నక్సలైట్లు రిక్రూట్ చేసుకోవడానికి మనిషి దొరకలేదు. గత రెండున్నర, మూడు సంవత్సరాలలో ఆంధ్ర ప్రదేశ్‌లో నక్సలైట్లు ఒక్కరిని కూడా రిక్రూట్ చేసుకోలేకపోయారు. నక్సలైట్లలో ఉన్నవారు కూడా సరెండర్ అయ్యారు. కొందరు ప్రక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు తప్పా. ఈ రాష్ట్రంలో నక్సలైట్లకు అవకాశమే లేకుండా పోయింది. అందుకే, కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇతర రాష్ట్రాన్ని కూడా Look at the example of Andhra Pradesh అంటుంది. వాకపల్లిలో కానివండి, ఇంకోచోట కానివ్వండి. అయేషా విషయంలో కానివండి. ఎక్కడైనా, ఏ ఒక్కచోటైనా విమర్శంటూ వస్తే. ఎటువంటి ఎంక్వారీకైనా సిద్ధమే అంటున్నాను. విజయవాడ దగ్గరలో జరిగిన అయేషా సంఘటన విషయంలో. అడిగిన వెంటనే సి.బి.ఐ ఎంక్వాయిరీ వేశాం. స్థానికంగా అక్కడి పోలీసులు కూబీ లాగలేకపోయారని విమర్శలు వస్తే. సి.బి.ఐ ఎంక్వాయిరీ వేశాం. అంతకంటే ఏమి చేయగలం. సి.బి.ఐ కంటే బెటర్ ఇన్‌వెస్టిగేటింగ్ ఏజన్సీ ఏమైనా ఉంటే మీరు చెప్పండి. వేయడానికి మేము సిద్ధమే. ఆ సి.బి.ఐ ఎంక్వాయిరీ వేయమని అడిగింది కూడా మీరే. మీ లెజిస్లేచర్ పార్టీకి సంబంధించిన వారే.

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్: మేము అడగలేదు సార్, ఆమె తల్లి స్పష్టంగా చెప్పింది, లోకల్ పోలీసు కమీషనర్‌కి అప్పగించమని.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి: అడిగారు, విషయాలు తెలియకుండా మాట్లాడితే ఎట్లా రాజేంద్ర ప్రసాద్. ఆయేషా హత్య కేసులో అందరికీ అనుమానాలున్నాయి. ఈ కేసులో మంత్రి బంధువు ఉన్నాడన్న ఆరోపణలు ఉన్నందున, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, కేసును వెంటనే సి.బి.ఐకి అప్పచెప్పాలి – జనవరి 27న విజయవాడలో టి.డి.ఎల్.పి కార్యదర్శి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్.

(అంతరాయం)

సి.బి.ఐ ఎంక్వాయిరీ వేస్తామంటే, సి.బి.ఐ ఎంక్వాయిరీ మీద మాకు నమ్మకంలేదు అంటారు. సి.బి.ఐ అంటే కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ అంటారు. ఏమైనా ఆలోచన ఉండే మాటలేనా ఇవి. సి.బి.ఐ కంటే మంచిది ఏదైనా ఉంటే చెప్పండి మీరు. ఒక్కటి దయచేసి గమనించండి. మా దగ్గర ఎప్పుడైనా, ఏదైనా, దాచిపెట్టుకోవాలని ఏనక్కరోజు లేదయ్యా. అందుకే ఎప్పుడు ఏది కావాలన్నా చెయ్యాడానికి సిద్ధపడ్డాం. పరిటాల రవి హత్య జరిగినప్పుడు, మీరు మా క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న దివాకర్ రెడ్డికి, నా కుమారుడికి దీంట్లో సంబంధం ఉందని సి.బి.ఐ ఎంక్వాయిరీ కావాలని అడిగారా. చంద్రబాబునాయుడు స్వయంగా అడిగారా, లేదా? మేమేమన్నా దాచిపెట్టుకోవాలనుకుంటే ఎంక్వాయిరీ ఎందుకు వేస్తాం. మాకేమన్నా ఆ సమస్యలుంటే, అటువంటి సంఘటనలతో మా వాళ్లకేవరికైనా సంబంధం ఉంటే. ఎంక్వాయిరీ ఎందుకేస్తాం. మా దగ్గర దాచిపెట్టుకోవడానికి ఏమి

లేదు కాబట్టే. పారదర్శకత మాకుంది కాబట్టే. అడిగిన గంటలలోపల సి.బి.ఐ ఎంక్వాయిరీ వేశామా లేదా. ఏది చేయలేదండీ.. లా అండ్ ఆర్డర్ మెయింటెనెన్సులో కాంప్రమైజ్ అయ్యే సమస్యే లేనే లే దు.

మ.1.10

ఏం చేయలేదండీ లా అండ్ ఆర్డర్ మెయింటెనెన్స్‌లో కాంప్రమైజ్ అయ్యే సమస్యే లేదు. అది కూడా విషయాలను ఎంత రాజకీయం చేస్తారో ఒకసారి ఆలోచన చేయండి . ఆయేషా కేసు విషయంలో మీరు అడిగిన తర్వాత మేం సిబిఐ ఎంక్వైరీ వేస్తే ఓకే, local police could not get the result out, could not identify the actual culprit, so, కేసును సిబిఐకి ఇచ్చాము. కాని మీరు చేస్తున్నది ఏమిటి ? ఆయేషాను తీసుకుని రాష్ట్రమంతా, నిజామాబాద్, విశాఖపట్టణం పోయి మీటింగులు పెడతారు, ఏదో విధంగా రాజకీయం చేసి పబ్బం గడుపుకోవడమే తప్ప నిజంగా మేం ఏం చేశామో కనుక్కోండి . దాదాపు ఇటువంటి కేసే, ఇటువంటి పరిస్థితే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ప్రత్యూష అనే ఒక వర్ధమాన సినీనటి చచ్చిపోతే ఆ రోజుల్లో కూడా రాష్ట్రంలో ప్రధానంగా ఒక మంత్రిగా తెలుగుదేశం నాయకుడిగా ఉంటున్న ఒకరి కొడుకు పేరు వస్తే మేం ప్రతిపక్షంలో వుండి కనీసం పొరపాటునైనా కూడా ఆయన పేరు ఎప్పుడైనా మాట్లాడామా కనుక్కోమని చెప్పండి. ఆ రోజూ మాట్లాడలేదు, ఈ రోజు కూడా మాట్లాడలేదు . కాని ఈ రోజు ఆయేషా కేసులో అక్కడ ఎవరో ఒక వార్డెన్‌గానో ఏమో పని చేస్తున్నవారు ఎవరు ఉన్నారో సరిగ్గా తెలియదు. ఆ వార్డెన్ ఇంటి పేరు కోనేరు ఉందట. వార్డెన్ ఇంటి పేరు కోనేరు ఉంది అంతే కనీసం అతను హరిజనుడు కూడా కాదు . కోనేరు అనే ఇంటి పేరు ఉంది కాబట్టి, కోనేరు అనే ఇంటి పేరు ఉన్నవాళ్లు అన్ని కులాల్లో ఉంటారు . కనీసం ఇతను బంధువు కాదు, ఆ కులానికి సంబంధించిన వాడు కూడా కాదు .

శ్రీ పి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, బాలక్రిష్ణ కేసు గురించి చెప్పండి

డా. వై.యస్.రాజశేఖర్ రెడ్డి:- వద్దులే అయ్యా వద్దు మరీ పర్సనల్‌గా పోయినట్టుంటుంది మనకెందుకు . అయితే కోనేరు పేరు వస్తే కోనేరు రంగారావుగారు ఎంత పారదర్శకంగా తన మనవన్ని ఏ విధమైన సంబంధం లేకుండా డి.ఎన్.ఎ టెస్టుకి పంపించాడు . లై డిటెక్టర్ టెస్ట్‌కి పంపించాడు, చూసుకోమన్నాడు . మీరెవరైనా ఇట్లా చెయ్యాలన్న ఆలోచనలు ఎప్పుడైనా చేయగలిగారా ? ఎంతసేపున్నా ఇంకొకరిని ఆడిపోసుకోవడానికి తప్ప మీరు దేనికైనా పనికొచ్చారా?

శ్రీ దాడి వీరభద్రరావు:- పోలీసు చేత ఎంక్వైరీ కంటిన్యూ చేస్తారా లేదా ?

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి:- సిబిఐ కి వ్రాసినాము.

శ్రీ దాడి వీరభద్రరావు:- సిబిఐ కాదు మీరు కంటిన్యూ చేయండి.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి:- నో, నో, సిబిఐ రిపోర్ట్ వచ్చినంత వరకు మేం కంటిన్యూ చేస్తాం. సిబిఐ వచ్చినంత వరకు పోలీస్ ఇన్వెస్టిగేషన్ కొనసాగుతుంది . Till the date CBI takes over the police, local investigation will go on. అదేం లేదు .

అధ్యక్షా, కాని ఫండమెంటల్స్ విషయంలో కొన్ని అనూహ్యంగా గోకుల్‌చాట్ కానివ్వండి లేకపోతే మక్కా మసీద్ కానివ్వండి, లుంబినీ పార్కులో కానివ్వండి మూడు సంఘటనలు జరిగినాయి, చాలా బాధాకరమైన విషయం . ఈ సంఘటనలు జరిగినప్పుడు వెంటనే ప్రభుత్వం స్పందించి ఇది జరగడానికి కూడా కారణం ఏమిటి ? కొన్ని క్రాస్ బార్డర్ టెర్రరిజానికి సంబంధించిన ఆర్గనైజేషన్స్, అమెరికాతోపాటు ఇజ్రాయెల్ తో పాటు భారదేశాన్ని కూడా అదే బ్రాకెట్‌లో పెట్టాయి . ఇది పూర్తిగా అన్‌ఫార్చునేట్ . అదేదో భారతదేశం కూడా అమెరికాలైను ఎక్కువగా పుచ్చుకుంటుందని మనల్ని కూడా ఆ గాడిన కట్టేసి, అవసరం లేకుండానే ఇక్కడ కూడా టెర్రరిస్ట్స్ ఆక్టివిటీస్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు . ఇవి క్రాస్ బార్డర్స్‌కి సంబంధించిన ఆక్టివిటీస్ కాబట్టి ఈ రాష్ట్రంలో అవి కనుక్కోవడానికి కావలసినంత మెకానిజం లేదు కాబట్టి కొంత ఇబ్బంది పడ్డ విషయం వాస్తవమే . కానీ అది అయిన తర్వాత అటువంటి క్రాస్ బార్డర్ టెర్రరిజం కూడా ఎంత గట్టిగా వీలుంటే అంత గట్టిగా ట్యాకిల్ చేయడం కోసమే ప్రత్యేకంగా ఒక ఆక్టోపస్ అనే సంస్థను ఏర్పాటు చేశాం . అంతే కాకుండా పోలీస్ వ్యవస్థను పూర్తిగా strengthen చేయడం కోసమే బేసిక్ పోలీస్ దగ్గరనుంచి పోలీస్ స్టేషన్ లెవల్ నుంచి జిల్లా లెవల్ నుంచి రాష్ట్రం లెవల్ వరకు బేసిక్ పోలీస్ వ్యవస్థను strengthen చేయడం కోసమే ఈ మూడు సంవత్సరాలలో 37 వేల మంది పోలీసులను అపాయింట్ చేసుకునే ప్రక్రియ మొదలైంది . మొత్తం రాష్ట్రంలో దాదాపు 90 వేల మంది పోలీసులు ఉంటే అందులో 40 శాతం పోలీసులను కొత్తగా రిక్రూట్ చేసుకునే ప్రక్రియ మొదలు పెట్టాం . ఎందుకంటే we now have a very very effective law and order. రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు పోవాలంటే అన్నిటికంటే ప్రధానంగా శాంతి భద్రతలు పరిరక్షించబడాలి . ఫ్యాక్షనిజాన్ని దాదాపు పూర్తిగా తుదముట్టించగలిగాం . ఫ్యాక్షన్ రిలేటెడ్ హత్యలు, పొలిటికల్ ఫ్యాక్షన్ రిలేటెడ్ హత్యలు ఈ రాష్ట్రంలో ఈ సంవత్సరం చాలా తగ్గిపోయాయి . ఇంతకు ముందు ఎప్పుడు కూడా లేనటువంటి విధంగా చాలా తగ్గాయి . ప్రతి విషయంలో కూడా మేం ఎక్కడ ఏ విధంగానూ వెనక్కి పోయిన సమస్యే లేదు అనే విషయాన్ని మనవి చేస్తున్నాను . ఈ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ఇంతకంటే బాగా ఎక్కడ ఏ ఒక్క చోటైనా జరుగుతుందని మీరెవరైనా అనుకుంటే అసెంబ్లీ నుంచి, కౌన్సిల్ నుంచి కొంత మంది ప్రతినిధులను ఎంపికచేసి, వీరితో పాటు కొంత మంది అధికారులను కొంత మంది పత్రికా ప్రతినిధులను కూడా కలిపి ఏ ఇతర రాష్ట్రానికైనా పంపించడానికి నేను సిద్ధంగా ఉన్నాను .

మిస్టర్ ఛైర్మన్ :- చైనా పంపిద్దాం .

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి:- ఏ ఇతర రాష్ట్రానికైనా పంపించడానికి సిద్ధంగా ఉన్నాను . ఏ ఇతర రాష్ట్రానికైనా నాకేం ఇబ్బంది లేదు. గుజరాత్ అయినా సరే నిన్న మొన్నటిదాకా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండి ఇవ్వాళ మన రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడి గారికి అత్యంత సన్నిహితుడుగా వుంటున్న ములాయాం సింగ్ గారి రాష్ట్రానికైనా సరే, లేదు కమ్యూనిస్ట్ వాళ్లు కావాలనుకున్నట్టుగా వెస్ట్ బెంగాల్‌కైనా సరే, లేదు మీరు కావాలనుకున్న ఏ ఇతర రాష్ట్రానికైనా సరే ప్రధాన ప్రతిపక్ష నాయకుడు

డెరిగేషన్ పంపించే ఏర్పాటు చేస్తారని ఎక్కడైనా సరే ఏ ఇతర రాష్ట్రానికైనా పంపించండి. మన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూద్దాం . ఆ రాష్ట్రంలో మనకంటే ఎక్కువగా ఏమైనా జరిగితే చూద్దాం . మనకంటే ఎక్కువగా ఎక్కడైనా ఉంటే అది కాపీ కొట్టడానికి ప్రయత్నం చేద్దాం లేకపోతే మిగిలిన రాష్ట్రాలకంటే మనం బాగా వుంటే మనం వాళ్లకు చెబుదాం ఇవన్నీ మేం చేస్తున్నామని, ఏం అభ్యంతరం లేదు. దయచేసి చూద్దాం . Let us have a very open discussion on that. ఎప్పుడైనా ఏదైనా విషయాలు పది మందికి తెలియడం మంచిది . మీకూ తెలియడం మంచిది, మిగతా రాష్ట్ర ప్రజలందరికీ కూడా తెలియడం మంచిది . తప్పకుండా అన్నింటికి సంబంధించి కేరళకి పంపించడానికైనా మాకు అభ్యంతరం లేదు . దయచేసి నేను కోరుతున్నాను. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన నాయకున్ని గానీ లేకపోతే అసెంబ్లీలో మీ పార్టీలకు సంబంధించిన నాయల్ని గాని దయచేసి రెస్పాండ్ కమ్మని చెప్పండి మాకు . Now, we are with open mind. నేనేదో మేం గొప్ప, మిగిలిన వారందరూ పనికి మాలిన వాళ్లు అని కూడా అనడం లేదు . మిగిలిన రాష్ట్రాలు ఎందుకు కొరగానివి అని మేం అనడం లేదు . మన రాష్ట్రానికంటే ఇతర రాష్ట్రాలు కొన్ని రంగాలలో అభివృద్ధిలో వుంటే అవి ఫాలో కావడానికి ప్రయత్నం చేద్దాం . అదే కదా నేను చెప్పింది అటువంటిది అనుసరించడానికి ప్రయత్నం చేద్దాం, కాపీ కొడదాం, నాకేం అభ్యంతరం లేదు. మంచిని తెచ్చుకుందాం, మన మంచి ఏదైనా ఉంటే ఇంకొకరికి చెబుదాం, రెండూ గూడా చేద్దాం .

ఇవ్వాళ పారదర్శకతను గురించి మాట్లాడుతున్నాను . ఈ రాష్ట్రంలో అవినీతి ప్రజ్వరిల్లి పోతుంది, పెరిగి పోతోంది అని, ఎక్కడా మేం ఏ విధమైన మేజర్ అలిగేషన్ వచ్చినా కూడా ఏ విధమైన మేజర్ విమర్శ వచ్చినా కూడా మడమ తిప్పిన చోటు ఎక్కడ ఉంది అని అడుగుతున్నాను . ఏలేరు స్కాంకి సంబంధించి కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ వేసే పరిస్థితి వస్తే అటువంటి కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీని విచారణ చేయకుండా చేసేలాంటి పరిస్థితులు మేమేమైనా చేశామా. ఏసీబీ కోర్టు ఎంక్వయిరీ చేయమని చెప్పి డిస్ ప్రపోర్షనేట్ అస్సెట్స్ ఉన్నాయని చెప్పి లక్ష్మీపార్వతి పెట్టిన కేసులో సుప్రీం కోర్టుల వరకు వెళ్లి కేసు విచారణకు రాకుండా చూసుకున్నది మేమా?

ము.1.20

వాళ్లు వదిలిపెట్టిన కేసుకో సుప్రీమ్ కోర్టు వరకు వెళ్లి విచారణకు రాకుండా చూసుకోయింది మేమా. లేదు, వారు అధికారంలో వున్నప్పుడు దాదాపు 350 కోట్ల రూపాయలు నికర్సా జరిగిందని చెప్పి, వారి గవర్నమెంటుకు సంబందించి విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటుకు రిపోర్టు చేస్తే, ఆ రిపోర్టు మేరకు ఇది ఎంక్వయిరీ చేయించాలని High Courtకు వెళ్లితే ఒక ఎవరో అడ్వకేట్ దానిని కాకుండా Supreme Court వరకు పొయి స్టే తీసుకుని వచ్చి ఆపింది మేమా. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఏ విధమైన ఎంక్వయిరీలు కావాలన్న కూడా వేశామా, లేదా.

శ్రీ దాడి వీరభద్రరావు: కాని దేని మీద యాక్షన్ తీసుకోలేదండి.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి: జుడిషియల్ ఎంక్వయిరీ వేసినాము. సిబిఐ ఎంక్వయిరీ వేసినాము. వోక్సో వ్యాగన్ స్కాము జరిగింది . సిబిఐ ఎంక్వయిరీ కావాలంటే, ఏ మాత్రం ఆలస్యం లేకుండా ఎంక్వయిరీ వేసినామా లేదా.

శ్రీ దాడి వీరభద్రరావు: రిజల్ట్స్ రాలేదు కద సార్ .

(అంతరాయం)

ఔటర్‌రింగు రోడ్డు వంకరటింకరగా వుందంట. వంకరటింకరగా తిరిగింది అన్నారు. ఏదేదో అన్నారు. పదమూడు లైన్ల రోడ్డు అది. ఆ thirteen lanes road అంతగా వంకరటింకరగా తిరగడానికి కూడా అవకాశం ఉండదా. ఆ విధమైన విమర్శలు వస్తే మేము వేశామా లేదా సిబిఐ ఎంక్వయిరీ .దేనికి వెనుకాడం . ప్రాజెక్టులకు సంబంధించి అవినీతి జరిగిపోయింది అంటే 41 projects దగ్గర బహిరంగ చర్చ పెట్టామా లేదా. ఒక్క ప్రాజెక్టులో ఒకటి కూడా నిరూపించగలిగారా. ఒక్క అవినీతి ఆరోపణ, ఎంత సేపు వున్నా కూడా ఏదో ఒక విధంగా ఎంక్వయిరీ జరుగుతూ వుంటే హౌస్ కమిటి లాంటివి వేస్తే, ఆఫీసర్లు అందరూ మాదగ్గరకి చంకల్లో ఫైల్లు పట్టుకొని రావాలి. వాళ్ల మీద మేము అధికారం చేలాయించాలా అనే ఆలోచనలు తప్ప మరొక్క ఆలోచన వుండవు కదా మీకు. I need for any sort of enquiry, we are ready. దేనికైనా సరే ఎప్పుడైనా సిద్ధమే మేము. ప్రధాన ప్రతి పక్ష పార్టీకి సంబందించిన నాయకుడు నన్ను గురించి కాదు నా కొడుకును గురించి కూడా మాట్లాడుతాడు. నన్ను గురించి మాట్లాడినపుడు నేను ఎన్నికల కంటే ముందు బంజారా హిల్స్ రోడ్డు నెంబరు. 2 లో వున్న నా ఇల్లు సొమ్ములు లేక అమ్ముకోడానికి ప్రయత్నం చేసానంట. ఇప్పుడు, ఎక్కడి నుంచి ఇన్ని ఫ్యాక్టరీలు పెడుతున్నాడని చెప్పి, నా కొడుకు అని అంటున్నారు. 2002 వ సంవత్సరములో అనుకుంటా, సరిగా నాకు గుర్తు లేదు. ఆరోజే నా కుమారుడు 150 కోట్ల రూపాయలతో I mean Karnatakaలో సందూర్ పవర్ ప్రాజెక్టు పెడుతుంటే దానికి సంబందించి ఒక 40 కోట్ల రూపాయలు ఎంతో పెట్టుబడికి కావల్సివస్తే, ఆ పెట్టుబడి విషయములో, ఆ ఇల్లు వాస్తు కూడా బాగాలేదని చెప్పి నేను, నా కూతురింటికి షిఫ్టు అయ్యి, ఆ ఇల్లు ఏమైనా developmentకు ఇచ్చే ప్రయత్నం చేసిన మాట వాస్తవమే. Thanks to Chandra Babu Naidu. దానికి సంబందించిన clearance లు ఇవ్వలే. సుప్రీమ్ కోర్టు ఆదేశాలు వున్న గాని ఇవ్వలే. కాబట్టి ఆ రోజు developmentకి ఇవ్వలేకపోయినాను. ఆ రోజుననే 40 కోట్ల రూపాయలు నేను పెట్టుబడి పెట్టించి 150 కోట్ల రూపాయలకు సంబందించిన పరిశ్రమ పెడితే, ఆ పెట్టుబడులకు సంబందించిన share capitals అందరికి మొత్తం భారత దేశానికి సంబందించిన ప్రతి కంపెనీకి share capital పెరిగాయి. అదే విధంగా share capital పెరిగి దానికి సంబందించిన విలువ పెరిగి దానివల్ల మరో ఒకటో, రెండో చిన్న, చిన్నవి, పెద్దవి ఫ్యాక్టరీలు పెట్టుకునే ప్రయత్నం చేస్తే, ఒకటి గమనించమని కోరుతున్నాను. నా కొడుకు హైదరాబాదులోనే వుండటం కూడా మంచిది కాదని, ప్రతిపక్ష పార్టికి నాయకుడుగా వున్నప్పుడే, ఇక్కడ ముందే ఏదో ఒక allegations పెడతారని, ఆఖరికి వాడిపైన సూట్‌కేస్ బాంబు అని పెట్టారు. ఒక రోజు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ జరుగలేదు. వాయిదా తీర్మానం పెట్టుకుని వాళ్లే discussion తీసుకవచ్చారు. సూట్ కేస్ బాంబు తయారు చేసి ఎవరినో చంపించే ప్రయత్నం చేస్తున్నాడని, నోటికి వచ్చిందల్ల మాట్లాడడం తప్ప, మరొకటి చేసారా. వాళ్లు అధికారంలో వున్నప్పుడు అదే చేశారు. ఇవాళా అదే చేస్తున్నారు. నేను మనవి చేస్తున్నాను. నాకు ఒకసారి అనిపిస్తుంది. నేను

ఏమైనా రెండు ఎకరాల భుమి వాడినా. నిక్కర్లు వేసుకునేటప్పుడు గూడా నేను Income Tax assesseeని. 1978వ సంవత్సరంలో నేను మొట్టమొదటగా శాసన సభ్యున్ని అయినపుడు...

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: Sir, non-member మీద ఆరోపణలు చేయడం సబబు కాదు.

(అంతరాయం)

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : నేను ఎవరిని అనలే. నేను అన్నానా, మిమ్ములను నేను అన్నానా!

(అంతరాయం)

అధ్యక్షా, నాకు వున్న ఆవేదన మాట్లాడుతున్నాను తప్ప. నేను ఇంకొకరిని గురించి అనడం లేదు. దయచేసి మనవి చేస్తున్నా కొంత ఏదైనా ఆరోపణలు చేసినపుడు కొంతైనా లెవెల్ వుండాలి. ఏదంటే అది నోటికివచ్చినట్టు అల్లా మాట్లాడితే, మీ దగ్గర ఏమైనా నా కుటుంబానికి సంబందించో, నా కొడుకుకు సంబందించో ఏదైనా investments పెట్టడానికి proper sourcing లేదు అని ఏదైనా అనుమానాలు వుంటే proper reports అధికారులకు ఇవ్వండి They will take proper action. లేదు ఇవాల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన information act వుంది. ఆ చట్ట ప్రకారం Right to Information Act, ప్రకారం అడగండి మీరు. ఏ information కావాలన్న కూడా, ఏ డిపార్టుమెంటు అయినా ఇస్తాయి. ఎవరికి, ఎక్కడి నుంచి పెట్టుబడులు వచ్చాయి. ఏమి సంగతి. మంచి ఏమి, చెడ్డ ఏమి అని అన్ని చెబుతాయి. కాని ఊరికే నోటికి వచ్చినట్లు మీరు చెప్పేదల్లా వ్రాసే పేపర్లు మీకు వున్నాయి. అవి అడ్డం పెట్టుకుని ఎన్ని రోజులు బ్రతుకుతారండి సార్. మీ ఆక్సిజన్ పైపులే అవి. But, any way, నేను మనవి చేస్తున్నా, ఏ ఒక్క రోజు పారదర్శకత విషయములో ఏ ఒక్క రోజు కూడా వెనుకాడం . మా ఆలోచనలలో ప్రతి రోజు కూడా మహాత్మా గాంధీ గారి స్ఫూర్తి ఎపుడు గూడా నాకు గుర్తు వుంటుంది. అధికారం రావడం అన్నది ఒక మంచి అవకాశం . ఆ అవకాశంలో ఎప్పుడు కూడా పేద ప్రజలకు ఎప్పుడు, ఎక్కడ, ఏవిధమైన మేలు చేయాలన్న ఆలోచన మేము చేస్తున్నాము. (చప్పట్లు). మహాత్మాగాంధీ గారు అన్నారు, ఇవాళ నీవు ఎపుడు ఏపని చేయాలన్న గూడా నీవు చేసే పని వల్ల సమాజంలో అట్టడుగున వున్న వారి, లేకపోతే నీకు తెలిసిన వాళ్లల్లో బాగా బలహీనుడి యొక్క మొగం నీవు గుర్తుకు తెచ్చుకో, నీవు చేసే పని వల్ల ఆ మొగంలో ఆనందం వుంటుంది అనుకుంటే వెంటనే చేయాలి అని. అదే విధమైన పద్దతులు చెస్తున్నాము. మా ఆలోచనా విధానాలకు సంబందించిన ఆరోగ్య శ్రీ కానివ్వండి, ముఖ్యమంత్రి సహాయ నిధి కానివ్వండి, లేకపోతే పెన్షన్లు కానివ్వండి, పావల వడ్డీ కానివ్వండి, ఇండ్లు కానివ్వండి, ప్రతి ఒక్కటికూడా ప్రభుత్వానికి పెరుగుతున్న సంపద సమాజంలో అట్టడుగున వున్న వారికి చేర్చాలి. ఇందులో ఏ విధమైన వలపక్షాలు వుండకూడదు. పార్టీ లాగా ఆలోచన చేయకూడదు. పార్టినా, లేకపోతే రంగా, లేకపోతే ఇంకొటా అనే ఆలోచన చేయకూడదనే పద్దతుల్లో మేము ఆలోచిస్తున్నాము. ఇవాళ అంత బాగా చేయగల్గుతున్నాం కాబట్టి ఈ నాలుగు సంవత్సరాలలో రాష్ట్రము బాగా అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రములో పెరుగుతున్న సంపద సమాజంలో అట్టడుగున వున్న వారికి ప్రవహింప చేయడానికి ప్రయత్నం, చేస్తున్నాం . ఇదే విధంగా ఈ double digit growth rate కు వస్తే, మహాత్మాగాంధీ గారు ఆశించిన విధంగా ప్రతి పేద వాడి కంటిలోని ప్రతి కన్నీటి చుక్క కూడా లేకుండా చేయాలంటే మరొక్క ఐదు సంవత్సరాలో, పది సంవత్సరాలో తప్పని సరిగా పడుతుంది. చేయగల్గుతాము. ఈ సందర్భముగా మరొక్క విషయాన్ని

మనవి చేయాలి. ఏదో కారణంగా, ఏదో ఒక కారణంగా, ప్రాంతీయ అసమానతలు లేకపోతే ఒక ప్రత్యేకమైన రాష్ట్రానికి సంబందించిన వాదనలు వినపడుతున్నాయి. దీనికి కారణం నేను ఊహిస్తున్నది, ఊహించినది నాకు తెలిసిన మేరకు, దశాబ్ధాలుగా వెనుకబాటు తనం . ఈ వెనుకబాటు తనం మాకు ప్రత్యేకమైన రాష్ట్రం వస్తే మాకు ఏమైనా మేలు జరుగుతుందేమోనన్న ఒక ఆలోచనా బావాలు ఉన్నాయి. దీనికి సంబందించి ఎన్నికల కంటే ముందు జరిగిన విషయాలు అసెంబ్లిలో బాగా విశదంగా చెప్పాను. మళ్లీ వాటి జోలికి నేను పోదలచుకోలేదు. మేము అందరం కూడా మేము, తెలంగాణా రాష్ట్ర సమితి రెండు పార్టీలం గూడా దీనికి సంబందించిన బాధ్యత ప్రత్యేకమైన రాష్ట్రంను గురించి నిర్ణయించే బాధ్యత కాంగ్రేసు పార్టీ అదిష్టానానికి అప్పజెప్పాం . వారు ఇటువంటి నిర్ణయాన్ని చేయడానికి ఏ విధంగా నిర్ణయం చేయాలి, అనే విషయాన్ని బాగా తీవ్రంగానే పరిశీలన చేస్తున్నారు. కానీ గంభీరమైన సమస్య కాబట్టి త్వరగా కొలిక్కి రావటం లేదు. ఏమి చేయాలన్న కూడా రకరకాలైన aspects చూడాల్సిన అవసరం వస్తుంది. రాష్ట్రంలో ఒక ప్రాంతానికి సంబందించిన వారి మనోభిప్రాయాలు ఏవో, ఎట్లా వున్నాయి. మిగిలిన ప్రాంతాలకు సంబందించిన మనోభిప్రాయాలు ఏ విధంగా వున్నాయి. ఒక రాష్ట్రంలో ఒకటి చేస్తే, మిగిలిన రాష్ట్రాల నుంచి ఇటువంటి demands ఎక్కడ వస్తున్నాయి. ఏ మేరకు వస్తున్నాయి అనే విషయాలన్నింటి పై రకరకాలుగా ఆలోచనలు చేస్తారు, చేస్తున్నారు.

మ.1.30

కాని గంభీరమైన సమస్య కాబట్టి త్వరగా ఒక కొలిక్కి రావడం లేదు. ఏం చేయాలన్నా రకరకాలైన యాస్పెక్ట్స్ చూడాలి. రాష్ట్రంలో ఒక ప్రాంతానికి సంబంధించిన మనోభిప్రాయాలు ఎట్లా ఉన్నాయి? మిగిలిన ప్రాంతాలకు చెందిన వారి మనోభిప్రాయాలు ఎట్లా ఉన్నాయి? ఈ రాష్ట్రంలో ఒకటి చేస్తే మిగిలిన రాష్ట్రంలో ఎట్లాంటి డిమాండ్సు వస్తాయి? ఈ మేరకు రకరకాల ఆలోచనలు చేస్తున్నారు. ఒక దశలో సెకండ్ ఎస్ఆర్సి వేస్తే బాగుంటుందని ఆల్‌మోస్టు ఒక నిర్ణయానికి వచ్చారు. That happened in elections also. టిఆర్ఎస్ వారు మేము కలిసి ఒప్పుకున్నాం. మా మేనిఫెస్టోలో ఉన్న ప్రామిస్. ఆ మేరకు చేద్దామంటే ఆలస్యం అయింది కాబట్టి ఏదో విధంగా కాలాన్ని దొర్లించే ప్రయత్నం తప్ప ఈ సమస్యను తీర్చే ఆలోచన లేదని కొంతమంది అభిప్రాయ పడ్డారు. మిగిలిన పార్టీలకు సంబంధించిన వాళ్లలో కూడా సెకండ్ ఎస్ఆర్సి గురించి పెద్దగా సానుకూలత వ్యక్తం కాలేదు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేయలేకపోయింది. ఆ సమస్య జటిలమైనది కాబట్టి, ఆ సమస్య పరిష్కారం ఎప్పుడు ఎలా అవుతుందో కాబట్టి ఇంత లోపు మనకు వచ్చిన అవకాశాన్ని రోజూ అది ఇది అని మాట్లాడుకుంటే ఈ మాటల ప్రక్రియలో కొన్ని మాటలు మరీ ఎక్కువ దొర్లుతున్నాయి. ఒక్కొక్కసారి సభ్యతా అసభ్యతా అనే అనుమానం వచ్చేలా మాటలు దొర్లుతున్నాయి.. అనవసరంగా ఒకరిని చూసి ఒకరు దురభిప్రాయ పడే ప్రమాద పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితులు, ప్రమాదాలు రాకూడదనే మొన్న అసెంబ్లీలో ఒక మాట చెప్పడం జరిగింది.

ఏదైనా ఒక చట్టబద్ధమైన కానిస్టిట్యూషనల్ అథారిటి by way of act తీసుకువద్దాము. ఈవేళ రాష్ట్రంలో వివిధ జిల్లాలకు, ప్రాంతాలకు సంబంధించిన వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసే ఏర్పాటు చేద్దాం. చట్టబద్ధమైన సంస్థతో చేయిద్దాము. ఈ చట్టబద్ధమైన సంస్థలో నిపుణులైన ఒక

ఆర్థిక శాస్త్రవేత్తను, ఫార్మర్ గవర్నర్ రంగరాజన్ వంటి వారిని, జుడీషియరీ డిపార్టుమెంటు నుంచి ఫార్మర్ హైకోర్టు జడ్జినో, సుప్రీం కోర్టు జడ్జినో, ఒక సోషియాలజిస్టును ముగ్గురితో ఒక కమిషను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో ఎంక్వయిరీ చేయించి, ఎక్కడెక్కడ వెనుకబాటుతనం ఉందో పరిశీలించి, చాలా వరకు జిల్లాల వారీగా, ప్రాంతాల వారీగా పరిశీలన చేయించి, వెనుకబాటు తనానికి కాలపరిమితి 5 సంవత్సరాలు విధించి, పూర్తిగా రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన నిధులు ఏ మేరకు ఏ ఏ డిపార్టుమెంటులో ఎంత ఖర్చు చేయాలి, ఎంత పర్సంటేజి ఖర్చు చేయాలి అనేది ప్రభుత్వాన్ని ఆదేశించడానికి ఒక చట్టబద్ధమైన కమిషనును ఏర్పాటు చేయడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. నేను మనవి చేస్తున్నాను అన్ని పార్టీలకు దయచేసి, ఆలోచన చేయండి. దీనికి సంబంధించి ఒక చర్చ తీసుకువద్దాము ఈ హౌసులోనే, రెండు మూడు వారాలలో. మొత్తం మీద ఎక్కడైనా ఎవరికీ కడుపులో క్షోభ ఉండకూడదు. ఎలాంటి బాధ ఉండకూడదు. బాధ ఏదైనా వుంటే దానిని నివారణ చేసే ప్రయత్నం చేయాలి. ఒక వర్గానికి గాని, ఒక ప్రాంతానికి గాని సంబంధించి ఎవరికైనా బాధ ఉండకూడదు. ఉంటే దానిని తీసివేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యానిది. ప్రజాస్వామ్యంలో ఏ ఒక్క వర్గమూ తొక్కివేయబడటం గాని, అణచివేయబడటం గాని జరగకూడదు. వారికి సంబంధించి అవకాశాలు సరిగ్గా రాకపోతే అటువంటి అసమానతలను తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. నేను మనవి చేస్తున్నాను, let all the parties respond on that. We will bring a discussion in both the Houses. అక్కడ ఇక్కడ కూడా డిస్కషన్ చేద్దాము. ఏ విధంగా దీనిని షేప్ చేద్దాము అనేది అన్ని పార్టీలు ఒప్పుకుంటే, ఇటువంటి పరిస్థితిని తీసుకురావడానికి పూర్తిగా సిద్ధం.

ఈవేళ పెరుగుతున్న అసమానతల గురించి అందరి కోఆపరేషనుతో ఆలోచనా విధానంతో మరింత ముందుకు వెళ్లి సమాజంలో అట్టడుగున ఉన్న ప్రతి వాడి ప్రయోజనానికి పూర్తిగా కృషి చేయాలని ప్రతిపక్షాలను అందరినీ కోరుతున్నాను. Let us raise beyond politics. ఈవేళ మనం అందరం కలిసి ఒక మంచి ఆలోచనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోడానికి ఉపయోగపడాలని, రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు, అసెంబ్లీకి గవర్నరు గారి ప్రసంగాన్ని అన్ని రెఫ్లెక్ట్ చేసే విధంగా ఒక ప్రోగ్రెస్ రిపోర్టుగా గడచిన 4 సంవత్సరాలుగా చేసిన మేళ్లు, చేయబోయే మంచి కార్యక్రమాలు, మేళ్లు తెలిపిన ఈ గవర్నరు గారి ప్రసంగాన్ని హౌసు అంతా, శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ ధన్యవాదాలు తెలుపవలసిందిగా కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ సింగం బసవ పున్నయ్య : గతంలో రాజశేఖర రెడ్డి గారికి మెడిసిన్‌లో డిగ్రీ ఉంది. ఈ ఉపన్యాసం విన్నాక వారికి పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ ఇవ్వాల్సివుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, క్లారిఫికేషన్సుకి అవకాశం ఉంది. అది ఉపయోగకరంగా ఉంటుంది. నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులో ఉండే పరిస్థితి లేదు. రూ.500 కోట్లు ఇంటర్వెన్షన్ ఫండు ద్వారా పెడతామని మేనిఫెస్టోలో చెప్పారు. రూ. 100 కోట్లు పెడతామని గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : స్పెసిఫిక్ ఇష్యూస్ డిస్‌కస్ చేయడానికి బడ్జెటు ఉంటుంది. డిపార్టుమెంట్సు, డిమాండ్సు ఉంటాయి. ఈవేళ గవర్నరు గారి ప్రసంగంలో జనరల్ పేరామీటర్సుని బట్టి రాష్ట్రానికి సంబంధించి like a progress report of the State. ఓవరాల్ విషయాలకు మళ్లీ వద్దాం.

శ్రీ దాడి వీరభద్రరావు : డీటెయిల్డుగా చెబుతామన్నారు తర్వాత. ఇందులో రూ.30 కోట్లు మాత్రమే బడ్జెటులో కేటాయించారు. దాని పర్పస్ సర్వ్ అయ్యే పరిస్థితి లేదు. కాబట్టి పెంచుతారా? ఇటీవల పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. విమానాల మీద 29% కమర్షియల్ టాక్స్ రద్దు చేశారు రాష్ట్ర ప్రభుత్వం. అదే పరిస్థితి పెట్రోలు, డీజిల్ మీద తగ్గిస్తే దాని తాలూకు ఫలితాలు పేదవారికి అందాలన్న మీ వుద్దేశ్యం నెరవేరుతుంది. కాబట్టి విమానాలకు పెట్రోలు విషయంలో ఏ విధమైన రాయితీలు ఇచ్చారో అటువంటిది బస్సుల విషయంలో కూడా ఇస్తారా?

కాగ్ రిపోర్టు గురించి అన్నారు. దాని విషయంలో ఒక ఆనవాయితీ పెడితే బాగుంటుంది. గతంలో కూడా కాగ్ రిపోర్టు వచ్చినపుడు చంద్రబాబు నాయుడు గారిని రిజైన్ చేయాలన్నారు ఆనాడు ప్రతిపక్ష నాయకులుగా. ఈ రోజు మేము ఆరోపణలు చేశాము. దాని శాంక్టిటీని దృష్టిలో ఉంచుకుని.

అలాగే యాక్షన్ టేకెన్ రిపోర్టు కాపీలను మెంబర్సుకు సర్క్యులేట్ చేసే విధానం ప్రవేశపెడితే అది చాలా బాగుంటుంది, ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటుంది. మీరేదో అడిగితే చెప్పేటట్లు కాకుండా దానిని ఒక సిస్టంగా ప్రవేశ పెట్టే అవకాశం ఉందా?

భూముల అమ్మకం గురించి చెప్పారు. నిన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఒక పరుషమైన పదం వాడేరు. మేము కూడా వినలేదు. వినివుంటే అప్పుడే అడిగివుండేవాళ్లం. ఈవేళ అమ్ముకుంటే ఎవడికైనా నొప్పా? ఎవరికైనా అని అనుకున్నాం. కాని ఈ రోజు న్యూస్‌పేపరులో ఎవడికైనా నొప్పా అని వచ్చింది. అలా ఆ పదాన్ని వాడి వుంటే మాత్రం పార్లమెంటరీ సాంప్రదాయానికి అనుకూలం కాదది. అడిగే హక్కు మాకు ఉందని మీరే అన్నారు. అడుగుతున్నాం. ఎవడికైనా నొప్పా అంటే, మాకు నొప్పిగానే ఉంది. భూములు అమ్ముతూ వుంటే మాకు నొప్పిగానే ఉంది. ఒరే అనండి, ఇంకోటి అనండి. అవమానకరంగా మాట్లాడితే మాత్రం దానిని విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాం. తప్పనిసరిగా బాధ పడుతున్నాం. అతి ప్రాధాన్యత కలిగిన భూములను అమ్మే పరిస్థితి వద్దని చెబుతున్నాం.

మ. 1.40

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి : వీరభద్రరావుగారు 'ఎవడి' అని అటువంటి సింగల్... ఏకవచన ప్రయోగం చేసిఉన్నట్లైతే, I don't think I have said it. Kindly verify that అధ్యక్షా. అటువంటిది ఉంటే I will withdraw it.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు హుందాగా సమాధానం చెప్పారు. మీకూ విలువ ఉండాలి. మా నాయకుడికి విలువ ఉండాలి. విలువలను కాపాడుకొంటూ రావాలి. దయ చేసి ఆలోచించండి. ఈ రోజు మీరు ఒక రూపాయికి లీజ్‌కి ఇచ్చారు. పబ్లిక్ ఆక్షన్‌లో భూములను అమ్మారని చెప్పారు. పబ్లిక్ ఆక్షన్‌లో అమ్మే భూములుఎన్ని? నెగోసియేషన్స్ ద్వారా అమ్మిన భూములు ఎన్ని. ఒక రూపాయి, లేక ఒక పైసా కి లీజ్‌కి ఇచ్చిన భూములు ఎన్ని? ఈ రోజు అండర్‌వాల్యూ అయ్యే పరిస్థితి ఉంది. పనికిరావన్న భూములు అమ్మేప్పుడు ఖచ్చితంగా ఇకపై పబ్లిక్ ఆక్షన్‌లో మేము అమ్ముతామనే నిర్ణయాన్ని మీరు తీసుకొని చెపుతారా? పి.వి. నర్సింహారావు గారు విశాఖపట్టణం వచ్చినప్పుడు, కొండల మీద కన్‌స్ట్రక్షన్స్‌ని చేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, సంబంధిత కట్టడాలను తొలగించాలని జిల్లా కలక్టర్‌ని ఆదేశించారు. మీ ప్రధానమంత్రే ఆనాడు చెప్పారు. కొండలను పరిరక్షించడానికి మీరేదైనా కార్యక్రమం చేస్తారా. కోస్టల్ కారిడార్ తడ నుండి శ్రీకాకుళం వరకు, కాకినాడ నుండి శ్రీకాకుళం వరకు ఒకలక్షా 30వేల ఎకరాల భూమిని కోల్పోయే పరిస్థితి వస్తున్నది. సన్నకారు చిన్నకారు రైతులు నష్టపోయే పరిస్థితి ఉంది. రైతు బాంధవుడనని చెప్పుకొనే ముఖ్యమంత్రి గారు రైతుల కోపాన్ని గమనించాలి. మీరు గమనించకపోయినా, నేనుచెప్పేది వినాలి. రైతులు వ్యతిరేకంగా ప్రవర్తించడం మొదలైంది. దీనిని పరిశీలించుకోండి. చేసుకోమంటె అది వేరే విషయం. రైతులకు కాంపెన్సేషన్ అందడం లేదు. కోర్టుకి వెళ్లే ఓపిక, కోర్టుకి వెళ్లే ఆర్థిక పరిస్థితి రైతులకు ఉండడం లేదు. కోర్టుకి వెళ్లే వారికి ఫైనాన్స్ చేసే పరిస్థితి రావడానికి వీల్లేదు. రైతుల భూములు 'ఎస్.ఇ.జడ్'లకు, ఇతర ప్రాజెక్టులకు అక్వైర్ చేయడాన్ని మీరు అవయిడ్ చేయండి. మీరు రోడ్లు వేస్తారంటే మీరు వేయండి. అన్ అవాయిడబుల్ పరిస్థితుల్లో ఇండస్ట్రీస్‌కి అక్వైర్ చేస్తారా, చేయండి. రేట్లు విపరీతంగా పెరుగుతున్నాయి. అర ఎకరం భూమి ఉంటే వారు నాలుగైదు దశాబ్దాలు మంచిగా, హ్యాపీగా ఉంటారు. నిజమైన మార్కెట్ రేటు 40,50 లక్షలు వస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని అవసరమైతే ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్‌ని అమెండ్ చేయండి. అభివృద్ధి పేరుతో రెతుల కుటుంబాలను నాశనము చేయకండి.

ఆరోగ్య శ్రీ గురించి చెప్పారు. ప్రైవేటైజేషన్ గురించి చెప్పారు. 104, 108 అంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం లేదు. ముందుగా గవర్నమెంట్ ఆసుపత్రులను స్ట్రెంథెన్ చేయండి. అన్ని వెహికిల్స్ వారికే ఇస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగంపై మనం ఆధారపడకుండా పోతే ఎట్లా. నిన్న ముఖ్యమంత్రి గారి మాట్లాడుతూ, బ్యూరోక్రసీ బాగా పనిచేస్తోందని అన్నారు. మరి వారిని ఎందుకు నమ్మడం లేదు. ప్రైవేటైజ్ చేసి, మా డబ్బు అంతా మీకు ఇచ్చేస్తాం, మీరు బాగా చేయండి అంటే we are not giving our own machineary అన్న మాట. దానికి మీరేమైనా చేస్తారా? గవర్నమెంట్ మెషనరీని స్ట్రెంథెన్ చేసే పిరిస్థితి మీరు తీసుకువస్తారా అని అడుగుతున్నాము.

విద్యని ప్రైవేటైజ్ చేసే పరిస్థితి చేస్తున్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌ని పెంచాలని, దానికి ల్యాండ్ ఇస్తే ఇవ్వండి. అంతే తప్ప గవర్నమెంట్ ఫండింగ్ చేసి కంటిన్యూ చేసే విధానాన్ని మాత్రం ఆపరాదని తెలియజేస్తున్నాను. ఎల్లంపల్లిపై లోకాయుక్త రిపోర్టు వచ్చింది. ఈ రోజు లోకాయుక్త తాలుకు స్టేట్‌మెంట్ చూశాము. మేము గవర్నమెంట్ రిపోర్టుని సబ్మిట్ చేసే పరిస్థితే లేదు అని పేపర్‌లో చూశాము.అతనిపై ఏ విధమైన వత్తిడి తెస్తున్నారో మాకు తెలియదు. వత్తిడి తేకపోయినా, ఆయన స్టేట్

మెంట్ , మేము గవర్నమెంట్ రిపోర్టు సబ్మిట్ చెసే పరిస్థితిలేదన్న అభిప్రాయంలో చేశారు. ఆయనపై వత్తిడి తెస్తున్నారేమో తెలియదు. హై కోర్టు వారు స్పష్టంగా ఆదేశించారు. గవర్నమెంట్ ఉన్న కాంపి టెంట్ అథారిటీకి దీన్ని వెంటనే పంపించండి అని హై కోర్టు స్పష్టంగా చెప్పింది. లోకాయుక్త డైరెక్షన్ కూడా ఇచ్చింది. ఆ రిపోర్టుని కాంపిటెంట్ అథారిటికి పంపకుండా, వారి దగ్గరే ఉంచుకొని మేము పంపము, హై కోర్టు ఆర్డరు వచ్చిన తరువాత చూస్తాము అనే పరిస్థితి వస్తే, అది గవర్నమెంట్‌ని బద్ నామ్ చెసే విధంగా ఉంది కాబట్టి మీరు పునసమీక్షించుకోవాలి.

ఇందిరమ్మ పథకం గురించి చెప్పారు. ఇది చాలా బాగా ఉందని అనుకొంటున్నారు. బాగుందనే అందరూ అనుకొంటున్నాం. ఈ పథకం సక్రమంగా జరిగితే మరో 20 సంవత్సరాల పాటు పాలించే పిరిస్థితి ఉంటుందేమో కానీ మీ ప్రభుత్వంలో రాజశేఖరరెడ్డి గారి తరువాత, ఉన్న స్థాయి అంతా అవినీ తితో నిండిపోయి, ముప్పై శాతం మాత్రమే అందులో నిజాలు ఉంటే 70శాతం బోగస్‌వి అయిపోయా యని తెలియజేస్తున్నాను. ఈ నిజాన్ని గమనించండి. మీరు నేడు పూర్తిగా అన్ పాపులర్ అయిపో యారు. ఏ ఇందిరమ్మ పథకం మిమ్మల్ని గెలిపిస్తుందని అనుకుంటున్నారో, ఆదే పథకం మిమ్మల్ని ముంచేస్తుందని అనడంలో ఏమాత్రం సందేహం లేదు. అర్హులైన వారు మాకు ఇవ్వండి అన్నా ఇచ్చే పరిస్థితుల్లో మీరు లేరు. మీరేమో నాకు కంప్లైంట్ ఇవ్వమంటున్నారు. ఎవరిస్తారండి. మీరు కలక్టర్స్‌కి ఆర్డర్స్ ఇవ్వండి. వచ్చిన కంప్లైంట్స్‌ని పొలిటికల్ ఇన్‌టర్ఫియరెన్స్ లేకుండా, మీరు తప్పకుండా యాక్షన్ తీసుకోండని మీరు కలక్టర్స్‌కి ఆదేశాలు ఇవ్వండి. అలాగే బినామీ బోగస్ పేర్లను వెరిఫై చేయండి. ఫండ్స్ మిస్‌యూజ్ కాకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, నేను పర్మిషన్ తీసుకొని వెళ్లాను. అన్‌ఫార్చునేట్‌లీ, ముఖ్యమంత్రిగారి ప్రసంగం పూర్తిగా వినడం సాధ్యం కాలేదు. రెండు అంశాలు చెపుతాను. తెలంగాణా అంశం ఒక ప్రత్యేక పరిస్థితుల్లో ఉంది. ముఖ్యమంత్రి గారు ఒక ఎజండాను, పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. రీజనల్‌గా ఎక్కడెక్కడ బ్యాక్‌వర్డ్‌నెస్ ఉన్నాయో స్టడీ చేయడానికి, ఏ జిల్లాలో బ్యాక్‌వర్డ్‌నెస్ ఉందో స్టడీ చేయడానికి చెప్పారు. ఉద్దేశ్యం మంచిదే కాని ఇది సరైన సమయం కాదేమో అన్న అభిప్రా యంతో నేను ఉన్నాను. కొంత కాలం వేచి చూసిన తరువాత ఏదైనా .....

(అంతరాయం)

ముందు మీ పార్టీలో డిస్‌కస్ చేసుకొంటే, it will be much more useful for us. మేము కూ డా సహకరిస్తాము. రెచ్చకొట్టేది కాదు. సరైన ఆలోచన చెసి సమయానుకూలంగా ప్రయత్నం చేస్తే మంచి దనిఒక సలహా ఇస్తున్నాను. ఈ ఆస్థులను అమ్మడానికి ఒక రేషనల్ ఉండాలి. నిరుపయోగమైన ఆస్థు లను అమ్మడానికి ప్రభుత్వానికి అధికారం ఉంది. సమాజిక శ్రేయస్సుకి ఉపయోగ పడడానికి చేయాలి. భవిష్యత్ తరాలకు ఉపయోగపడడానికి అన్ని పార్టీలు కలిసి జాతీయ సంపదను పోగు చేశాము. ఈ సంపద అమ్ముకోడానికి అనే అభిప్రాయానికి కాకుండా నిరుపయోగంగా ఉన్నటువంటి, జాతికి అవసర మైన వాటికి రేషనల్ థింకింగ్‌తో ఖర్చు చేయడానికి భవిష్యతులో మన ప్రభుత్వానికి ఏదైనా అవసరం వస్తే ఉపయోగించుకోడానికి, పేద వర్గాల వారికి స్థలం ఇవ్వడానికి అవకాశం లేని స్యాచురేషన్‌కి తీసకువె ళ్లవదు. ప్రభుత్వం చేతిలో కొంత ఉండేట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఏ ప్రభుత్వమైనా ప్రజల బాగోగులు

అర్థం చేసుకొనే ప్రయత్నం చేయాలి. అప్పుడే ప్రజలు హర్షిస్తారు. లోపాలు ఉంటే అపార్థాలకు దారి తీస్తాయి. రేషనల్ థింకింగ్ చేయాలని కోరుతున్నాను.

మ.1.50

శ్రీ చేరుపల్లి. సీతారాములు : అధ్యక్షా, ఈ మద్యపాన నిషేధానికి సంబంధించి దశల వారీగా తగ్గిస్తానుని గతంలో ప్రభుత్వం చెప్పింది. కానీ ఈ నాలుగేళ్ల నుంచి లెక్క తీస్తే సుమారు రూ. 6 వేల కోట్లు ఈ మద్యపానం మీద ఆదాయం వస్తున్నది. మద్యపాన నిషేధాన్ని క్రమేణా తగ్గిస్తామని తమరు చెప్పిన దానికి, ఇప్పుడు ఇక్కడ వస్తున్న ఆదాయాన్ని లెక్క చూస్తే అది ప్రోత్సహిస్తున్నట్లున్నది. ఈ విషయం గురించి ముఖ్యమంత్రి గారు చెప్పడం మంచిదని నా అభిప్రాయం . అలాగే ఎసైండ్ భూములకు సంబంధించి సుమారు 12 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని చెప్పారు. అసలు ఇప్పుడు స్వాధీనం చేసుకున్న భూములెన్ని? పంపిణీ చేసింది ఎంత? ఆ విషయం కూడా రాలేదు.

ఇంకో విషయం ఆహార ధాన్యాల ఉత్పత్తి 2006-07 సంవత్సరంలో 162.29 లక్షల టన్నులు. 2005-06 లో 169.50 లక్షల టన్నులు అంటే, ఇంత అభివృద్ధి అవుతున్నది ఇన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చాము అంటుంటే, ఆహార ధాన్యాల ఉత్పత్తి, 2005-06 కన్నా 2006-06 లో ఎందుకు పడిపోయింది? కారణాలేమిటో చెప్పాలి. 5 గంటలు వింటున్నాము. మాకు 5 నిమిషాలు కూడా సమయం ఇవ్వరా? బీడు భూములకు సంభింధించి 2006-07 సంవత్సరంలో 47.49 లక్షల హెక్టార్సు, 2004-05 లో 44.70 లక్షల ఎకరాల బీడు భూములుగా పెరగడానికి కారణం ఏమిటి? నికర సాగు 2005-06 108.39 లక్షల హెక్టార్సు, 2006-07 లో 102.39 లక్షల హెక్టార్సు అంటే మనం చెబుతున్న దానికి ఈ అంకెకూ తేడా ఉంది. దీనికి సంబంధించిన విషయం కూడా వారు చెప్పాలి. అసంఘటిత రంగ కార్మికుల విషయానికి సంబంధించిన విషయం కూడా వారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, బడ్జెటు మీద కొన్ని అంశాలు ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. కేవలం గవర్నరు ప్రసంగానికి సంబంధించిన రెండు విషయాలుగా మాత్రమే అడగాలనుకుంటున్నాము. ఒకటి రైట్ టు ఎడ్యుకేషన్ బిల్లు ఎప్పుడు పెడతారు? అది పాలసీ మేటర్. దాని గురించి ఇక్కడ చెప్పలేదు. ముఖ్యమంత్రి గారు స్పందించాలి. ఇది చాలా కీలకమైనటువంటి విషయం. గవర్నర్ గారి ప్రసంగంలో మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే గృహ నిర్మాణాలకు సంబంధించిన హామీ ఇచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు సొసైటీలు ఏర్పాటు చేసుకుంటే వారందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించి ఉన్నారు. వారందరూ సొసైటీలు ఏర్పాటు చేసుకున్నారు. రాజీవ్ గృహాలు కావాలంటే అందరు రూ. 5 వేలు డిపాజిట్స్ పెట్టారు. కాని ఇంతవరకూ ఆచరణలోకి రాలేదు. దాని మీద ఏదైనా విధానాన్ని ముఖ్యమంత్రి గారు ప్రకటించాలనికోరుతున్నాను. విద్యా రంగంలో చాలా డబ్బు ఖర్చు పెడుతున్నారు. దానికి అభినందిస్తున్నాను. కాని ఉన్నత పాఠశాలల్లో, అప్పర్ ప్రైమరీ స్కూల్సులో వాచ్‌మెన్ లేరు. మీరు పెట్టే ఖర్చు అంతా వేస్ట్ అయిపోతున్నది. కనీసం స్కూల్సులో వాచ్‌మన్‌ను అయినా నియమించాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి ప్రసంగం విన్న తర్వాత వారు ఇచ్చినసాల సీలు మాకు సంతృప్తి కరంగా ఉన్నాయి. అయినప్పటికీ, అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి మాత్రం నిర్దిష్టమైనటువంటి కార్యక్రం గవర్నరు గారి ప్రసంగంలో గానీ, బడ్జెటులో గానీ రూపొందించబడ లేదు. కానీ నేను మనవి చేసేది, స్వాతంత్ర్యం వచ్చి మనకు 60 సంవత్సరాలు అయింది. 60 సంవ త్సరాల క్రితం మనకు స్వాతంత్ర్యం వచ్చిన 10 సంవత్సరాలలో మొత్తం దేశం మొత్తంలో నిరక్షరా స్యులు లేకుండా అక్షరాస్యులను చేస్తామని చెప్పడం జరిగింది. అయినా ఈ నాటికీ అక్షరాస్యతా శాతం 63 శాతానికి మించలేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం , మా రాజశేఖర్ ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాబట్టి , తప్పనిసరిగా రాష్ట్రంలో ఉండేటువంటి నిరక్షరాస్యులను అందరినీ అక్షరాస్యులను చేసుటలో ప్రముఖమైన పాత్ర నిర్వహించవలసిందిగా కోరుతున్నాము. దానికి ప్రతేకమైన కార్యక్ర మాన్ని ఈ సందర్భంగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, దాడి వీరభద్ర రావు గారు ఇండస్ట్రియల్ ప్రమోషన్ను గురించి భూములు ఎలకెషన్ గురించి అడిగారు. ఇందులో రేషనలైజేషన్ ఏమిటని పువ్వాడ గారు కూడా అడిగారు.

అధ్యక్షా, నిరర్థకమైన ప్రభుత్వ ఆస్తులను అమ్మడం అన్నది కొత్తగా ఇప్పుడు వచ్చింది కాదు. ఇంతకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటి నుంచి ఇది ఉన్నది. ఆల్ మోస్ట్ 1998 నుంచీ కూడా జరుగుతున్నది. వీరభద్ర రావు గారు మాట్లాడుతూ, అన్ని ఆప్షన్సునూ కలసి ఒక పాల సీగా తీసుకు వస్తారా అని అడిగారు. ఎక్కడైతే రీసోర్సు మొబిలైజేషన్ కోసం అమ్ముతామో,అక్కడ తప్పకుండా బై వే ఆఫ్ ఆక్షన్ అమ్ముతాము. అక్కడ కాస్ట్లీ ల్యాండ్సు. వాటిని డెఫెనెట్గా బై వే ఆఫ్ ఆక్షన్ అమ్ముతాము. కాని ఇండస్ట్రియల్ ప్రమోషన్ కొరకు , ఏదైనా ఎస్ఇజెడ్లకు ఇవ్వవలసిన చోట్ల సపోజ్ ఒక ప్రమోటర్ వస్తాడు. నేను ఫలానా చోట స్టీల్ ఫ్యాక్టరీ పెట్టాలనో, లేదో ఒక ఎస్ఇజెడ్ పెట్టాలనో వస్తాడు. అప్పుడు ఆ ప్రమోటరుకు సంబంధించిన పాస్ట్ ఎక్స్పీరియన్స్, ఫైనాన్సు స్టేటస్ను చూసి వారికి ఇవ్వడం జరుగుతుంది తప్ప , ఈ ప్రభుత్వం గానీ, ఇంతకు ముందున్న ప్రభుత్వాలు గానీ, ఆ ప్రమోటరుకు కావలసినంత సహాయం చేయవలసి వస్తుంది తప్ప మరొకటి కాదు.

ఇందులో విపరీతమైన పోటీలున్నాయి అధ్యక్షా. ప్రతి రాష్ట్రంలోనూ ప్రమోటర్సును వెతికి వెతికి పట్టుకొచ్చుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకూ పోయి, ఎవరెవరికి ఏ ఏ ఫీల్డ్సులో స్ట్రెంగ్త్ వుందో చూసి, వాళ్లను కాంట్రాక్టు చేసి మీరు మా రాష్ట్రానికి రండి మేం మీకు అన్ని రకాలుగా ఫెసిలిటీస్ ఇస్తాం, ల్యాండ్సు ఇస్తామని , వెరీ అఫర్డబుల్ రేట్ అని , ఇంఫ్రాక్స్ట్రక్చర్ ప్రొవైడ్ చేస్తాము, రోడ్సు ఇస్తాము, పవర్ తక్కువ రేటుకు ఇస్తామని , సేల్సు టాక్సుకు కన్సిడరేషన్ ఇస్తామని చెప్పి మనం పోయి తీసుకొచ్చుకోవలసి వస్తున్నది. ఆ విధంగా అటువంటి వారు వచ్చినప్పుడు ఇటువంటి ప్రపోజల్ పెట్టి తీసుకు వస్తే, మళ్లీ గ్లోబల్ టెండర్సు పెడ్తాం, ఆక్షన్ వేస్తాం అంటే అది వీలు కాదు. ఇంతకు ముందు తెలుగు దేశం ప్రభుత్వం చేయలేదు, మేమూ చేయలేము. ఏ ఇతర రాష్ట్రాలూ ఎక్కడా చేయడంలేదు. కానీ కాస్ట్లీ ల్యాండ్సు మటుకు . we will definitely assured that we will only sell it by open public auctions. కోర్టులకు ఎక్కడైనా పోలేదు కాబట్టి రైతు

లందరూ ఒప్పుకుని తీసుకున్నట్లేనని నా కన్సర్న్, అవార్డును రైతులందరూ సంతోషంగా ఒప్పుకు న్నట్లేనని చెప్పి అనుకోవలసి వస్తున్నది. చాలా మంది కోర్టులకు పోవడానికి పోవలసినంత డబ్బు లేదు కాబట్టి పోలేకపోయారని అనిపిస్తున్నది. కాని ఈ ల్యాండు అక్విజేషన్‌లో అంతా వకీళ్లకు ముందుగా డబ్బు ఇవ్వవలసిన పని లేదు.

మ.2.00

ఈ వకీళ్లు, ల్యాండ్ లూజర్స్‌తో కాంట్రాక్టర్లు ఎంటరవుతారు, ఎంటరై కోర్టు కర్చులన్నీ నేనే చూసుకుంటాను, అవార్డ్ వచ్చిన తరువాత ఇంత పర్సంటేజ్ తీసుకొనే పద్ధతులున్నాయి నాకు తెలిసినంతవరకు. కాబట్టి, కోర్టులకు వెళ్లలేదు అనంటే డబ్బులేకపోలేకున్నారనేది వాస్తవం కాదు. ఎవరైనా కోర్టు వెళ్లాలనుకుంటే, యాక్సిడెంట్ కేసులలో ఇవే జరుగుతాయి, ల్యాండ్ ఎక్విజిషన్ కేసులలో ఇవేజరుగుతాయి.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కూడా అడిగారు. ఈ ప్రోగాం చాలా మంచిది. నిజంగా ఈ ప్రొగ్రాం సక్రమంగా ఇంప్లిమెంట్ అయిపోతే, ఇంకో 20 సంవత్సరాలు ఈ కాంగ్రెస్ పార్టీని కొట్టే పార్టీ మరొకటి రాదని, సభ్యులు దాడి వీరభద్రరావుగారు అన్నారు చాలా సంతోషం. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఎక్కడైనా ఉన్నాకూడా దయచేసి I take this opportunity to request all the opposition parties in the State మా పార్టీకి సంబంధించిన సభ్యులందరినీ కూడా కోరుతున్నాను, ఎక్కడైనా మైన్యూడ్ టెస్ట్.

శ్రీ దాడి వీరభద్రరావుః 70 పర్సెంట్ ఫ్రాడ్ వుంది సార్.

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిః అట్లా అంటే ఎట్లా, పర్సెంటేజ్ చెప్పవద్దు. General sweeping remarks చేస్తే ఎట్లా. ఇందిరమ్మ ఫేజ్-1కి సంబంధించి, ఇందిరమ్మ ఫేజ్-2కి సంబంధించి, ఏఏ గ్రామంలో ఎవరెవరికి ఇచ్చామనేది సి.డిలు ఉన్నాయి. ఆ సి.డిలు అన్ని పార్టీలకు సరఫరా చేసినాము. మీకు తెలిసిన గ్రామాలలో మీరు చెక్ చేద్దామనుకున్న గ్రామాలలో ఎవరైనా అనర్హులున్నారా, మీరు మీమీ పార్టీ ఆర్గనైజేన్స్ ద్వారా చెక్ చేయించుకోండి.

(సభ్యులు పల్లె రఘునాధ రెడ్డి గారు ఫొటోలు చూపిస్తూ, సభకు అంతరాయం)

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఎక్కడైనా తప్పులుంటే దయచేసి, చెప్పండి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః రఘునాధ రెడ్డి గారు ఆ ఫొటోలను వాటి వివరాలను మోహన్ రెడ్డిగారికి ఇవ్వండి.

శ్రీ యం.వి.యస్.శర్మః ఎం.ఎల్.ఎ మోహన్ రెడ్డికి ఎందుకు ఇవ్వాలి, సబంధిత మంత్రిగారికి లే దా అధికారులకు ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

శ్రీ మహ్మద్ జానీః ఎవరికైనా ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్‌: శర్మగారు మోహన్ రెడ్డి సంగతి ఎందుకు చెప్పారండి. మోహన్ రెడ్డిగారు సపోర్టు చేసేటప్పుడు వాళ్లకు చేస్తాడు, ఓటు వేసేటప్పుడు మీకు వేస్తాడు. మొన్న ఓటు బిల్లులో వచ్చినప్పుడు మీకే సపోర్ట్ చేశాడు. ముఖ్యమంత్రిగారు, మోహన్ రెడ్డిగారు సూపర్‌గా మాట్లాడతాడు, బిల్లు మీద ఓటేసేటప్పుడు వాళ్లకు సపోర్ట్ చేస్తారు.

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఆయన చెప్పే మోహన్ రెడ్డి వేరు, మీరు చెప్పిన మేహన్ రెడ్డి వేరు. ఆయన చెప్పేది ఎం.ఎల్.ఎ మోహన్ రెడ్డి. ఇందిరమ్మకు సంబంధించి దయచేసి నేను మనవి చేస్తున్నాను. ఎక్కడ ఏవిధమైన తప్పులు మీ దృష్టిలోకి వచ్చినా కూడా, మాకు చెప్పండి. ప్రాపర్‌గా ఎంక్వైరీ చేపిస్తాము. మాకు కూడా ఏ ఒక్కచోటకూడా అనర్హులకు ఇస్తే, అర్హులకు ఇచ్చిన మేలు కూడా మాకు రాకుండా పోతుందని మాకు కూడా ఫీలింగే.

ఎవరికైనా కూడా అనర్హులకు, సపోజ్ ఎవరికైనా చేతులు పొడవుగా ఉంటాయి, ఆ పొడుగుచేతులున్నవాడికి రెండోమూడో ఇచ్చేస్తే, ఒకపేదవాడు ఏమనుకుంటాడు. ఏందయ్యా ఈ అన్యాయం, నాకేమో 25 వేలకో, 31 వేలకో ఇల్లు ఇచ్చినారా? వాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాడు కాబట్టి, అతనికి రెండు మూడు ఇళ్లు కట్టుకునే పరిస్థితి వుంది. ఇదేమి చట్టం, ఇదేమి న్యాయం అనుకొని మేము చేసిన అడ్వాంటేజ్ మేము చేసిన మంచి కూడా, తన మనసులో లేకుండా పోతుంది. కాబట్టి మాకేమి అటువంటి ఉద్దేశాలు లేవండి.

శ్రీ చేరుపల్ల శీతారాములుః 500 లెటర్లు వ్రాసాము సార్.

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ప్రతిదీ ఎంక్వైరీ చేశాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అన్నింటికీ రిప్లై ఇచ్చారు.

శ్రీ దాడి వీరభద్రరావుః ఎంక్వైరీస్ ఏమి జరగలేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః వీరభద్రరావుగారు, కనీసం ఎంక్వైరీ అయినా వేశారు. తమరి హయాములో అది కూడా జరగలేదు.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మధ్యపానానికి సంబంధించి ఏ ఒక్కచోట కూడా మేము బెల్టు షాపులను గాని మరొకటిగాని ఎంకరేజ్ చేసే సమస్యే లేనేలేదు. ఎక్కడైనా కూడా అటువంటివి ఉంటే కూడా మేము వెంటనే చర్య తీసుకుంటున్నాము. దానికితోడు ఒక awareness programes కూడా బాగా పెంచుతున్నాము.

అట్లాగే, ఇరిగేషన్ పొటెన్షియల్ గురించి మాట్లాడారు. ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్‌చేయడం ఒక పద్దతి. ఒక్కో సంవత్సరం ఒక ప్రాజెక్ట్‌లో నీళ్లు రావచ్చు, రాకపోవచ్చు.

టోటల్‌గా నెట్ ఇరిగేషన్, గ్రాస్ ఇరిగేషన్ అని కూడా ఉంటాయి. నెట్ ఇరిగేషన్ అంటే ఒక్కొక్క ప్రాజెక్ట్‌లో మొత్తం ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చినాము అనేది. గ్రాస్ ఇరిగేషన్ అంటే, ఒకవేళ ఒక ప్రాజెక్ట్‌లో రెండు పైర్లకు నీళ్లు ఇస్తే అది గ్రాస్‌లోకి వస్తుంది. ఆ విధంగా నెట్, గ్రాసు వర్షపాతాన్ని బట్టి, ప్రాజెక్టులు నిండడాన్ని బట్టి ఉంటుంది. మొత్తం మీద పరిస్థితులు బాగున్నాయి. ఇంతకుముందుకంటే కంటీన్యూవస్‌గా కూడా ఆహార ధాన్యాల ఉత్పత్తి, ప్రొడక్టివిటీ, అగ్రికల్చర్ సెక్టార్‌గాని బాగా పెరుగుతుంది. They have discussed about Right to Education Bill also.

శ్రీ చేరుపల్లి సీతారాములుః పెరిగినట్లు లేదు సార్.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః నో, నో ఉన్నాయి, దాదాపు 180 లక్షల మెట్రిక్ టన్నుల ఈ సంవత్సరం ప్రొడక్షన్ వస్తుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములుః బీడు భూములు పెరుగుతున్నాయి సార్, గ్యాప్ ఆయకట్టు పెరుగుతున్నది సేకరించిన ఆయకట్టు తగ్గుతున్నది.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః లేదు కొన్నిచోట్ల ఇంతజరిగినా కూడా tail end problems ఉండనే ఉన్నాయి. Tail end problems ఉన్నాయి కాబట్టే, tail end problemsకి శాశ్వతమైన పరిష్కారం కోసమే, ఇప్పుడు మెడ్రనైజేషన్ మొదలుపెడుతున్నాము. మీ నాగార్జున సాగర్ డెల్టా కానివ్వండి, క్రిష్ణా, గోదావరి, పెన్నా డెల్టాలన్నీ కూడా మెడ్రనైజేషన్ చేయడం ఈ గ్యాప్ ఆయకట్టు కోసమే.

మొన్నెప్పుడో నేను రెవ్యూలో కూడా మాట్లాడడం జరిగింది. ఒక వైపు క్రొత్త ఆయకట్టు క్రియేట్ చేస్తున్నాము పొటెన్షియల్ పెంచుతున్నాము. కాని ఉన్న ఆయకట్టు చాలా చోట్ల tail end కి నీళ్లు పోవడం లేదు. Tail ends కి నీళ్లు పోవాలంటే ఒకేఒక్క మార్గం, ఏమిటంటే మెడ్రనైజ్ చెయ్యాలి. క్రిష్ణా డెల్టా మెడ్రనైజేషన్, గోదావరి డెల్టా మెడ్రనైజేషన్ గురించి ఇంతకుముందు ఏ ప్రభుత్వం అయినా ఆలోచన చేయలేదు. ఈ సమస్యను గురించి ఆలోచన చేస్తున్నాము. తప్పకుండా, ఇప్పుడు మెడ్రనైజేషన్ అయిన తరువాత కె.సి కెనాల్ చూసుకోండి చాలా బాగుంది. ఇవన్నీ కూడా మెడ్రనైజేషన్ చేసే ప్రయత్నం చేస్తున్నాము.

తరువాత రైట్ టు ఎడ్యుకేషన్ బిల్లు అనేది దీనికి సంబంధించి నా దృష్టిలో అయితే ఏమిలేదు. I am not aware of that I will only express my ignorance for this subject, I will get it examined, I don't know about this Bill. కేంద్ర ప్రభుత్వం మనల్ని చేయమన్నది, అదే ఇదో అని అంటున్నారు. దాని సంగతి నాకు తెలియదు. I will get it examined what ever is to taken in bettering this we are totally for it..

లోకాయుక్తాకు సంబంధించి దాడివీరభద్రరావుగారు అన్నారు. లోకాయుక్తాకి సంబంధించి ఏమిచేయాలనేది లోకాయుక్తా నిర్ణయించుకుంటుంది. లోకాయుక్తా that it an independent organization. Courts have given some direction. కోర్టు డైరెక్షన్ ప్రకారం లోకాయుక్తా ఏమిచేయాలన్నది లోకాయుక్తా నిర్ణయించుకుంటుంది కాబట్టి, we cannot force Lokayukta to do this or to do that. It is not under our control.

ఎంప్లాయిస్‌కి హౌస్ సైట్స్ గురించి అడిగారు, ఎక్కడెక్కడ ప్రభుత్వానికి సంబంధించి స్థలాలు ఉన్నాయే, ఇవ్వడానికి అవకాశం ఉన్నదో, అక్కడల్లా not only teachers all Government employees కూడా ఇవ్వాలనే పాలసీ ఉంది. ఎక్కడెక్కడైతే ఇవ్వగలుగుతామో అక్కడ ఇస్తాము.

తరువాత జిల్లా పరిషత్తు హై స్కూల్స్‌లో వాచ్‌మెన్ గురించి కూడా మాట్లాడారు. ఇప్పుడు, అయిదు వేల స్కూల్స్ అప్‌గ్రేడ్ చేసే ప్రయత్నంలో జిల్లా పరిషత్తు స్కూల్స్ అన్నింటిలోను వాచ్‌మెన్ ప్రొవైడ్ చేయడం కూడా part of that programe.

Mr.Chairman Sir, now I request this august House to kindly pass the Motion of Thanks on the Governor's address unanimously

గవర్నరు ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సవరణలు

MR.CHAIRMAN: There are 38 amendments to the Motion of Thanks on the Governor's Address. (అనుబంధము)

MR.CHAIRMAN: Now the question is:

"That the Members of A.P. Legislative Council are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to the Members of the Legislative Council on 11th Feb. 2008."

(Pause)

The Motion was adopted and the Address was presented.

MR.CHAIRMAN: General discussion on Budget would be continued on Monday, the 25th February, 2008.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, బడ్జెట్‌పై రోశయ్యగారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ పై చర్చను మేము ప్రారంభింస్తున్నాము. ఇప్పటికే చాలా సమయం అయ్యింది కాబట్టి, రేపు దీనిని కంటిన్యూ చేయడానికి అనుమతినివ్వవలసిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.A.M on Monday, the 25th February, 2008..

(The House then adjourned at 2.10 p.m. to meet again at 10.00 a.m. on Monday the 25th)

- - - - -